పిల్లలూ పెద్దలూ చదవగల మహిళాపక్షపత్రిక
కలువ బాల

ఆసక్తిరేకెత్తించే సీరియల్స్, కమ్మనైన కథలు, విందయిన వినోదయిన వంటకాల వివరాలు, ఎన్నో ప్రత్యేక శీర్షికలు చర్చలు, ఇంటర్వ్యూలు, మరెన్నో విశేషాలు.
ఒక్కసారి చదివిని చూడండి! ఇక వదలరు సుమండీ!

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 108 ఉదయం * — హైదరాబాదు గురువారం 19-7-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్వత్రి పది పైసలు అదనం)

సింద్‌బాద్ సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
ఏమా అనుభవాలు? ఏమా సాహసయాత్రలు? వెంటనే కొని చదవండి..
బాలల మనోరంజని బాలరంజని

బుధవారంనాడు పశ్చిమగోదావరిజిల్లా చీపురాల గ్రామప్రజలతో ముచ్చటిస్తున్న ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ. చిత్రంలో రాష్ట్రమంత్రి శ్రీ వి.హన్మంతరావు, శ్రీ టి.సుబ్బరామిరెడ్డి వున్నారు.

కాశ్మీర్‌లో రాష్ట్రపతిపాలన

న్యూఢిల్లీ, జూలై 18: జమ్ము-కాశ్మీర్‌లో రాష్ట్రపతిపాలన విధించారు. గవర్నర్‌పాలన పరిమితి ఆరునెలల కాలం బుధవారంతో పూర్తి కావడంతో ఈ చర్య తీసుకొన్నారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ జి.సి.నక్వేనా సిఫార్సు మేరకు రాజ్యాంగపు 356వ అధికరణం క్రింద రాష్ట్రపతి ప్రకటన బుధవారం వెలువడింది.

గవర్నర్ సిఫార్సును కాశ్మీర్ వ్యవహారాలమంత్రివర్గ సంఘం మంగళవారం రాత్రి పరిశీలించింది. అనంతరం దానిని రాష్ట్రపతి ఆమోదంకోసం ఆయనకు పంపారు. రాష్ట్రప్రభుత్వ విధులకు, రాజ్యాంగంప్రకారం గవర్నర్‌కు సంక్రమించిన అధికారాలకు ఆ ప్రకటనలో రాష్ట్రపతి హామీ ఇచ్చారు.

రాష్ట్ర శాసనసభ అధికారాలు పార్లమెంటుకు సంక్రమిస్తాయని రాష్ట్రపతి ప్రకటన పేర్కొంది. రాష్ట్రపతిపాలన వల్ల అమలులోకి వచ్చే నిబంధనలన్నీ తక్షణం అమలులోకి వస్తాయి.

జమ్ము-కాశ్మీర్ ప్రత్యేక రాజ్యాంగంప్రకారం అక్కడ గవర్నర్‌పాలనను ఆరు నెలలకు మించి పొంగరాదు. అందువల్ల రాష్ట్రపతి పాలనకు ప్రభుత్వం సిఫార్సు చేయవలసి వచ్చింది. జమ్ము-కాశ్మీర్‌లో జనవరి 19వ గవర్నర్‌పాలన విధించారు.

నక్సలైట్ కాల్చివేత

కరీంనగర్, జూలై 18:(స.వా.) కరీంనగర్ జిల్లా నాగులమల్యాల గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద ఈరోజు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో చంద్రపుల్లారెడ్డి (రామచంద్రన్) వర్గానికి చెందిన జగన్ అనే తీవ్రవాదిని పరిటాల్గి గ్రూపుకు చెందిన తీవ్రవాదులు చంపివేశారు. జగన్ కాళ్లూ చేతులు పరికివేసి పంచాయితీ కార్యాలయంవద్ద పరిటాల్గి గ్రూపు నక్సలైట్లు పారిపోయారు. ఈ గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తతగా ఉన్నది. పోలీసులు పరిటాల్గి గ్రూపుకు చెందిన నక్సలైట్లకోసం గాలిస్తున్నారు.

ఒక వ్యక్తిద్వారా సమాచారం తెలుసుకున్న కిరణ్, జగన్ దళాలు కొత్తపల్లి లోని బుర్రా నర్సయ్య ఇంటిపై దాడిచేసి సుభాష్‌పై కాల్పులు జరపగా, ఇంటివెనుక గోడదూకి పారిపోయాడని, అనంతరం సుభాష్ అనుచరులైన పద్మ, వనిత రామచంద్రం, మధోసూదన్‌లు కొని జీపులో జగిత్యాల వైపు వెళ్ళినట్లు కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

'దేశం'కొత్తఎన్నికల ప్రణాళిక :ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 18: వచ్చే ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ దాని అనుబంధసంస్థల ఆలోచనలు, తెలివితేటలు, విమర్శనాత్మక పరిశీలనలు పరిగణలోకి తీసుకుని పార్టీ ఎన్నికల ప్రణాళికలను రూపొందించి ప్రజలముందుకు వెళతామని తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్టీరామారావు తెలిపారు.

ఈ రోజు సాయంత్రం గండిపేటలో 'తెలుగువిద్యార్థి' రాష్ట్ర అడహాక్ కమిటీ [illegible] శ్రీ ఎన్టీఆర్ ప్రారంభిస్తూ పైవిధంగా తెలిపారు.

తె.దే.పార్టీ ప్రభుత్వం ఎన్నో ప్రగతిశీల విప్లవాత్మకమైన విధానాలను రూపొందించి అమలుచేసిందని, ఆవిధానాలను ప్రస్తుతం కేంద్రంలో ఉన్న నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం అమలుజరుపుతున్నదని ఆయన అన్నారు.

ప్రజల సంక్షేమానికి గ్రామీణప్రాంతాల అభివృద్ధికి తె.దే. ప్రభుత్వం రూపొందించి అమలుజరిపిన విప్లవాత్మకమైన విధానాలు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేస్తూ కాలదోషం పట్టిన బ్రిటీషు కాలంనాటి జూజాపట్టిన విధానాలను పునరుద్ధరించడం శోచనీయమని ఆయన అన్నారు.

"మాకూ హక్కులు ఉన్నాయి అడగాలి" అనే రాజకీయ చైతన్యాన్ని ప్రజలలో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చినదని ఆయన చెప్పారు.

తె.దే.ప్రభుత్వం ఉత్తేజకరమైన విధానాలను ప్రవేశపెట్టిందని, అయితే కొన్ని విధానాలకు కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వలేకపోవడంవల్ల పార్టీ దెబ్బతిన్నదని జరిగిందని విద్యార్థులకు సంబంధించి సమగ్రమైన విధానాన్ని గత రెండేళ్ళు అమలు జరగకపోవడంవల్ల నష్టపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తె.దే.ప్రభుత్వం విద్యావ్యవస్థలోనే అనేక మార్పులు తీసుకువచ్చిందని దీనిలో భాగంగా సార్వత్రిక విశ్వవిద్యాలయం, వైద్య విశ్వవిద్యాలయం, మహిళా తెలుగువిశ్వవిద్యాలయాలను నెలకొల్పామని ఆయన తెలిపారు.

విద్యార్థులు అర్థిస్తూ విద్యను గడిపే మాతన విద్యావిధానాన్ని తె.దే.ప్రభుత్వం ప్రవేశపెట్టాలని యోచించిందని వృత్తి విద్యా విధానాన్ని ప్రోత్సహించడానికి వృత్తివిద్యా సంస్థకు గత ప్రభుత్వం 600 ఎకరాల భూమిని కూడా కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు.

సింగరేణి కాలరీస్ సెక్షన్ ఆఫీసర్ కిడ్నాప్

హైదరాబాద్, జూలై 18: పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన సింగరేణి కార్మిక సమాఖ్య సంయుక్త కార్యదర్శి రామముడును విడుదలచేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కార్యాలయానికి చెందిన సెక్షన్ ఆఫీసర్ శ్రీ గోవర్ధన్‌ను పీపుల్స్ వార్ గ్రూప్ అనుబంధ సంస్థ పి.కా.నకు చెందిన తీవ్రవాదులు కిడ్నాప్ చేశారు.

ఈ సంఘటన గతరాత్రి బాగా పొద్దుపోయాక ఆదిలాబాద్ జిల్లా మందమర్రిలో జరిగింది. సాయుధులైన కొందరు తీవ్రవాదులు సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్‌ను కిడ్నాప్ చేసే వుద్దేశంతో జీపులో వచ్చారు. అయితే జనరల్ మేనేజర్ క్వార్టర్‌కు తాళం కప్పి వేలాడుతుండటాన్ని చూసి ప్రక్కనే వున్న ఇంకోక్వార్టర్‌కి వెళ్ళి తలుపుతట్టారు. తలుపు తెరిచిన గోవర్ధన్‌ను తమతో పాటు రమ్మని ఆదేశించి వారు ఉత్తరాన్ని ఆయన భార్యకు ఇచ్చి దానిని అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్‌కు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు అందజేయమని చెప్పారట. అంతకు ముందే ఆ ఇంటికున్న టెలిఫోన్ తీగలను కూడావారు కోసేశారట.

'దళ్' ఉపాధ్యక్షుని పదవీచ్యుతి

న్యూఢిల్లీ, జూలై 18: జనతాదళ్ ఉపాధ్యక్షపదవి నుండి డా.షకీబూర్ రహ్మాన్‌ను తొలగించారు. క్రమశిక్షణా చర్యగా ఆయనను 'దళ్' అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్.బొమ్మయ్ పదవి నుండి తొలగించారు.

శ్రీ రహ్మాన్ తనకు వ్రాసిన లేఖ ధోరణిపట్ల శ్రీ బొమ్మయ్ ఆక్షేపణ తెల్పుతూ ఆయనకు లేఖ కూడా వ్రాశారు. శ్రీ రహ్మాన్ లేఖ పత్రికలలో ప్రచురితం కావడంపట్ల కూడా శ్రీ బొమ్మయ్ ఆక్షేపించారు.

"ఇది క్రమశిక్షణరాహిత్య చర్య. క్రమశిక్షణకు పార్టీ ప్రథమ ప్రాధాన్యతనిస్తుంది. ఈ పరిస్థితులలో మిమ్మును ఉపాధ్యక్షపదవి నుండి తొలగించడం మినహా వేరు గత్యంతరంలేదు" అని శ్రీ బొమ్మయ్ శ్రీ రహ్మాన్‌కు వ్రాసిన లేఖలో తెలియజేశారు.

జనతాదళ్‌లో యిటీవల సంక్షోభం ఏర్పడినప్పుడు తనను సంప్రదించలేదని శ్రీ రహ్మాన్ బహిరంగంగా చెప్పారు.

భారత్-పాక్ చర్చలుప్రారంభం

ఇస్లామాబాద్, జూలై 18: భారతపాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శులమధ్య చర్చలు బుధవారం ప్రారంభమయ్యాయి. కాశ్మీర్ వివాదంపై ఉద్రిక్తతలు తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా జరుగుతున్న ఈ చర్చలు రెండు రోజులపాటు జరుగుతాయి. అయితే పరిష్కారం కుదురుతుందనే భావం ఇరుదేశాలనుండే వ్యక్తం కాకపోవడం గమనార్హం.

భారతబృందం చర్చల నిమిత్తం మంగళవారం రాత్రి ఇక్కడకు చేరుకుంది. ఈ బృందానికి భారత విదేశాంగకార్యదర్శి శ్రీ మన్‌కుండ్‌దూబే నాయకత్వం వహిస్తున్నారు. పాకిస్తాన్‌బృందానికి తన్వీర్ అహమ్మద్‌ఖాన్ నాయకులనిస్తున్నారు.

ఇద్దరు విదేశాంగ కార్యదర్శుల మధ్య రెండవ దఫా సంభాషణలు న్యూఢిల్లీలో జరుగుతాయి. ఈ సమావేశం వచ్చే నెల ఆరంభంలోనే జరగాలని పాకిస్తాన్ పట్టుబడుతోంది. అయితే మొదటి దఫా సంభాషణలమీద ఆధారపడే చర్చల తేదీ ఖరారవుతుంది.

పరస్పరం అవగాహన నమ్మకం కలిగించే విధంగా ఏడు సూత్రాల పథకం ఆధారంగా చర్చలు జరపాలని భారత్ మే 28న ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదన మేరకు చర్చలు ప్రారంభమయ్యాయి. ఉపఖండంలో ఉద్రిక్తతలు నడలించడానికి సైనిక, సైనికేతర చర్యలుకూడా ఈ అంశాలలో ఉన్నాయి.

చర్చలు ఇంతతీవ్రంగా జరుగుతున్నా పాకిస్తాన్ తన వైఖరి మార్చుకుంటున్నట్లు కనబడడంలేదు. ఇరుదేశాల మధ్య పరస్పరం నమ్మకంపెంచుకోవడానికే ఈ చర్చలు జరుగుతున్నాయని మంగళవారం పాక్‌ప్రధాని బెనజీర్ చెప్పారు. అదేవిధంగా చర్చలలో ప్రధానాంశం జమ్ము-కాశ్మీర్ రాజకీయభవితవ్యమని అంటూ కాశ్మీరీలకు స్వయం నిర్ణయాధికార హక్కును సంక్రమింపచేయడంవల్లే సాధ్యమని ఆమె స్పష్టంచేశారు.

భారత్ కూడా తన దృఢవైఖరిని విడనాడడం లేదు. భారత్‌లో కాశ్మీర్ విలీనం సంపూర్ణమైనదని అంటూ కాశ్మీర్ అంశం చర్చనీయమైనది కాదని స్పష్టం చేసింది. చర్చించవలసిన అంశం ఆక్రమిత కాశ్మీర్ నుండి పాకిస్తాన్ వైదొలగడమేనని పేర్కొంది. కాశ్మీర్ అంశాన్ని పాకిస్తాన్ శేవనెత్తడానికి ప్రయత్నించినా అడ్డుకోగలని భారతప్రతినిధి బృందం నిర్ణయించింది. కాశ్మీర్ ఉగ్రవాదులకు, వేర్పాటువాదులకు శిక్షణ, ఆయుధాలు ఇవ్వడం నిలిపివేయాలని భారత్ చర్చలలో నొక్కివెపుతుంది.

పరస్పరం నమ్మకం సాధించే చర్యలలో సైనిక-సైనికేతర అంశాలు వేరు చేయడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తే భారత్ దృఢవైఖరి అవలంబిస్తుంది. భారత్‌తో సైనికపరంగా పాక్ ప్రత్యక్షణ ఘర్షణకు దిగడం లేదు. నైతిక రాజకీయ మద్దతు పేరుతో కాశ్మీరీలకు 'స్వతంత్ర' పోరాటంలో సహాయం చేస్తోంది.

కాశ్మీర్ వివాదంపై పాక్ వైఖరిపట్ల ముస్లిం దేశాలమధ్య విస్తృత ఏకాభిప్రాయంకుదిరిందని బెనజీర్ చెప్పుకుంటున్నారు. అయితే వాస్తవానికి ఇందుకు భిన్నంగా ఉంది. ఈ వివాదాన్ని భారత్‌తో చర్చలుద్వారానే పరిష్కారం కావాలని ఆయాదేశాల నాయకులు బెనజీర్‌కు సలహా ఇచ్చారు. పాకిస్తాన్ భద్రత, స్వాతంత్రాలపట్ల ఇస్లామిక్ దేశాలు ఆందోళన చెందుతున్నాయని పాక్ నాయకత్వం పేర్కొంటున్నప్పటికీ మారిన అంతర్జాతీయ పరిస్థితులలో ఏ ఒక్కరు యుద్ధంకోరుకోవడం లేదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. భారత్‌తో సైనిక ఘర్షణ జరిగే విధంగా పాక్ వ్యవహరించిందని పరోక్షంగా హెచ్చరిస్తున్నారు.

రాజీవ్ కేకాదు,దేవుడికికూడా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 18: 'చెన్నారెడ్డిని మార్చటం రాజీవ్‌గాంధీ తరంకాదుకదా, చెన్నారెడ్డిని పుట్టించిన దేవుడి తరంకూడా కాదు' అని రవాణా శాఖ మంత్రి శ్రీ జి.వి. సుధాకరరావు విమర్శించారు.

సచివాలయంలో ఇవాళ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ సుధాకరరావు మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు. నక్సలైట్ల సమస్య పరిష్కారం కోసం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ విషయంలో తానిదివరలో చేసిన ప్రకటన "వోట్ ఆఫ్ సీక్రసీ"ని ఉల్లంఘించినట్లుగా రెవెన్యూమంత్రి శ్రీ డి. కె. సమరసింహారెడ్డి రుజువుచేయగలిగితే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని శ్రీ సుధాకరరావు ప్రకటించారు.

కేబినెట్ సబ్ కమిటీ అక్కర్లేకుండానే నక్సలైట్ల సమస్యను పరిష్కరించేందుకు కొత్త విధానాన్ని కనుగొన్నామని ముఖ్యమంత్రి, ఆయన వందిమాగధులు భావించివుంటే, ఆ కమిటీని రద్దుచేసి వుండాల్సిందని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో నక్సలైట్ల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల శ్రీ రాజీవ్ గాంధీ సంతృప్తిని వ్యక్తం చేశారని మంత్రి శ్రీ సమరసింహారెడ్డి పేర్కొన్న తీరుకీ, కాకినాడలో శ్రీ రాజీవ్ గాంధీ పేర్కొన్నతీరుకీ అసలు పొంతన కుదరటంలేదని ఆయన చెప్పారు.

నక్సలైట్ల పట్ల ఉదారవైఖరి ప్రదర్శిస్తే పరిణామాలు తీవ్రతరమవుతాయని శ్రీ రాజీవ్ చెప్పారనీ, ఇదివరలో ఆర్నెల్లక్రితం శాసనసభ్యులమధ్యశించి ప్రసంగిస్తూ కూడా శ్రీ రాజీవ్ ఇదే విషయాన్ని చెబుతూ పంజాబ్, కాశ్మీర్‌ల పరిస్థితే వునరావృతం కాగలదని చెప్పారని శ్రీ సుధాకర్‌రావు పేర్కొన్నారు.

హేతుబద్ధంగా పరిశీలించినా ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయమేనని, పైనాలో మావో కొండలమీద వుంటూ ఆదేశాలిచ్చినరీతిలోనే ఇవాళ పీపుల్స్‌వార్ నాయకులు దండకారణ్యాల్లో వుంటూ ఆదేశాలు జారీచేస్తున్నారని శ్రీ రావు పేర్కొంటూ, నక్సలైట్ల సమస్య పరిష్కారమంటే మామూలు శాంతి భద్రతల సమస్యకాదని చెప్పారు.

అయినప్పటికీ శ్రీ రాజీవ్‌గాంధీకి అన్ని విషయాలు తెలుసునని, తీక్కువ అంచనా వేయాల్సిన అవసరంలేదనీ, ఆయన 'పోర్సు'లు ఆయనకున్నాయని శ్రీ రావు పేర్కొన్నారు.

ప్రశ్న: అంటే సమరసింహారెడ్డి నక్సలైట్ల విషయంలో శ్రీ రాజీవ్‌కు తప్పుడు సమాచారమందజేస్తున్నట్లు మీరు భావిస్తున్నారా?

జి.వి.: నో... అలాగని నేనెందుకు భావిస్తాను. నేనలా వ్యాఖ్యానించను కూడ. విషయాన్ని మీకే వొదిలేస్తున్నా. నక్సలైట్ల విషయంలో సమరసింహారెడ్డి, రాజీవ్‌గాంధీ చేసిన ప్రకటనలు వొకదానికొకటి పొంతనలేకుండా వున్నాయి. అవునా? కాదా?

ప్రశ్న: రాజీవ్‌గాంధీకి మీరు నక్సలైట్ల విషయంలో ఉదారవైఖరి అనుసరిస్తున్న ప్రభుత్వ తీరుతెన్నుల్ని గూర్చి ఏమైనా మెమొరాండం అందజేశారా?

జి.వి.: మొన్ననే ఇచ్చాను. (ఆ మెమొరాండంలో వొకచోట. మహారాష్ట్ర డి.జి.పి. చేసిన వ్యాఖ్య "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నక్సలైట్లపట్ల అనుసరిస్తున్న ఉదారవైఖరి వల్లే ఈ ఇబ్బందులు, హింసాకాండ" అనేదాన్ని ఉటంకించినట్లుగా తెలిసింది.)

ప్రశ్న: చెన్నారెడ్డిని మార్చి ప్రసక్తేలేదని రాజీవ్‌గాంధీ స్పష్టం చేశారు, మీరేమంటారు?

జి.వి: నేను తెలుగు పత్రికల్లోనే చదివాను ఈ విషయాన్ని. నా తెలుగును ఇంప్రూవ్ చేసుకోడానికి తెలుగు పత్రికల్నే చదువుతున్నాను. చెన్నారెడ్డిని మార్చటం రాజీవ్‌గాంధీకి కాదుకదా, చెన్నారెడ్డిని పుట్టించిన దేవుడికి కూడ అది సాధ్యంకాదు. చెన్నారెడ్డి ముఖ్యమంత్రా, రాష్ట్రపతా అనేది రాజీవ్‌గాంధీ చెప్పలేదు. చెన్నారెడ్డిని మార్చటం దేవుడి తరంకూడ కాదు. ఎందుకంటారా? మనందరికీ దేవుడు మంచి చెడ్డాలిచ్చాడు. అయితే చెన్నారెడ్డి ఆ భగవంతుణ్ణి ఏం చేశాడంటే మంచిని ఒకక్క, చెడ్డను హా పక్క పెట్టి దేవుడికి అడ్డంగా ఒక ఇనుపగోడను కట్టేశాడు. మంచి ప్రభావం చెడుమీద, చెడుప్రభావం మంచి మీద పడకుండా చూస్తున్నాడు. కనుక

(మిగతా 7వ పేజీలో)

ముఖ్యమంత్రి

సెం./గ్రే.
హైదరాబాదు 28.3

వేదం-వర్జ్యం

గురువారం

ప్రమోదనామ సం. ఆషాఢ మాసం, బ. ద్వాదశి : సా.4.43, రోహిణి : వ. 11.02, వర్జ్యం: సా.4.08 మొదలు 5.35 వరకు.

ఒక్కక్షణం

హల్దివాగు ఆయకట్టు భూములు రైతులకివ్వాలి (8వ పేజీలో)

ఆహ్వానము

శ్రీ శ్రీ శ్రీ వీర వేంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానం
అన్నవరం, తూ.గో. జిల్లా
శ్రీ స్వామివారి శతజయంతి ఉత్సవములు ది. 18.7.90వ తేదీ నుండి ది. 24.7.90వ తేదీ వరకూ

సర్వ భారతీయుల ఆరాధన దైవం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారు. అన్నవరంలో హరితభరిత ప్రకృతి సౌందర్యదృశ్యాల మధ్య పవిత్ర పంపానది తీరంలో రత్నగిరిపై సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు మరో అవతారంగా హరిహర హిరణ్య గర్భత్రిమూర్తాత్మక స్వరూపుడై ఖరనామ సంవత్సరములో (1891) వెలసి ది. 24.7.90నకు నూరుసంవత్సరాలు పూర్తి అగుటచే శతజయంతి ఉత్సవాలు నిర్వహింపబడుచున్నాయి. రథాకార ఆలయంలోని సత్యదేవుడు జనమనోరథాలను నెరవేరుస్తూ, శివకేశవ భేదరహితంగా ప్రత్యేక యంత్రాలయంపై కళకళలాడుతూఎల్లరి ఇలవేల్పుగా ఉన్నాడు.

శ్రీ స్వామివారి శతజయంతి ఉత్సవ విశేషాలు

ది. 15.7.90వ తేదీ నుండి 24.7.90వరకు: స్వగృహాముఖ చతుర్వేదహవన సహిత శ్రీమత్త్రిసాధ్విభూతి వైకుంఠ మహా నారాయణ యాగం- 86మంది ఋత్విక్కులతో

18.7.90నుండి 23.7.90 వరకు
ఉ.గం. 9.00లనుండి గం. 11.00ల వరకు
సా.గం.2.00ల నుండి గం.4.00లవరకు
రాత్రి గం.7.00లనుండి గం.11.00ల వరకు : ప్రఖ్యాత పండితుల ధార్మికోపన్యాసములు
సాంస్కృతిక కార్యక్రమములు

23.7.90వ తేది మధ్యాహ్నం గం. 2.00లకు : వేదశాస్త్ర పండిత మహాసభ, సత్కారం. ఇందులో నిష్ణాతులైన వందమంది విద్వాంసులు పాల్గొంటారు.
సా. గం.6.00లకు. : ప్రఖ్యాత కవులచే 'శ్రీ సత్యదేవ వైభవం' ప్రదర్శన
రాత్రి గం.9.00లకు : సాంస్కృతిక కార్యక్రమములు

ది. 24.7.90వ తేదీన ఉదయం గం. 10.00లకు : పూర్ణాహుతి
మ. గం. 12.30నుండి 1.15ల మధ్య : భారత ఉపరాష్ట్రపతిగారిచే శిఖరము, శతజయంతి, వంద గదుల సత్రమురు, నిర్మాణములకు శంకుస్థాపన
మ. గం. 2.00లకు : దేవాలయం చుట్టూ ఓం ప్రథమంగా స్వామివారి ఉత్సవమూర్తుల రథయాత్ర
మ. గం. 2.30లకు : ఏడు అంతస్తుల రాజగోపుర నిర్మాణమునకై ఉపరాష్ట్రపతిగారిచే శంకుస్థాపన
మ. గం. 3.00లకు : శ్రీ స్వామివారి పౌరాణిక మహాత్మ్య కథా విశేషాలు ప్రస్ఫుటం చేస్తూ సాలంకృత శకటాలతో గ్రామంలో ఊరేగింపు. ఇందులో విద్యార్థినీ, విద్యార్థులచే మాస్‌డ్రిల్‌లు, కోలాటాలు, జానపద నృత్యాలు కనుల పండుగ చేస్తాయి.
సా. గం. 6.30లకు : శ్రీ స్వామివారి శాంతకళ్యాణం
రాత్రి గం. 9.00లకు : సాంస్కృతిక కార్యక్రమములు.

ది. 24-7-90వ తేదీన జరుగు ఉత్సవములలో భారత ఉపరాష్ట్రపతి, గౌరవనీయులైన శ్రీ శంకరదయాళ్ శర్మగారు పాల్గొంటారు.
వైభవోపేతంగా జరిగే ఈ చరిత్రాత్మక శతజయంతి ఉత్సవాలలో భక్తజనులల్లరూ పాల్గొనాలని ఆహ్వానిస్తూ, స్వామివారి కృపకు పాత్రులు కావలెనని అభ్యర్థిస్తున్నాము.

ఐ.వి. రామకుమార్, వంశపారంపర్య ధర్మకర్త — డి.వి. కృష్ణమూర్తి, కార్యనిర్వహణాధికారి

మహేంద్ర శిబిరంలో సుదర్శన్

నాటి శత్రువులే నేటిమిత్రులు

నాగర్‌కర్నూల్, జూలై 18: రాజకీయాలలో శాశ్వత శత్రువులూ, శాశ్వతమిత్రులూ ఎవరూ వుండరని మళ్ళీ మరోసారినాగర్‌కర్నూల్‌లో రుజువయ్యింది. 1979 వరకూ మాజీ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ మహేంద్రనాథ్ ముఖ్య అనుచరుడిగా వ్యవహరించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ వెంటమరాజు సుదర్శనరావు తరువాత ఆయనకు దూరమయ్యారు. శ్రీ మహేంద్రనాథ్ కాంగ్రెస్ హయాంలో శ్రీ సుదర్శనరావుని హోటల్ కార్యదర్శిగానూ, జాతీయోన్నత పాఠశాల కార్యదర్శిగానూ నియమించి ఉన్నతస్థానంలోనికి తీసుకు వచ్చాడు.

తరువాత ఇద్దరి మధ్యా విభేదాలు రావటంతో దూరమయ్యారు. శ్రీ సుదర్శనరావు పాఠశాల భూములిన్ని అమ్ముకున్నాడనీ, అవినీతికి పాల్పడ్డాడనీ మహేంద్రనాథ్ కరపత్రాల యుద్ధం కూడా చేశాడు. సుదర్శనరావు నాదెండ్ల ప్రభాస్వామ్య తెలుగుదేశం పార్టీతో కలుపుకుని, అనేక పార్టీలు పిరాయించి, తిరిగి మహేంద్రనాథ్‌గూటికి చేరుకున్నాడు.

నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక జరుగనున్న సందర్భంగా మహేంద్రనాథ్ సుదర్శనరావుని తన వర్గంలో కలుపుకుని తిరిగి, జాతీయోన్నత పాఠశాల కార్యదర్శి పదవిని కట్టబెట్టాడు, త్వరలో జరుగనున్న నాగర్‌కర్నూల్ లోక్‌సభ ఉప ఎన్నిక రసవత్తరంగా వుంటుందనడంలో సందేహంలేదు.

ముళకనూరుబ్యాంకు అన్ని బ్యాంకులకూ ఆదర్శం

హన్మకొండ, జూలై 18: 1956వ సంవత్సరంలో ప్రారంభించిన ముళకనూర్ సహకార గ్రామీణబ్యాంక్ ఎంతో అభివృద్ధి సాధించి ఎన్నో బ్యాంకులకు ఆదర్శప్రాయంగా నిలిచిందని గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ అన్నారు. 35 సంవత్సరాలు ఈ బ్యాంకుకి అధిపత్యం వహించిన కే.శే.విశ్వనాథరెడ్డి విగ్రహావిష్కరణ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు.

14 గ్రామాలు ఈ బ్యాంకు పరిధిలో వుండి, కలిసికట్టుగా బ్యాంకు అభివృద్ధికి అందరూ కృషిచేసారని గవర్నర్ కొనియాడారు. ఈ సంస్థాన్ని ఆదర్శంగా తీసుకుని,ఈ సంస్థని మాదిరిగా మలిచేస్తే ఎన్నో బ్యాంకులకు భాయిలూడే దుర్దశరాదని శ్రీ కృష్ణకాంత్ పేర్కొన్నారు.

అమెరికా, జపాన్‌లను ఆదర్శంగా ఎంచుకుని, తరచూ విదేశీయాత్రలు చేస్తే డబ్బు వృధా అవుతుందనీ, బ్యాంకు రంగంలో నేర్చుకోవటానికి ముళకనూరు బ్యాంకు సందర్శిస్తే సరిపోతుందని గవర్నర్ అన్నారు. ఈ బ్యాంకుకి శ్రీ విశ్వనాథరెడ్డి చేసిన సేవల్ని కొనియాడుతూ, ఆయనకు మనవంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సహకారశాఖా మంత్రి శ్రీ జె.సి. దివాకర రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి

గవర్నర్ ఉద్ఘాటన

శ్రీమతి గీతారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కరీంనగర్ ఎం.పి. శ్రీ హన్మంతరావు, వరంగల్ ఎం.ఎల్.ఎ. శ్రీ నరసింహారెడ్డి, కరీంనగర్ కలెక్టర్ శ్రీ ప్రభాకర్ జి.ఐఎస్, జి. వ్ర. వ. చైర్మన్ శ్రీ సుద్దాలదేవయ్య, ఇందుర్తి ఎం.ఎల్.ఎ. శ్రీ డి. చిన్నమల్లయ్య తదితరులు వేదిక అలంకరించి ప్రసంగించారు.

అక్రమమైనింగ్ దారులపై చర్య

సంగారెడ్డి, జూలై 18: కడప-తిరుపతి మార్గం మధ్యలో వున్న కుల త్రవ్వకాలతీరు, ఆ ప్రాంతప్రజలకు ఎంతో అసౌకర్యాన్ని కలిగిస్తుందనీ, జాతీయ రహదారిని కూడా గనులో కొంతకి త్రవ్వుతూ అసలు రోడ్డు లేకుండా చేస్తున్నారనీ గనుల యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ సమరసింహారెడ్డి హామీ ఇచ్చారు. 1989లో శ్రీ సమరసింహారెడ్డి 15 రోజుల గనులలీజు తీసుకున్నవారు మరికొందరికి ఇవ్వడం, వారు గనుల ప్రాంతాన్ని అధిగమించి, ప్రైవేటు ప్రభుత్వభూములను కూడా గుల్లచేయడం తాను ఆ రహదారి వెంట వెళుతూ ప్రత్యక్షంగా చూశానని, రోడ్డు ఆక్రమించినవారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. పురాతత్వశాఖవారి భూమిలో కూడా గనులత్రవ్వడం జరిపించడం శోచనీయమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

సంగారెడ్డి పట్టణంలో వ్యవసాయ కళాశాల స్థాపనకు ప్రభుత్వం సహకరించాలని, దీనికి రెవెన్యూ మంత్రి సహకరించాలని, స్థానిక పార్లమెంటు సభ్యుడు శ్రీ బొజ్జావెంకటరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ వి.రామనాథరెడ్డి, పాణ్యం శాసనసభ్యుడు శ్రీ కాటసాని రాంభూపాల్‌రెడ్డి కోరగా, శ్రీ సమరసింహారెడ్డి త్వరలో కళాశాల స్థాపనకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఇచ్చిన వాగ్దానాలను నీరుగార్చకండి

కోరుట్ల, జూలై 18: ఎన్నికల్లో చేసిన వాగ్దానాలేవి నెరవేర్చకుండా నెలల తరబడి కాలయాపన చేస్తున్నారని, ప్రతి గ్రామంలో ప్రజాసమస్యలెన్నో రోజురోజుకు పెరిగిపోతున్నా పట్టించుకొనే నాయకుడే లేడని కరీంనగర్ జిల్లా కోరుట్ల, మల్లాపూర్ మండలాల ప్రజలు వాపోతున్నారు. కోరుట్ల మునిసిపాల్టీగా మారినా ఎన్నికలు నిర్వహించడంలేదు. ప్రజాపనరాల దృష్ట్యా మరో రెండు నీళ్లట్యాంకులు నిర్మిస్తామని చెప్పి ఇన్ని నెలలు గడిచినా వాటి నిర్మాణాలకు కాళ్లు రాలేదు. కోరుట్ల రాయకల్ రోడ్డు కొత్త రూపం దాల్చేది లేదా అని పలువురు విమర్శిస్తున్నారు. చిట్టాపూరు గ్రామం నుండి మల్లాపూరుకు నేరుగా రోడ్డులేక ప్రజలు నానా అవస్థలు పడుతూ స్థానిక శాసనసభ్యుడు శ్రీ రత్నాకర్‌రావుకి విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ఫలితంలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ముత్యంపేట దక్కన్ ఫ్యాక్టరీ నుండి విడుదలయ్యే కాలుష్య సమస్యను తీర్చడంలేదని, బీడీ కార్మికులకు, బలహీనవర్గాల వారికి ఇళ్లస్థలాలు ఇస్తామని శాసనసభ్యుడు శ్రీ విద్యాసాగర్‌రావు ఏనాడో వాగ్దానం చేశారు. వాగ్దానాలన్నీ నీటిమూటలు కాకుండా కనీస సౌకర్యాలు కల్పించేందుకైనా శాసనసభ్యులు కృషిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించుకోవాలని ప్రజానీకం విజ్ఞప్తిచేస్తోంది.

ప్రైవేటు విద్యాలయాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

నాగర్‌కర్నూలు, జూలై 18: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సీట్లు లభించని విద్యార్థులు రాష్ట్రం మొత్తంలో 80 వేల మంది ఉన్నారనీ వారి పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ కళాశాలల్లో అదనపు సెక్షన్‌లు ప్రారంభించే ప్రసక్తిలేదని రాష్ట్రప్రభుత్వం ప్రకటించడం చూస్తే ప్రభుత్వం ప్రయివేట్ విద్యా సంస్థలను పరోక్షంగా లాభపరిచే విధంగా ఉందని ఎ.ఐ.ఎస్.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వి. మదన్ అన్నారు. ఆయన ఇటీవల నాగర్‌కర్నూలు పట్టణంలో జరిగిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా విస్తృత సమావేశంలో ప్రసంగించారు.

ప్రభుత్వం విద్యను నడిబజారులో వేలం వేస్తున్నదనీ, ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రయివేటు కళాశాలలకు

సౌకర్యంలేని ప్రజా టెలిఫోన్ నిర్వహణ

మెదక్, జూలై 18: మెదక్ పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర వున్న పబ్లిక్ టెలిఫోన్ ప్రజలకు ఎలాంటి సౌకర్యం కల్పించడంలేదని, ఆ టెలిఫోన్‌బూత్ నిర్వాహకుడు వారంలో రెండురోజులు కూడా ఆ బూత్‌ని తెరచివుంచడంలేదని, ఈ టెలిఫోన్ బూత్‌ని మరొక సమర్థునికి అప్పగించాలని ఆప్రాంతప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



భూమికి మూడువందల అడుగుల ఎత్తున నల్లమల అడవులలో నిర్మాణమైన 'బోగద' రైలుబ్రిడ్జి.

నూరువసంతాలు నిండిన బోగద వంతెన

గిద్దలూరు,జూలై 18:(నవవార్త) : గుంటూరు గుంతకల్లు రవాణా సౌకర్యం పెంపొందించేందుకై వేసిన మీటరుగేజ్ రైల్వేలైనను నూరు వసంతాలు నింపుకొని నేటికీ రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడుతోంది.

19 వ శతాబ్ది మధ్య కాలంలో బ్రిటిష్ వారు వ్యాపార వాణిజ్యాల కోసం ఈ రైల్వేలైను ఏర్పాటు చేశారు. బ్రిటిష్ వాణిజ్య సంస్థలు ఈ రైల్వేలైనును నిర్మించినట్లు తెలుస్తున్నది. 1852లో నాటి ప్రజావనుల కమిషన్ రైల్వేల ఆవశ్యకతను గుర్తించి రవాణా సౌకర్యాల పరిస్థితిపై బ్రిటిష్ గవర్నర్ జనరల్ లార్డ్ డల్హౌస్‌కు నివేదిక సమర్పించడంతో ఈ రైల్వే లైన్ నిర్మాణం జరిగింది. దాని ఫలితంగా నంద్యాల నుండి గిద్దలూరు మీదుగా కంభానికి 1887 లో చేపట్టిన రైల్వేలైన్ నిర్మాణం 1889 నాటికి పూర్తయి ఈ లైనుపై రైలుబండ్లు రాకపోకలు ప్రారంభించాయి. దీనితో గిద్దలూరు నుండి నంద్యాల, కంభం ప్రాంతాలకు 1889 నుండి రవాణా సౌకర్యం ఏర్పడింది. అనాడు, ఈ రైలుమార్గం మీదుగా ముడి ఇనుము, సరుకులతో పాటు తపాలా, సైన్యం, పోలీస్ ప్రభుత్వ ఉన్నతాధికారులు, ధాన్యం ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేర్చేందుకు ఉపయోగపడటంతో పాటు రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో అరేబియా మహాసముద్రం ఒడ్డునున్న మార్మాగోవా నుండి బంగాళాఖాతం ఒడ్డునున్న మచిలీపట్నం ప్రాంతాలకు యుద్ధసామగ్రి, పారా మిలిటరీ దళాల రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడటంతోపాటు బ్రిటిష్ పాలకులు భారతదేశ సంపద వారి దేశాలకు తరలించేందుకు కూడా బాగా ఉపయోగపడిందని చెప్పవచ్చు.

నిర్మాణంలోభాగమైన అద్భుతకట్టడంబోగదబ్రిడ్జి

గిద్దలూరు నుండి నంద్యాల వరకు నల్లమల అడవి విస్తరించి ఉంది. అందువలన అడవులలో "ఘాట్‌రోడ్" నిర్మాణం తప్పనిసరైంది. గిద్దలూరుకు ఇరవై కిలోమీటర్ల దూరంలో బోగద రైల్వే స్టేషన్ ఏర్పాటుచేసి, దానికి అర కిలోమీటరు నుండి కొండలకు సొరంగం వేసి రైల్వేలైను నిర్మించారు. దీనితో పాటు రెండు కొండల మధ్య ఎలాంటి సపోర్టు లేకుండా కట్టిన బోగద బ్రిడ్జి ఆనాటి ఇంజనీర్ల ప్రతిభకు ఒక నిదర్శనం.

ఈ బ్రిడ్జిని భూమికి 300 అడుగుల ఎత్తున ఎలాంటి సపోర్టు లేకుండా నిర్మించారు. భూమిపై ఒక ప్రక్కగా బస్సుల రాకపోకలకు రోడ్డు కూడా అప్పుడే వేశారు. భారతదేశంలో గల హౌరా బ్రిడ్జి తర్వాత ఇదే పెద్ద బ్రిడ్జి అని చూచినవారు చెబుతుంటారు. ఈ బ్రిడ్జి వద్ద రామ్ దాస్ శ్యామ్, ధర్తి అనే హిందీ చిత్రాలు, బందిపోటు భీమన్న, అందరికీ మొనగాడు, దొంగలకు దొంగ వంటి తెలుగుచిత్రాలు గతంలో తీశారు. ప్రస్తుతం అనేక చిత్రాలలో ఇక్కడి దృశ్యాలు చోటుచేసుకుంటున్నాయి.

వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఈ రైల్వే లైనును ప్రభుత్వం బ్రాడ్‌గేజిగా నిర్మాణాన్ని తలపెట్టకపోవటం శోచనీయం. అయితే 82 నుండి 85 వరకు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలో బ్రాడ్‌గేజ్ లైన్ ఏర్పాటుకు సర్వే జరిపించినప్పటికీ ఆ నివేదిక వెలుగు చూడకపోవటంతో ఇప్పట్లో ఈ రైలుమార్గం బ్రాడ్‌గేజ్ నిర్మాణానికి నోచుకొనే అవకాశం లేదని తెలిసి ప్రజలు వాపోతున్నారు.

గతంలో ఈ రైలుమార్గం మార్మాగోవా నుండి మచిలీపట్నం వరకు ఉండేది. అయితే ప్రస్తుతం గుంటూరు నుండి మార్మాగోవా వరకు రైలు రాకపోకలు సాగిస్తున్నందువలన ఈ ప్రాంతం నుండి విజయవాడ పై స్టేషన్లకు వెళ్లాలంటే గుంటూరులోనో, విజయవాడలోనో రైలు మారవలసి వస్తున్నందున పిల్లా పాపలు, వృద్ధులతో ప్రయాణించే వారు అనేక కష్టనష్టాలు పడవలసి వస్తోంది.

బెంగుళూరు నుండి కలకత్తా ప్రాంతాలకు ప్రయాణించాలంటే ఎంతో ప్రయాణసౌకర్యంతో పాటు ఆర్థికంగా కూడా లాభదాయకంగా ఉండగలదు. ఈ రైలు మార్గం నుండి కేంద్ర ప్రభుత్వానికి దాదాపు 50 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నట్లు కొందరు రైల్వే అధికారుల లోగట్టా. అయినప్పటికీ ఈ మార్గం గురించి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని తెలుస్తోంది. ఈ బ్రిడ్జి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగానైనా అధికార్లు గుర్తించి రైల్వే బోర్డు దృష్టికి కొనిపోయి ప్రయాణసౌకర్యాలు పెంపొందించేందుకు చొరవ గైకొనగలరని స్థానికులు ఆశిస్తున్నారు.

నల్లమల అడవులలోని కొండలలో రైలుమార్గం కొరకు వేసిన సొరంగం. ఈ మార్గం ద్వారా రైలు 48 వేల 50 మీటర్లు ప్రయాణించవలసి ఉంటుంది.

వైద్య కళాశాలలు పెంచిన ఫీజులు తగ్గించాలి

కర్నూలు, జూలై 18:(నవవార్త) రాష్ట్రప్రభుత్వం ఇటీవల పెంచిన ఫీజుల్ని వెంటనే తగ్గించాలని కర్నూలు మెడికల్ కాలేజీ విద్యార్థి ప్రతినిధులు శ్రీయుతులు వి. మల్లికార్జునరావు,ఎ. మధుసూదనరెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం గత సంవత్సరం వరకు 31 రూపాయలువున్న స్టూడెంట్స్ అసోసియేషన్ ఫీజును ఒకేసారి 250 రూపాయలకు పెంచడం జరిగింది. అదేవిధంగా మొదటి సంవత్సరంలో చేరబోయే విద్యార్థుల నుండి దాదాపు 705 రూపాయలు వసూలు చేయబూనటం విద్యార్థుల మీద తలకుమించిన భారం మోపటమే అవుతుందన్నారు. స్పోర్ట్సు ఫీజును రు. 10 నుండి రు. 60 కి, మాగజైన్ ఫీజును రు. 7 నుండి రు. 50 కి, కాలేజ్ డే పంక్షన్సుకు రు.9 నుండి రు.100 రూపాయలకు పెంచారని, కేవలం మొదటి సంవత్సరంలో మాత్రమే అవసరమయ్యే బడెంటిటీకార్డు ఫీజు ఐదురూపాయలు ప్రతి సంవత్సరం వసూలు చేయాలని కొత్త ఉత్తర్వు ఆదేశిస్తున్నదన్నారు.

ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని మిగిలిన వైద్య కళాశాలల విద్యార్థులను కూడా పెంచిన ఫీజులు చెల్లించవద్దని కోరుతూ, వివిధ కాలేజీల విద్యార్థి ప్రతినిధులు కలుపుకొని హైదరాబాదులో మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులరెడ్డిని కలవగా ఫీజులు తగ్గిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ని కలవగా ఈ విషయమై హెల్త్‌యూనివర్సిటీ వారిని వివరణ కోరమన్నట్లు తెలిపారని, హెల్త్‌యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌తో చర్చించగా ఆయన ఇది పూర్తిగా విద్యార్థుల అవసరాలకు ఉద్దేశించిన ఫీజుకాబట్టి తప్పక తగ్గిస్తామని చెప్పారు.

హెల్త్ యూనివర్సిటీ వసూలు చేస్తున్న వివరితమైన పరీక్షఫీజుల్ని తగ్గించాలని వారు డిమాండు చేశారు. రూపాయి విలువ కూడా చెయ్యని మార్కుల మెమోకోసం 20 రూపాయలు వసూలుచేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. పెంచిన ఫీజుల్ని తగ్గించే వరకు విద్యార్థులెవ్వరూ ఫీజులు చెల్లించకుండా ఉండాలని వారు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ వర్కర్ల ధర్నా

అనంతపురం, జూలై 18:: రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ వర్కర్ల ధర్నా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10న అనంతపురం మునిసిపల్ వర్కర్లయూనియన్ ఆధ్వర్యంలో సుమారు 250 మంది కార్మికులు అనంతపురం మునిసిపల్ కార్యాలయం ఎదుట 2 గంటలపాటు ధర్నా నిర్వహించారు. మునిసిపల్ వర్కర్ల సమస్యలన్నింటినీ తక్షణం పరిష్కరించాలని కోరుతూ మునిసిపల్ కమీషనరుకు విజ్ఞాపనపత్రం సమర్పించారు. (వి)

రైతు సమస్యలపై ఆదోనిలో ధర్నా

ఆదోని, జూలై 18: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పట్ల చూపుతున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఈ నెల 11వ తేదీన ఆం.ప్ర. రైతుకూలీ సంఘం ఆదోని ఏరియా కమిటీ ఆధ్వర్యాన స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా జరిపారు.

జనతాదళ్, కాంగ్రెసు, తెలుగుదేశం పార్టీలు రైతుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారనీ, రైతుల రు. 10 వేల బుణాలు మాఫీ చేస్తామనీ, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామనీ ఎన్నో ఆశలు చూపించారనీ, రైతు ఉద్యమాలపై నిర్బంధాలు పెడుతున్నారనీ, రాయలసీమ జిల్లాల దాహం తీర్చడానికి పథకాలు చేపట్టలేదనీ, రైతుకూలీ సంఘం ఆరోపించింది.

చుట్టుప్రక్కల గ్రామాలైన డణాపురం, నారదాపురం, ఎరిగేరి, మదిరె, పెద్దకడబూరు మంచి వచ్చిన రైతులు ఊరేగింపుగా వెళ్ళి ఆర్.డి.ఓ. కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆదోని ఏరియా కమిటీ రైతుకూలీ సంఘం కన్వీనరు శ్రీ యన్. నరసింహయ్య, జిల్లా రైతుకూలీసంఘం కన్వీనరు శ్రీ నారాయణప్ప, పెద్దకడబూరు మండల కన్వీనరు శ్రీ రామాంజనేయులు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు.

మిగులుభూమి పేదలకు పంచాలని, గిరిజనులు సాగు చేసుకొంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, సహకార బ్యాంకుల నుండి తీసుకొన్న రు. 15 వేల అప్పును మాఫీ చేయాలని, కార్డుల ఏరివేతను నిలిపివేయాలనీ, బస్సు, రైలు ఛార్జీలు తగ్గించాలనీ, రైతులకు బుణసౌకర్యం కల్పించాలనీ, సబ్సిడీపై ఎరువులను, మందులను సరఫరా చేయాలనీ, కరెంటు కనెక్షన్లు ఇవ్వాలనీ, పెంచిన రిజిస్ట్రేషన్‌ఫీజును, వ్యాల్యుయేషన్ తగ్గించాలనీ, పెంచిన నీటి తీరువా తగ్గించాలనీ, ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేసి రైతులకు సకాలంలో నీరు అందించాలనీ, డణాపురంగ్రామంలో రక్షిత మంచినీటి పథకానికి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించాలనీ, ఇళ్ళు లేనివారికి ఇండ్లస్థలాలు మంజూరు చేయాలనీ ఆదోని-పర్వతాపురం, ఆదోని-మదిరె రోడ్లను తారురోడ్లుగా చేయాలనీ, మదిరె గ్రామంలో రోడ్లు, మురుగు నీటికాలువలు మరమ్మతు చేయాలనీ, ఆదోని జస్టిస్లక్ష్మీబాయి కూరగాయల మార్కెటువందు రైతులు నరుకు ఉంచుకోవానికి తగినంత స్థలము, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు కల్పించాలనీ, రైతాంగ ఉద్యమాలపై నిర్బంధాలను ఎత్తివేయాలనీ, ఎన్‌కౌంటర్లు నిలిపివేయాలనీ, వల్లనట్టాలు రద్దుచేయాలనీ రైతుకూలీ సంఘం డిమాండ్ చేసింది.

అనంతపురం జిల్లాలో పోలీసుల దౌర్జన్యాలు

అనంతపురం, జూలై 18: ఆంధ్రప్రదేశ్ పౌరహక్కులసంఘం ప్రధాన కార్యదర్శి డా. బాలగోపాల్, అనంతపురంజిల్లా అధ్యక్షుడు శ్రీ ఎ. రామప్ప, మరి కొంతమంది సభ్యులతో కూడిన నిజనిర్ధారణ కమిటీ ఉరవకొండ మండలంలో ఉరవకొండ ఎస్.ఐ. చంద్రశేఖర్‌రెడ్డి, వజ్రకరూరు ఎస్.ఐ. పుల్లయ్య గ్రామాల్లోని రైతుల ఇళ్లపై దాడులు చేస్తూ, అర్ధరాత్రి సమయంలో ఇళ్లలో దూరి స్త్రీలను అసభ్యపదజాలంతో దూషిస్తూ, సామాన్లను నాశనం చేస్తున్న సంఘటనల వివరాలను సేకరిస్తుండగా వజ్రకరూరు ఎస్.ఐ. పుల్లయ్య అడ్డుపడ్డాడు.

అంతటితో ఆగక ఎస్.ఐ. చంద్రశేఖర్‌రెడ్డి 11వ తేదీ రాత్రి 1గం.కు ఇంద్రవతి గ్రామంపై 6మంది సాయుధపోలీసులతో దాడిచేసి రైతుల ఇళ్ళలో ధాన్యం నిల్వచేసుకున్న వాడలను వగలగొట్టాడు. సామాన్లను ధ్వంసం చేశాడు. స్త్రీలను అసభ్యంగా తిట్టాడు. గ్రామంలో భయోత్పాతాన్ని సృష్టించాడు. వ్యవసాయపనులున్న సమయంలో ఇలా గ్రామంపై దాడులు చేస్తారన్న భయంతో పురుషులందరూ గ్రామాలను వదిలి వెళుతున్నారు.. రాడికల్స్ కోసం గాలింపు పేరుతో ఇలా అమాయక ప్రజలను భయభ్రాంతులు చేయడాన్ని ఎ.పి.సి.ఎల్.సి. తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ విషయాలు పై అధికారులకు తెలిసినా ఎస్.ఐ.లపై చర్య తీసుకోకుండా వ్యవహరించడంపై పౌరహక్కులసంఘం విచారం వ్యక్తం చేస్తున్నది. ఉన్నత పోలీసు అధికారులు ఉరవకొండ గ్రామంపై ఎస్.ఐ.లు చివ్వలపిడిగా దాడులు చేయడాన్ని వెంటనే అవు చేయాలని ఎ.పి.సి.ఎల్.సి. డిమాండు చేస్తున్నది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. రామప్ప, కార్యదర్శి శ్రీ ఎన్. శేషయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

మూడేళ్లకాలంలో జరిగిన దేవరకొండ అభివృద్ధి

దేవరకొండ జూలై 18: సింగిల్‌విండోల రద్దు ప్రతిపాదన రాజకీయ దురుద్దేశంతో కూడుకున్న కపట నాటకమని దేవరకొండ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు.

ప్రభుత్వం మారినప్పుడల్లా మూడేళ్ళనుంచి ఐదేండ్లకు, ఐదేండ్ల నుండి మూడేండ్లకు మార్చడం సమంజసం కాదని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

పత్రికా విలేఖర్ల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ తన మూడేండ్ల పదవీకాలంలో మండలం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రతి గ్రామానికీ, ప్రతి తండాకు మంచినీటి సౌకర్యం బోర్లు, క్షీణిత మంచినీటి పథకాలద్వారా కల్పించినట్లు అసలు గ్రామాల్లో నీటి సమస్యే లేదని పక్కాణించారు. ఈ పథకాలకు లక్ష మంది వాలుగు లక్షల వరకు వెచ్చించినట్లు చెప్పారు.

గత మూడేళ్ల కాలంలో ప్రతిగ్రామంలో పాఠశాల భవనాలు నిర్మించామనీ, రోడ్డు సౌకర్యం కల్పించామనీ అన్ని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత అసలే లేదనీ, కానీ, మాధ్యమికోన్నత పాఠశాలయందు ఉపాధ్యాయుల కొరత వుందనీ, ప్రభుత్వ నిధులు అందని కారణంగా పాఠశాల భవన నిర్మాణాలు కొన్ని ఆగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద ఈ సంవత్సరం 12 లక్షల 64 వేల రూపాయల ఖర్చుతో 494 మంది లబ్ధిదారులలో 300 మందికి రుణాలు అందాయనీ, మిగతా వారికి కూడా త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు.

పామ్మా పథకం క్రింద డగ్‌కంబోర్ వెల్స్ 56 మందికి మంజూరు అయ్యాయనీ, ఎస్.సి. యాక్షన్ ప్లాన్ క్రింద 3 లక్షల 14 వేల ఖర్చుతో 80 మంది లబ్ధిదారులకు వృత్తి పనులు పరికరాలు, బావులు, పంపుసెట్లు ఇచ్చేందుకు నిర్ణయించామని ఆయన తెలిపారు. భూమిలేని నిరుపేదలకు 59 మందికి 1 లక్ష 64 వేల రూపాయల రుణసౌకర్యం కల్పించినట్లు జలధార పథకం క్రింద నన్నకారు రైతులకు 22 మందికి 50 శాతం సబ్సిడీ క్రింద కరెంటు మోటార్లు మంజూరు చేయించామని గత సంవత్సరం కూడా గిరిజన రైతులకు ఒక్కొక్కరికి 19 వేల 4 వందల రూపాయల వంతున 9 మందికి ఇప్పించామని వివరించారు.

డి.ఆర్.డి.ఎ, మాడా వంటి పథకాల క్రింద ప్రభుత్వం రుణాలు మంజూరు అవుతున్నా ఏ బ్యాంకు కూడా రైతులకు సహకరించడం లేదని తీవ్ర ఆవేదన పడడమే కాక రుణాల మంజూరీ మందగతికి పాలుపోకుండా ఇటు రైతులకు అటు బ్యాంకు వారు కూడా శ్రమపడేలా చూడాలని, లబ్ధిదారులకు రుణాలు సరిగా అందాలంటే, ప్రభుత్వం ఆశయం నెరవేరి దేశం సస్యశ్యామలంగా వుండాలంటే ప్రతి ఏటా మండలంలోని వాలుగైదు గ్రామాలను దత్తత తీసికోవాలని ఆయన సూచించారు.

మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు క్రూషియల్ బ్యాలన్స్ క్రింద 2 లక్షల 50 వేలు మంజూరీ అయ్యాయనీ, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిగ్రీ కళాశాల పూర్తిగా నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

జవహర్ రోజ్‌గార్ యోజన పథకం వలన స్వంత భవనాలు లేని 13 గ్రామాల్లో గ్రామపంచాయితీ భవనాలు నిర్మించామనీ, రోజ్‌గార్ విధులవలన ఈ మండలం సర్వతోముఖాభివృద్ధి గాంచిందని శ్రీ పల్లా వెంకట్‌రెడ్డి వర్ణించారు.

సినిమాథియేటర్ల కార్మికులసమస్యల్ని పరిష్కరించాలి

అనంతపురం, జూలై 18: పట్టణథియేటర్లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాలనీ అనంతపురం సినిమా వర్కర్స్ యూనియన్ నిర్ణయించింది. సమావేశానికి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఖాసిం అధ్యక్షత వహించారు.

ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగ భద్రీకరణ సర్టిఫికెట్, కనీసవేతనాల చట్టం అమలు, ప్రావిడెంట్‌ఫండ్, ఇళ్లస్థలాలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సమావేశం కోరింది.

కటికచీకటిలో కసాయిగూండాల ఆగడాలు

ఉప్పల్, జూలై 18:: రామంతపురంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వీధిలైట్లు వెలగకపోవడంతో, రాత్రిళ్ళు ఆ ప్రాంతంలో పోతున్నవారి మీద గూండాలు దారికాచి దోపిడీ చేస్తున్నారని 19 వ వార్డు కౌన్సిలర్ శ్రీ 3. అంజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఉప్పల్ పోలీసు అధికారులు రాత్రి సమయాలలో పెట్రోలింగ్ జరపాలని రౌడీ ముఠాల ఆగడాల్ని అరికట్టాలని ఆయన కోరారు.

గతంలో ఈ రౌడీమూకలు ఒక లిక్కి కార్మికుణ్ణి దారుణంగా చంపాయని వీరి దౌర్జన్యాలతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని, వీరిని వెంటనే అదుపు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తరగతుల బహిష్కరణ

మిర్యాలగూడ, జూలై 18:: మిర్యాలగూడ పట్టణంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, విద్యార్థులు ఇటీవల తరగతులను బహిష్కరించారు. రాష్ట్రంలో కళాశాలలు పాఠశాలలు తెరచి నెలలో జులు కావస్తున్నా విద్యార్థులకు కావలసిన పాఠ్యపుస్తకాలు నోట్‌పుస్తకాలు, సరఫరా చేయలేదని

గర్భస్రావాలు-అంతర్జాతీయ రాజకీయాలు

తమ కుటుంబాలను యిబ్బందిలేని స్థాయికి పరిమితం చేసుకునేందుకు మహిళలు గర్భస్రావాలను ఒక సాధనంగా చేయించుకుంటూనే వుంటారు. ఈ గర్భస్రావాలను ప్రభుత్వాలు, వ్యతిరేకించే వర్గాలు గర్తిస్తే ఈ సమస్యకు పరిష్కారమార్గం ఒక్కటే. అదేమంటే సమగ్రమైన కుటుంబనియంత్రణ కార్యక్రమాలను అమలుజరుపడమే. ఈ కార్యక్రమాలు స్త్రీలు పట్టు అమలుకున్నప్పుడు వారికి గర్భనిరోధకము రాకుండా చేస్తాయి. అప్పుడు గర్భస్రావాలు చేయించుకునే అవసరం వుండదు.

గర్భస్రావాల అంతర్జాతీయ రాజకీయాలపై "వరల్డ్‌వాచ్ ఇన్‌స్టిట్యూట్" వారు జరిపిన సర్వేలో పై విషయాలు తెలిసాయి. స్వతంత్రమైన, లాభాలు కాంక్షించని ఈ పరిశోధనాసంస్థ కార్యస్థానం వాషింగ్టన్.

ఈ సంస్థ తన పరిశోధనా పరిధిలో తరచూ భారత్‌ను పేర్కొంటూ వచ్చింది. ఇందుకు కారణం భారత్ జనాభా ఎక్కువగా వుండటం, కుటుంబ నియంత్రణ విషయంలో ప్రభుత్వం సరియైన సంధానం అనుసరించకపోవడం కావచ్చు. కుటుంబనియంత్రణను పాటించే వారికి సేవలు, డబ్బు సమకూరుస్తామనే విషయంలో ప్రభుత్వంగాని, యితర ప్రజాసేవాసంస్థలుగాని యిదమిద్దమైన హామీలు యివ్వలేకపోవడం వల్ల వారికిగల చట్టపరమైన హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని "వరల్డ్‌వాచ్ ఇన్‌స్టిట్యూట్" తరపున సర్వే జరిపిన అధికారిణి కుమారి కోడి జాకబ్‌సన్ ప్రకటించారు. 1971లో భారత్‌లో గర్భస్రావం చట్టబద్ధం అయింది. అయితే తమ పేర్లు నమోదుచేసుకున్న డాక్టర్లంతా పట్టణప్రాంతాలలోనే వుంటున్నందున గ్రామీణమహిళలకు గర్భస్రావం చేయించుకునేందుకు డాక్టర్ల సేవలు లభించడంలేదని ఆమె అన్నారు.

గర్భస్రావాలు చేసేందుకు శిక్షణపొందిన ప్రతి 15 వేల మంది డాక్టర్లలో కేవలం వెయ్యిమంది మాత్రమే గ్రామీణప్రాంతాలలో వుంటున్నారు. దేశ జనాభాలో 78 శాతం మంది గ్రామీణప్రాంతాలలో వుంటున్నారు. భారత్‌లో 60 లక్షల గర్భస్రావాలు జరిగినట్లు ఇంచనా. వీటిలో 388,000 గర్భస్రావాలు మాత్రం ప్రభుత్వ ఆస్పత్రులలో జరిగాయి. ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పనతులు కల్పించి అందుకు నిధులు సమకూర్చితే లక్షలాది మహిళలు అక్రమంగా గర్భస్రావాలు చేయించుకునే వారుకాదని కుమారి కోడి జాకబ్‌సన్ ప్రకటించారు.

ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఏటా 5 కోట్ల గర్భస్రావాలు జరుగుతున్నట్లు, వీటిలో దాదాపు సగం అక్రమంగా జరుగుతున్నట్లు అంచనా. ఈ అక్రమ గర్భస్రావాలవల్ల కనీసం ఏటా 2 లక్షల మంది స్త్రీలు చనిపోతున్నట్లు, వీరికి 30-40 రెట్ల మంది తీవ్రమైన అనారోగ్యానికి జీవితాంతం గురవుతున్నట్లు సర్వేలో తేలింది.

అక్రమగర్భస్రావాలను "కనిపించని ప్లేగు"గా కుమారి జాకబ్‌సన్ అభివర్ణించారు. ప్రభుత్వం శిశుమరణాల సమస్యకు ప్రాధాన్యతనిచ్చి, గర్భస్రావం చేయించుకున్న తల్లులతో సహా చనిపోయేవారి విషయం పట్టించుకోవడంలేదని ఆమె విమర్శించారు.

చట్టబద్ధంగా జరిగిన గర్భస్రావాల విషయానికివస్తే పారిశ్రామికదేశాలలో 13-19 ఏండ్ల మధ్య వయస్సులోని యువతులు ఎక్కువగా గర్భస్రావాలు చేయించుకుంటున్నారు. ఈ దేశాలలో యితర దేశాలలోకన్నా గర్భస్రావాలు ఎక్కువ. వివాహం కాని యువతులు గర్భస్రావాలు చేయించుకుంటున్నారు.

వర్ధమానదేశాల విషయానికివస్తే పెళ్లయిన, వయస్సుమళ్లిన స్త్రీలే ఎక్కువగా గర్భస్రావాలు చేయించుకుంటున్నారు. కుటుంబసభ్యులకు కూడు, వస్త్రాలు సమకూర్చుకోవడం కష్టమై వారి పనికి ఆటంకం కలుగుతుందని వారు భావిస్తారు. కుమారి జాకబ్‌సన్ అభివర్ణించారు.

గర్భస్రావాలను అమలుతిస్తున్న దేశాలను నాలుగు వర్గాలుగా "వరల్డ్ వాచ్" పరిశోధనా బృందం వింగడించింది. (1) ప్రాణాలకే ముప్పొస్తున్న దేశాలు. (2) ప్రసూతి అనంతర ఆరోగ్య కారణాలు ఎదురవుతున్న దేశాలు. (3) దరిద్రం, గృహవసతి సరిగాలేకపోవడం వంటి సామాజిక వైద్య యిబ్బందులున్న దేశాలు. (4) ఎలాంటి అడ్డు అడ్డులులేని దేశాలు.

భారత్, అర్జెంటీనా, పెరూ, పోలాండ్, పశ్చిమజర్మనీ, బ్రిటన్‌లను 'వరల్డ్‌వాచ్' సంస్థ మూడవ వర్గం క్రింద చేర్చింది. అయితే గర్భస్రావాలను చట్టబద్ధం చేసినదేశాలలో అక్రమగర్భస్రావాలు ఎక్కువగా జరిగే దేశాలున్నాయని, అందుకు జాంబియాను ఉదహరణగా పేర్కొంది.

విజయవంతమైన, సమగ్రమైన కుటుంబ నియంత్రణకు డెన్మార్క్‌ను నమూనా దేశంగా "వరల్డ్‌వాచ్" సంస్థ పేర్కొంది. ఈ దేశంలో యువతులకు చిన్నతనంలోనే గర్భనిరోధక మాత్రలు గురించి, యితర జాగ్రత్తలగురించి బోధిస్తారు. అందుచేత 13-19 ఏండ్ల మధ్య వయస్సుగల యువతులు గర్భస్రావాలు చేయించుకోవడం చాలా తక్కువ.

అమెరికాలో గర్భస్రావాలు రాజకీయ మయ్యాయి. రానున్న ఎన్నికలకు యిది ఒక ప్రధానాంశం అయింది. ఈ సమస్యకు వ్యతిరేకంగా, అనుకూలంగా దేశమంతటా చర్చ జరుగుతోంది.

"గర్భస్రావాలను అరికట్టే చట్టాలు, విధానాలు గర్భస్రావాల రేటును అరికట్టలేవు. పోతే అవి మహిళల మృతికి దారితీస్తాయి. సమగ్ర కుటుంబనియంత్రణ కార్యక్రమంలో భాగంగా గర్భస్రావాన్ని పరిగణిస్తే, గర్భస్రావాన్ని నేరంగా పరిగణించకపోతే గర్భస్రావాలు తగ్గుతాయి. మహిళల ప్రాణాలు దక్కుతాయి" అని 'వరల్డ్‌వాచ్' సంస్థ తన నివేదికలో పేర్కొంది.

విశ్వదర్శనం

చైనాతో త్వరలో సౌదీ దౌత్యసంబంధాలు

రియాద్, జూలై 18:

వచ్చేనెల మొదట్లో సౌదీ అరేబియా, చైనా దౌత్యసంబంధాలు నెలకొల్పుకోవచ్చునని విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

ఈ నిర్ణయం చైనాకు లాభపాటేగా, ప్రయోజనకరంగా వుంటుంది. సౌదీ అరేబియా ఇస్లాం పవిత్రమత మూలాలకు కట్టుబడిన దేశం. గల్ఫ్ దేశాల అస్థిరతకంటే సౌదీ ధనవంతమైన దేశంగా చెప్పుకుంటారు. అయినప్పటికీ కమ్యూనిస్టు దేశమైన చైనాతో దౌత్యసంబంధాలను ప్రారంభించాలని నిర్ణయించడం విశేషమనే చెప్పుకోవాలి.

చైనాతో, సౌదీ అరేబియా నెలకొల్పుకునే దౌత్య సంబంధాలు సోవియట్ యూనియన్‌తో సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి మార్గం సుగమం చేయగలవు. సోవియట్ యూనియన్‌తో 1938లో సౌదీ అరేబియా సంబంధాలు తెగిపోయాయి. కానీ ఈ పరిణామం వెంటనే సంభవిస్తుందని చెప్పటానికి ఆస్కారం కనిపించడం లేదు.

వాణిజ్యవీధి

పెరిగిన ప్రపంచవాణిజ్యం

వాషింగ్టన్, జూలై 18:

ప్రపంచవాణిజ్యం గత ఏడాది 8.6 శాతం పెరిగిందని, అయితే యిది అంతకు ముందు పెరిగిన దానికన్నా తక్కువని అంతర్జాతీయ ద్రవ్యనిధి సర్వేలో తేలింది.

1988లో ప్రపంచవాణిజ్యం దాదాపు 15 శాతం పెరగగా, 1987లో 10 శాతం పెరిగింది. 1989లో ఆర్థిక కార్యకలాపాలన్నీ నెమ్మదిగా పెరిగాయి. అమెరికా ఎగుమతులు 44 బిలియన్ డాలర్ల మేరకు, జపాన్ దిగుమతులు 22 బిలియన్ డాలర్ల మేరకు పెరిగాయి.

ప్రపంచవాణిజ్యంలో తన మిగులును తగ్గించుకునేందుకు జపాన్ దిగుమతులను పెంచుకోవాలని, తన ప్రజలకు మంచి జీవనప్రమాణాలు కల్పించాలని అంతర్జాతీయ ద్రవ్యనిధి సలహాయిచ్చింది. అమెరికా ప్రపంచ వాణిజ్యంలో తన లోటును తన బడ్జెట్ లోటును తగ్గించుకోవడం అవసరమని ఐ.ఎం.ఎఫ్ సలహాయిచ్చింది.

ప్రపంచవాణిజ్యంలో పశ్చిమజర్మనీ మిగులు మారలేదు. 1989లో ఇటలీ ఎగుమతులు, దిగుమతులు, వాణిజ్యలోటు పెరిగాయి. ఆస్ట్రేలియా స్పెయిన్ పరిస్థితికూడా యింతే.

అభివృద్ధి చెందిన దేశాల వాణిజ్యం కంటే వర్ధమానదేశాల వాణిజ్యం శీఘ్రగతిని పెరిగింది. చమురు ఉత్పత్తి చేసే దేశాలు ఎగుమతులు 20 శాతం పెరిగాయి. పెరిగిన ఎగుమతుల విలువ 25 బిలియన్ డాలర్లు వుంటుంది.

రైల్వేలకుఎస్.ఇ.బి. బాకీలు రు.245కోట్లు

న్యూఢిల్లీ, జూలై 18:

రైల్వేలకు చెల్లించవలసిన బకాయిల మొత్తం రు.245.03 కోట్లు వెంటనే చెల్లించవలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్ర విద్యున్మండలుల (ఎస్.ఇ.బి.ల)కు ఆదేశించింది.

ఎస్.ఇ.బి.లు బకాయిలు చెల్లించకపోతే 1990-91 వార్షిక ప్రణాళికలో ఆ రాష్ట్రాలకు కేంద్రంచేసే కేటాయింపులనుండి బకాయిలను పట్టుకోవాలని కేంద్రం నిర్ణయించింది.

రైల్వేలకు ఈ బకాయిలు పేరుగుతూ రావడం తలనొప్పిగా వుంది.

మార్కెట్‌లో కొత్త టూత్‌పేస్ట్ "నియమ్"

బొంబాయి, జూలై 18:

మార్కెట్‌లోకి "నియమ్" పేరుతో కొత్తరకం టూత్‌పేస్ట్ వచ్చింది. ఇది కాల్‌గేట్ కంటే చౌక. అయితే దీని రుచి కాల్‌గేట్ టూత్‌పేస్ట్ మాదిరిగానే వుంటుంది.

ఇది క్రింది, మధ్య తరగతి ప్రజలకు ఉద్దేశించిందని 'మాగ్నాసోమ్ ప్రొడక్ట్స్' ఎం.డి. శ్రీ సతీష్‌భట్నాగర్ తెలిపారు.

"నియమ్" టూత్‌పేస్టును" ఫాల్కన్ ఎంటర్‌ప్రైజెస్ వారు తయారుచేస్తున్నారు. 'మాగ్నా' మార్కెటింగ్ చేస్తున్నారు.

వ్యవసాయరంగఅభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

రాజాం, జూలై 18: (నవవార్త): రాజాంమండలంలో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ పథకాంద్వారా వ్యవసాయ అభివృద్ధి సాధించడానికి ఓ బృహత్తర ప్రణాళికను రూపొందించినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీ జి. రామినాయుడు తెల్పారు. ప్రత్యేక ఆహారోత్పత్తి పథకం క్రింద గత ఏడాది 20 శాతం అధికంగా దిగుబడులు సాధించడానికి తగిన కార్యక్రమం రూపొందించారని ఆయన అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని, క్వింటాలుకు 200 రూపాయల రాయితీతో 17 టన్నుల వరి విత్తనాలు పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. హెక్టారుకు 50 కిలోల జింక్ సల్ఫేట్ సరఫరా చేస్తారని, దానిలో రైతుకు 100 రూపాయలు మించకుండా రాయితీ లభిస్తుందని ఆయన వివరించారు. కలుపు నివారణ మందులకు 50 శాతం రాయితీ హెక్టారుకు రు. 150లకు మించకుండా, సస్యరక్షణ మందులపై 50 శాతం రాయితీ హెక్టారుకు 100 రూపాయలు మించకుండా లభిస్తుందని ఇలా సన్నకారు, చిన్నకారు రైతులను ప్రోత్సహిస్తారని ఆయన తెలిపారు.

ప్రత్యేక గోగువార అభివృద్ధిపథకం క్రింద గోగు సంటలో ఆధునిక పద్ధతులను అవలంబిస్తారు. మేలురకం గోగు విత్తనాలను 50 శాతం రాయితీపై రైతులకు అందజేస్తారు. అలాగే గోగు పైరుపై ఉపితంగా ఎకరాకు 5 కిలోల యూరియా పిచికారి చేస్తారు. పారిజాత కమతాల్లో 10 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పద్ధతులను అనుసరించి అధికోత్పత్తులు సాధించడానికి రు. 600 విలువచేసే మేలురకం విత్తనాలు, ఎరువులు సస్యరక్షణ మందులు అందజేస్తారు.

జాతీయ మామిడి గింజల అభివృద్ధి పథకం క్రింద 1990-91 నుండి అయిదేళ్ళపాటు ఒక కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మండలంలోని మొత్తం వేరుశనగ పండించే విస్తీర్ణాన్ని 5 భాగాలుగా చేసి ఒక్కొక్క భాగాన్ని ఒక్కొక్క సంవత్సరం పూర్తి చేస్తామని, కొత్తరకాలు వేరుశెనగ విత్తనాలు 30 కిలోల కిట్లను 90 శాతం రాయితీపై అందజేస్తామని, మేలురకం వేరుశనగ విత్తనాలు కిలోకు 3 రూపాయల రాయితీపై పంపిణీ చేస్తామన్నారు. యూనిట్‌లో సస్యరక్షణ పరికరాలను రు. 300ల రాయితీపై మేలురకం యూనిట్‌లో రు. 500ల రాయితీపై సరఫరా చేస్తామని తెలియజేశారు.

20 హెక్టార్ల విస్తీర్ణం తీసుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతుల అనుసరణకు హెక్టారుకు 1000 రూపాయలు మించి ఖర్చు కాదన్నారు. రాజాం మండల వివిధ గ్రామాల్లో అన్ని కొత్తవరి రకాల చిరుప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.

ఇండియన్ బ్యాంకుచే రు. 2.90 లక్షల ఋణం

బంటుమిల్లి, జూలై 18: (నవవార్త): 1989-90 సంవత్సరానికిగాను కృష్ణా మండల ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్‌బ్యాంకు వారు 2.90 లక్షల రూపాయల ఋణాలు అందజేసినట్లుగా బ్యాంక్ మేనేజరు శ్రీ లాజర్ తెలియజేశారు.

మొత్తం 67 యూనిట్లు కాగా దీనిలో ఆయిల్ ఇంజన్‌లకు 15, సైకిళ్ళకు 16, కూరగాయల వ్యాపారులకు 5, టిస్టాల్స్‌కు 4, కిరాణాషాపులకు 3, మామూలు వలలకి 24 కాగా, సి.డి.ఆర్. స్కీముక్రింద కంజంప్షన్‌లోను రు.500 పైన 85మందికి యివ్వినట్లుగా బ్యాంకుమేనేజరు తెలిపారు. వీరు తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించినచో తిరిగి కొత్త ఋణాలు యియ్యగలమని మేనేజరు శ్రీ లాజరస్ తెలియజేశారు.

ప్రైవేటురంగానికి పట్వా పిలుపు

భోపాల్, జూలై 18: రాష్ట్రంలో త్వరితగతిని అభివృద్ధి సాధించడానికి పారవలో భాగస్వామ్యాన్ని తీసుకోవలసిందిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సుందర్‌లాల్ పట్వా ప్రైవేటురంగాన్ని ఆహ్వానించారు.

విద్యుచ్ఛక్తి, రోడ్ల నిర్మాణం, వంతెనలు, గృహనిర్మాణం, పర్యాటక విభాగాలలో అభివృద్ధిని సాధించడానికి ప్రైవేటుసంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు.

అంతేకాకుండా ఐదువందల కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన విద్యుత్కేంద్రాల నిర్మాణానికిగాను రాష్ట్రప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా నిర్మాణసంస్థలను పిలవడానికి కూడా సిద్ధంగావుందని బడ్జెట్ సమావేశాలలో ఆయన స్పష్టం చేశారు.

ప్రపంచంలో ఎస్.బి.ఐ.కి 130వ స్థానం

న్యూఢిల్లీ, జూలై 18:

ప్రపంచంలోని పైస్థాయిలోవున్న 200 బాంకులలో ఎస్.బి.ఐ. 130వ స్థానంలో వుంది. దీని ఆస్తిపాస్తులు రు.60 వేల కోట్లు. నికరమైన లాభాల విషయానికివస్తే ఎస్.బి.ఐ. 178వ స్థానంలో వుంటుంది. లాభాలు 0.969 శాతం.

ఎం.ఆర్.ఎఫ్.కంపెనీ డివిడెండ్ 40శాతం

మద్రాసు, జూలై 18:

1989-90 సంవత్సరానికి ఎం.ఆర్.ఎఫ్.కంపెనీ 40 శాతం డివిడెండ్ ప్రకటించింది. ఈ కంపెనీ రు.10 కోట్లు లాభం ఆర్జించింది. టర్నోవరు రు.571 కోట్లు. గత ఏడాది డిసెంబరులో 20శాతం తాత్కాలిక డివిడెండ్ ప్రకటించింది.

ఈ కంపెనీ 1989-90 లో రు.66 కోట్ల మేరకు ఎగుమతులు చేసింది. ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో ఉత్పత్తి విలువ రు.162 కోట్లు. రూ.148 కోట్ల మేరకు అమ్మకాలు జరిపింది.

5వేల టన్నుల రబ్బరు విడుదల

న్యూఢిల్లీ, జూలై 18:

ఎస్.టి.సి. ఈనెల విదిమోగదారులకు 5 వేల టన్నుల రబ్బరును విడుదలచేసింది. ఈ ఏడాది ఈ వరకే 27 వేల టన్నుల రబ్బరు విడుదల చేసింది.

మద్రాసు గిడ్డంగి వద్ద రబ్బరు ధర టన్ను ఒకటికి రు.25 వేలు.

తుఫాన్ హుండీలు

మార్కాపురం, జూలై 18: (నవవార్త) : తుఫాన్ బాధితుల సహాయార్థం మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో ఏర్పాటుచేసిన 10 తుఫాన్ హుండీల ద్వారా వారం రోజులకు రు. 61-50 పైసలు వసూలు అయ్యాయి. 6 వ వారం వసూళ్లను 9 వ తేదీన ఆర్. డి. ఓ. శ్రీ పి. సి. మద్దులేటి అధ్యక్షతన లెక్కించారు.

6 వ వారంలో వసూలైన 10 హుండీల విరాలాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మార్కాపురం మునిసిపల్ కార్యాలయం హుండీ ద్వారా రు. 23-45 పైసలు, గిద్దలూరు సబ్‌రిజిస్ట్రారు కార్యాలయం హుండీద్వారా రు. 18-15 పైసలు, కంభం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం హుండీద్వారా రు. 6-50, యర్రగొండపాలెం రు. 2-25, మార్కాపురం ఆర్. డి. ఓ. కార్యాలయం హుండీద్వారా 20 పైసలు, గిద్దలూరు రెవెన్యూ కార్యాలయం హుండీలో ఒక రూపాయి, ఎర్రగొండపాలెం రు. 5-30 పైసలు రాగా, మార్కాపురం రెవెన్యూ అధికారి కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం హుండీలద్వారా ఏమీమాత్రం డబ్బు రాలేదని స్థానిక ఉపజిల్లాధికారి శ్రీ ఎం. ఎస్. మనోహరరావు తెలిపారు.

రూపాయివిలువ తగ్గింపు

ఈ వారంలో రిజర్వుబ్యాంకు పౌండు స్టెర్లింగ్‌కు సంబంధించి రూపాయి విలువ ఐదుసార్లు తగ్గించింది. రెండు సార్లు పెంచింది. ఫలితంగా పౌండు ప్రియమైంది. దానివిలువ 30 పైసలు పెరిగింది.

వాలెసాకుపోటీగా పోలండ్‌లోకొత్తపార్టీ

వార్సా, జూలై 18:

సాలిడారిటీనేత వాలెసా నుంచి ఇటీవల విడిపోయిన ఇద్దరు సాలిడారిటీ నాయకులు దేశంలో కొత్తగా ఒక రాజకీయ ఉద్యమం ప్రారంభించినట్లు ప్రకటించారు. ప్రభుత్వానికి మద్దతు తెలిపే ఈ 'ప్రజాస్వామిక కార్యాచరణ ఉద్యమం' దేశ అధ్యక్షుని ఎన్నిక త్వరితంగా జరగాలని కోరుతోంది.

వాలెసాను దేశాధ్యక్షుడిని చేయడానికి "సెంట్రల్ అలయెన్స్"కు కొత్త ఉద్యమంగా గట్టిపోటీ ఎదురవుతుంది. దేశాన్ని గత ఏడాదిగా పాలిస్తున్న కమ్యూనిస్టేతర ప్రభుత్వంలో వచ్చిన చీలికలకు బహుశా పార్టీ విధానం పట్ల మొగ్గుకు కొత్తగా తలెత్తిన ఈ ఉద్యమం ఒక తాజా ఉదాహరణ. కొత్త ఉద్యమానికి వాలెసా మాజీ సహచరులు బుజక్, ప్రొపైసా నాయకత్వం వహిస్తున్నారు.

క్యూబన్లనిర్బంధంలో నలుగురు చెక్ దౌత్యవేత్తలు

ప్రాగ్, జూలై 18:

హవానాలోని చెక్కోస్లోవేకియా రాయబార కార్యాలయానికి చెందిన నలుగురు దౌత్యవేత్తలను క్యూబా దేశస్థులు కొంతమంది బందీలుగాచేసి తీసుకువెళ్లినట్లు సి.టి.కె వార్తా సంస్థ తెలిపింది. వీరిని అమెరికాకు తీసుకువెళ్లడానికిగాను ఒక విమానం కావాలని వారు డిమాండ్ చేసినట్లు హవానా నుంచి అందిన సమాచారం ప్రకారం తెలిసింది.

ఇంతకుముందు గత శుక్రవారంనాడు అయిదుగురు క్యూబా దేశస్థులు ఛార్జి డిఏఫైర్స్ అనే దౌత్యవేత్త ఇంటిపై దాడిచేసి ఆయనను కొద్ది గంటలపాటు నిర్బంధంలో ఉంచినట్లు కూడా సి.టి.కె. పేర్కొంది.

గత వారంరోజులుగా రాయబార కార్యాలయంలో శరణార్థులుగావున్న 12 మంది క్యూబా దేశస్థులు రాయబార కార్యాలయంపై దాడిచేసి వీరిని బందీలుగా తీసుకుపోయారు.

సోవియట్‌లోకార్మికసంఘాలిక పెంపుడుకుక్కలుకావు!

సోవియట్ కార్మిక సంఘాలు ఇక ముందు ప్రభుత్వానికి పెంపుడు కుక్కలుగా వుండబోవని సోవియట్ ట్రేడ్ యూనియన్ల అఖిల యూనియన్ మండలి అధ్యక్షుడు గెన్నదీ యువామెవ్ స్పష్టం చేశారు. చట్టపరంగా సమ్మెలు నడపే రాటం సాగిస్తామని నొక్కి చెప్పారు. అయనతో నడోస్తే ప్రతినిధి యెవ్‌గేనియ్ స్మిత్నోవ్ చేసిన ఇంటర్వ్యూ వివరాలు:

ప్రశ్న: సోవియట్ ట్రేడ్‌యూనియన్ ఉద్యమంలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న మార్పులపై మీ అభిప్రాయం ఏమిటి?

జవాబు: సుమారు ఏడు దశాబ్దాల కుపైగా మనదేశంలోని కార్మికసంఘాలు రాజ్యవ్యవస్థలో అంతర్భాగంగా ఉంటూ వచ్చాయి. ఈ సంఘాలు సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి సంపూర్ణంగా విధేయంగా ఉంటూ వచ్చాయి. ఈ కార్మిక సంఘాల నేతలు ప్రభుత్వానికీ, పార్టీ నాయకత్వానికీ విధేయులయిన అనుచరులుగా ఉండిన కారణంగా, ప్రభుత్వమూ పార్టీ చేసిన అనేక నిర్ణయాలు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉంటాయా ఉండవా అన్న విషయాన్ని పట్టించుకోక అయా నిర్ణయాలకు ఆమోదముద్ర వేస్తూ వచ్చారు. పోయిన ఏడాది వేసవిలో చెలరేగిన సమ్మె ప్రభంజనాలు, మనదేశంలో కార్మికులకు సాంప్రదాయిక సంఘాలపై కార్మిక సంఘాలమీద నమ్మకం- విశ్వాసం పై మేరకు తొలగిపోయిందో రుజువుచేశాయి. మామూలు ఇప్పుడు రెండే ప్రత్యామ్నాయాలున్నాయి. యూనియన్లను ఉన్నవి ఉన్నట్లుగా వదిలేయడం ఒకటి. లేదంటే వారికి సమాజంలో మాతవ పాత్రను నిర్దేశించడం మరొకటి. పోయిన ఏడాది ఆకురాలు కాలంలో అఖిల యూనియన్ల స్థాయి ట్రేడ్‌యూనియన్ల కేంద్రమండలి క్లీవం సమావేశంలో రెండో ప్రత్యామ్నాయాన్నే ఎంచుకున్నాం మేం. తద్వారా కార్మికోద్యమంలో ప్రగాఢ సంస్కరణలకు పూనుకున్నాం.

ప్రశ్న: మీరు తీసుకున్న కొత్త విధానం సారాంశం ఏమిటో వివరిస్తారా?

జవాబు: కార్మిక సంఘాలు ఏ ఒక్క రాజకీయపార్టీకి-సిపిఎస్‌యూకు సయితం ముడిపడిలేని స్వతంత్రసంస్థలని కేంద్ర మండలి క్లీనంలో ప్రకటించాం. పార్టీ ప్రయోజనాలూ మా ప్రయోజనాలూ ఒకటే అయినప్పుడు పార్టీతో కలిసి పని చేస్తాం. మిగిలిన సందర్భాల్లో కార్మిక ప్రజల ప్రయోజనాలనే ప్రథమ ప్రాతిపదికగా ఎంచి సొంతంగా వ్యవహరిస్తాం. ప్రభుత్వంతో కార్మికసంఘాల సంబంధాల రంగాన్ని కూడా సంపూర్ణంగా ప్రక్షాళన చేస్తాం. మేం ఇకమీదట ప్రభుత్వానికి పెంపుడు కుక్కలుగా వ్యవహరించం. మా సొంత దృక్పథంతో నిర్మాణాత్మకమయిన ప్రతిపక్షంగా ఇకమీదట వ్యవహరిస్తాం. ప్రజా ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయని మేం భావించిన ప్రభుత్వ నిర్ణయాలకు మా మద్దతు లభిస్తుంది. తద్విన్నమయిన నిర్ణయాలను మేం వ్యతిరేకిస్తాం. మాకు అందుబాటులోవున్న చట్టపరమయిన పద్ధతుల్లో కూడా మా పోరాటం సాగిస్తాం. ఈ పద్ధతుల్లో సమ్మెలు కూడా ఉన్నాయి. అయితే సమ్మెలు ఆర్థికరంగానికి పోనీ కలిగిస్తాయి. కార్మికుల ఆదాయాలను దెబ్బతిస్తాయి. అంచేత ఈ పోరాటమార్గం అంతగా వాంఛనీయంకాదు. ఏదేమయినా మేం తీసుకుంటున్న ఈ స్వతంత్ర వైఖరి దీర్ఘకాలంలో కార్మిక సంఘాలపై ప్రజలకు విశ్వాసం ఏర్పడడానికి దోహదం చేస్తుందని మేం భావిస్తున్నాం.

ప్రశ్న: అంటే అర్థం కార్మిక సంఘాలు పుంజుకుని సరుం దిగించాయనేనా?

జవాబు: బాట్సింగ్ పరిభాషలో చెప్పాలంటే, మేం 'నాక్ అవుట్' దెబ్బనుంచి పూర్తిగా కోలుకున్నామని చెప్పడానికి వీల్లేదు.....నెమ్మదిగా కోలుకుంటున్నట్లు చెప్పవచ్చు.

ప్రశ్న: కొత్తగా పుట్టుకొస్తున్న యూనియన్ల విషయంలో మీ వైఖరి ఏమిటి?

జవాబు: సదవగాహన-ఆశాభావం అని చెప్పదల్చుకున్నాను. కొత్త యూనియన్‌లు పుట్టుకురావటంలో తప్పేమీ కనిపించడంలేదునాకు. ఈ యూనియన్‌లు ఇప్పటికీ బీజప్రాయంగానే ఉన్నా, ఇదొక వాస్తవ పరిణామమని దృష్టిలో వుంచుకోవాలి. ఇలాంటి సమాంతర సంఘాలతో సహకారం సాగించాలన్నది నా భావన. అది సాధించే నిమిత్తం అన్ని సంఘాలకూ సమానవాయి, స్వచ్ఛందప్రవేశం ప్రాతిపదికగా ఒక మహాసభను నిర్వహించవచ్చు.

ప్రశ్న: 28వ మహాసభ ఎలా జరిగినదని మీరు భావిస్తున్నారు?

జవాబు: మన సమాజంలోని అన్ని రంగాల్లోనూ సంక్లిష్ట పరిస్థితులు ముసురుకునివున్న అతి క్లిష్టమయిన తరుణంలో ఈ మహాసభ జరిగింది. పెరిస్ట్రోయికా లాంటి క్రమంతోపాటుగా విధ్వంసాత్మక ధోరణులు కొన్ని ఎందుకు తలెత్తాయో- కార్మికుల్లో పొరపాటు నశించిపోవడాన్ని పార్టీ ఎందుకు అనుమతించిందో పరిశీలించేందుకు ప్రతినిధులు యత్నించారు. మహాసభ సందర్భంగా జరిగిన చర్చలు పలవంతమయిన ప్రతిపాదనలను సాధించేందుకు తోడ్పడ్డాయి. అయితే ఈ చర్చలవల్ల వాతావరణం బాగా వేడెక్కింది. ప్రతినిధులు పార్టీ ముందున్న ఇక్కట్ల క్లిష్టతను అర్థం చేసుకోవడానికి పరిమితం కాకుండా ఆ ఇక్కట్ల సాధనకు మార్గాలను కోరేందుకు కూడా యత్నించారు. ఇది ఆశాభావం కలిగించింది. శ్రీ యెగాయేవ్ సి.పి.ఎస్.యు 28వ మహాసభలో ప్రతినిధిగా పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ప్రాజెక్టు) కార్యాలయం, ముషీరాబాద్, హైదరాబాద్-500 0

టెండరునోటీసు

నెం.2/EEP/90

ఈ క్రిందిగల పనులకుగాను ఏపిఎస్‌ఆర్‌టిసికి చెందిన రిజిస్టర్డు కాంట్రాక్టర్లు, ఒప్పందం కుదుర్చుకొనుటకు ముందు కార్పొరేషన్‌తో నమోదు చేయించుకొనడం అనే ఒప్పందంకు లోబడి ఆర్.&బి, పి.డబ్ల్యు.డి. రైల్వేలు, మున్సిపాలిటీ మొ.లగు వాటి కాంట్రాక్టర్ల నుండి లంప్‌సం/తె32 కాని కాంట్రాక్టు పద్ధతిమీద విడివిడి సీలువేసిన టెండర్లు ఈ కార్యాలయంలో 8-8-1990నాడు మ.2గం.ల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ప్రాజెక్టులు) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ముషీరాబాద్, హైదరాబాద్‌వారికి అందుకోబడును. టెండర్లు అదేరోజు మ.2-30 గంటలకు తెరువబడును. టెండర్లు తెరిచే సమయంలో టెండరుదార్లు లేదా వారి ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

క్రమ సంఖ్య	పనిపేరు	పనిఅంచనా విలువ (లక్షలలో) రూ.	టెండరుతోపాటు 2 1/2 % దరావత్తుసొమ్ము రూ.	పనిపూర్తికి కాలం	ఎస్.టి.తోపేరి డాక్యుమెంట్ల ఖరీదు రూ.	ఎ.పి.ఎస్.ఆర్.టి.సి రిజిస్ట్రేషన్‌తరగతి ప్రకారం టెండరు పెట్టుటకుఅర్హులైన కాంట్రాక్టరుతరగతి
1	2	3	4	5	6	7
1.	హకీంపేట రీజినల్‌లోని ట్రయినింగ్ స్కూలు వద్ద 4'-00" ఎత్తుగల ప్రహరీగోడ నిర్మించుట.	3-23లక్షలు	8,075/-	2నెలలు	350.00+38.80	IIIవ తరగతి &అపై సివిల్ కాంట్రాక్టర్లు.
2.	పికెట్(జిల్లాసర్వీసులు) బస్‌డిపోకు, సీటి నరవరా శానిటరీ మరియు డ్రయినేజ్ ఏర్పాట్లు చేయుట.	1-00లక్షలు	2,500/-	2నెలలు	100.00+8.80	XIవ తరగతి &అపైన సీటినరవరా కాంట్రాక్టర్.
3.	బి.హెచ్.ఇ.ఎల్.వద్దగల డిపో మే

సైన్స్-సైన్స్

సెల్ఫిష్ డి.యన్.ఏ.!

డి.యన్.ఏ.ను (డీ ఆక్సీ రైబో న్యూక్లియర్ ఆసిడ్‌ను) జీవ రహస్య కీలకమని, జన్యు పదార్థమని నేడు పలువురు భావిస్తున్నారు. జీవ వ్యవస్థలో కలిగే ప్రతి మార్పూ డి.యన్.ఏ.లో కలిగే మార్పు ప్రభావమేనని స్పష్టంగా తెలియవచ్చింది. అందువల్ల మనం జీవ వ్యవస్థలో ఏ మార్పు నైతే కోరుకొంటామో ఆ మార్పు ప్రస్ఫుటమయ్యేలా జన్యు పదార్థాన్ని సరిదిద్ది, సాధించవచ్చు! ఈ ప్రక్రియనే "జెనెటిక్ ఇంజనీరింగ్" అని



పిలుస్తున్నారు. ఈ పరిశోధనలు కొనసాగించేటప్పుడే "సెల్ఫిష్ డి.యన్.ఏ" బయటపడ్డది.

డార్విన్‌కి చుక్కెదురు:

డి.యన్.ఏ. హైబ్రిడైజేషన్ ప్రక్రియలు పరిశీలించేటప్పుడు డార్విని జాన్ని ప్రశ్నించే విధంగా ఈ సెల్ఫిష్ డి.యన్.ఏ. రంగప్రవేశం చేసింది. డార్వినిజం నూరేళ్ళ నిండుజీవితాన్ని దాటుకొని విజయకేతనంగా ఇంకా కొనసాగుతున్నా- నేటికీ వివాదాస్పదం గానే కోర్టుల ధాకా వెళ్తూఉండటం, శాస్త్ర చరిత్రలోనే అపూర్వమని చెప్పవచ్చు! ఒక జీవి తన జీవితకాలంలో సంతరించుకున్న మార్పు అనుచానంగా, ఆనువంశికంగా తన తరువాతి తరాలకు అందజేస్తుంది. ప్రకృతిపరమైన ఈ మార్పు మనుష్యమైన జీవనానికి సహకరించే అనుకూలంగా రూపొందుతుంది. అయితే "సెల్ఫిష్ డి.యన్.ఏ" వల్ల వచ్చిన మార్పు తరువాతి తరానికి అందడం లేదు! అది కేవలం జీవియొక్క ఉన్నతికోసం, స్వలాభంకోసం మాత్రమే వినియోగపడుతోంది. అందుకే స్వార్థపరుల జాబితాలోకి ఎక్కింది.

సాధారణంగా మనుష్యులలో ప్రోటీన్‌లను కోడ్‌చేసే డి.యన్.ఏ. శాతం మొత్తం జన్యు వ్యవస్థలో రెండువరకూ ఉంటుంది. అయితే అయిదుశాతం వరకు ప్రోటీన్‌లను కోడ్ చేసే డి.యన్.ఏ. ఉండటం గమనించారు. నిజానికి రెండుశాతం మాత్రమే ప్రోటీన్‌లను కోడ్ చేస్తూ ఉంటే, మిగిలిన మూడుశాతం అలాగే ఉంది. ఈ ఎక్కువగా ఉన్న డి.యన్.ఏ. మామూలు డి.యన్.ఏ లాగే ఉండి "రెప్లికేషన్" జరుపుకొని మొత్తం జన్యువ్యవస్థలో 15నుంచి 30శాతం వరకు విస్తరించిఉంటుంది. కణ విభజన జరిగినప్పటికీ ఈ డి.యన్. ఏ. సరికొత్త కణంలోకి ప్రవేశించడంలేదు. మరి ఈ డి.యన్.ఏ. నిర్వహించే నిర్వాకమేమిటని అనుమానం రావచ్చు.

సొంతవనులతే పరిమితం:

మామూలు డి.యన్.ఏ.లో మార్పులు వచ్చి "యెయిస్" తెగిపోయి నప్పుడు వాటిని కలపడానికి ఈ "సెల్ఫిష్ డి.యన్.ఏ." తోడ్పడవచ్చు. నత్రజని క్షారాల పంపిణీలో తీవ్రమైన భేదాలు మామూలు డి.యన్.ఏ.లో వచ్చినప్పుడు, ఆ తీవ్రతను తగ్గించి వాటి మార్పులను సరిదిద్ది, యథాతథంగా దానిని రూపొందించడంలో ఈ "సెల్ఫిష్ డి.యన్.ఏ" ఉపయోగపడవచ్చు. అంటే ప్రకృతిపరంగా వచ్చే అనుకూలనాలను ఎదుర్కొనే విధంగా ఈ డి.యన్.ఏ. ఉంటుందన్నమాట. తన బాగుకోసం ప్రయత్నిస్తుంది కాబట్టి "సెల్ఫిష్ డి.యన్.ఏ." అయికూర్చొంది. మామూలు డి.యన్.ఏ.ను నియంత్రిస్తుందని కూడా రిపోర్టులు ఉన్నాయి. హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా బ్యాక్టీరియమ్‌లో మామూలు డి.యన్.ఏ.కు కొన్ని వివాదాగ్రస్తమైన పరిస్థితుల్లో ప్రతిగా, ప్రత్యామ్నాయంగా సెల్ఫిష్ డి.యన్.ఏ. వ్యవహరిస్తుందని పరిశీలనల ద్వారా తేలింది. ఏది ఏమైనప్పటికీ ఈ "సెల్ఫిష్ డి.యన్.ఏ" వ్యవహారం ఇంకా అంతుబట్టకుండా ఉంది.

-డాక్టర్ బాబు

రాకెట్‌ని మసిచేసే మెరుపు!

రాకెట్‌లను, కంకార్డ్ వంటి అత్యాధునికమయిన విమానాలను సయితం మసిచేసే కొత్త రకం మెరుపును శాస్త్రవేత్తలు కనుగొన్నట్టు "సైన్స్" పత్రిక వెల్లడించింది.

మామూలు మెరుపులు ఒక మేఘం నుంచి మరో మేఘానికి లేదా మేఘాల నుంచి భూమి వైపుకు దూసుకువస్తాయి. కాని ఈ కొత్త రకం మెరుపు మేఘాలనుంచి పైకి నాలుగు మైళ్ల వెడల్పున, 12 మైళ్లు ఎత్తువరకు వెడుతుందట! గాలివానకు కారణభూతమయ్యే మేఘాల సముదాయం పైభాగాన ప్రయాణం చేసే రాకెట్‌కు, బెలూన్లకు, విమానాలకు దీనివల్ల ప్రమాదం వుంటుందని రాబర్ట్ నెమ్‌టెక్ అనే శాస్త్రవేత్త హెచ్చరించారు.

మామూలు మెరుపుకన్నా ఎక్కువ కాంతివంతమయిన కొత్త మెరుపు భూమికి ఎగువన తొమ్మిది మైళ్ల ఎత్తులో మేఘాల పైభాగాన ఉత్పన్నమయి మరో 12 మైళ్ల ఎత్తుకు వెడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. రెండు జలధారలు పైకి ఎగిసిన రీతిలో వుండే, ఈ మెరుపు క్షణంలో 30 వేల వంతు నేవు మాత్రమే కన్పిస్తుందట!

సూర్యగ్రహణం మనకు కాదు

పాడగట్లువల్లి, జూలై 18: ప్రమోద నామ సంవత్సర ఆషాఢ బహుళ అమావాస్య ఆదివారం అనగా ఈనెల 22వ తేదీనాడే సూర్యగ్రహణం హిమాలయ పర్వతాలకు ఉత్తర భాగంలోనే కనిపిస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లో నవా దక్షిణ భారతదేశంలో ఈ గ్రహణం దృగ్గోచరం కాదని ఆంధ్రప్రతిభ పంచాంగకర్తలు శ్రీ పీడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి, శ్రీ పీడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రులు ఒక ప్రకటనలో తెలియజేసారు.

సూర్యగ్రహణం విషయంలో మిగిలిన పంచాంగాలలో ఇచ్చిన విధంగా పీడపర్తి వారి పంచాంగంలో సూచించకపోవడంపై కొందరు విజ్ఞులు అనుమానాలు వ్యక్తం చేయటంతో వారు ఈ వివరణ ఇచ్చారు.

గ్రహణం మాని స్నానాదులు కావించాలని శాస్త్రం చెబుతోంది. ఎక్కడయితే గ్రహణం కనిపిస్తుందో అక్కడే పుణ్యక్షేత్రం. అక్కడే గ్రహణాశౌచమైన క్రియలు నిర్వర్తించాలి అని వారు చెబుతూ 'శాస్త్రతో గ్రహణం విజ్ఞాయ, గ్రహణం దృష్ట్వా స్నానాదికం కార్యం' అని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయని వారు తెలిపారు.

అందుచేత మనకు గ్రహణం కనిపించదు కాబట్టి గ్రహణానికి సంబంధించిన విధి నిషేధాలు మనకు లేవని వారు స్పష్టం చేసారు. ఇటీవల శ్రీశైల దేవస్థానం వారు 22 ఆదివారం గ్రహణం కాబట్టి దేవాలయం తెరవబడదని రేడియో, టి.వి. పత్రికల ద్వారా ప్రకటనలిచ్చారని అది పూర్తిగా అసంగతమైన విషయం అని, సూర్యగ్రహణం విషయంలో అధికారులు శాస్త్ర దృష్టిని పరిశీలించి యథావిధిగా పూజాదికాలు నిర్వర్తించాలని లేకపోతే మహాపరాధం అని వారు తెలిపారు.

ప్రతి సంవత్సరంలోనూ ఏదో ఒక ప్రాంతంలో రెండు సూర్యగ్రహణాలు వస్తాయని, అవి ఏ ప్రాంతంలో వస్తాయో ఆ ప్రాంతాలకు మాత్రమే గ్రహణ నియమాలు వర్తిస్తాయని శ్రీ పీడపర్తి వారు స్పష్టం చేసారు.

ఈ విషయంలో ఇంకా సందేహాలు వుంటే తమతమ ప్రాంతములో ఉంటే ఆ ప్రాంత రేఖాంశాలతో పై గెజెట్ లో పబ్లిషవలే ఎస్ట్రానమీ సెంటర్, న్యూ అలీపూరు, కలకత్తా-53కి రాసి తగిన సమాధానం పొందవచ్చునని వారు తెలిపారు. అయినా అరోజు అకాశాన్ని పరిశీలించే వారికి నిజం తెలుస్తుందని శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతులు తెలియజేసారు.

'నైతిక విలువల'పీఠంపై 'బలిపశువు' చౌతాలా!

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలోని ప్రధానపాలకపక్షం జనతాదల్‌లో గతవారం తలఎత్తిన రాజకీయసంక్షోభం ఎలాగైతేనేం ప్రస్తుతానికి సమసిపోయింది. శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ ప్రధానిగా కొనసాగుతారు. అయితే ఇది నైతిక రాజకీయాలకు విజయం అనుకుంటే అది పొరపాటే అవుతుంది. ఉపప్రధాని పదవినే ప్రధానమంత్రి కూడా నైతికరాజకీయాలను ప్రక్కనపెట్టి సమస్యారాజకీయాలు చేపట్టటంవల్లనే ఈ విజయం సాధించగలిగారని గత కొద్ది రోజులుగా జరిగిన సంఘటనలను పరిశీలిస్తే విదితమౌతుంది.

కార్యసాధనకు రాజీనామాను వినియోగించటం నైతిక రాజకీయంకాదు. అది నైతిక విలువలపేరిట జరిగే అవసర రాజకీయం మాత్రమే అవుతుంది. సారాయి సీసాలకుంభకోణం కేసులో హైకోర్టు అభిశంసనల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించి తాను నిర్దోషినన్న అభిప్రాయాన్ని కలిగించటానికి శ్రీ రామకృష్ణహెగ్డే రాజీనామా చేశారు. ఆ వెంటనే తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నికకావటానికి హైకోర్టు అభిశంసనలు అడ్డురాలేదు. ఇది అవసర రాజకీయం.

మేహం సమస్యపై చౌతాలా గద్దెదిగాలని జనతాదల్‌లో ఒత్తిడి అధికమైనప్పుడు, ప్రజలదృష్టిని ఆ సమస్య నుంచి మళ్ళించటానికి ఉపప్రధాని పదవికి గత మార్చి 16 న రాజీనామా చేసిన శ్రీ దేవీలాల్ సరిగ్గా ఇదే పద్ధతి అవలంభించారు. ఆయన ఆశించిన విధంగానే జనం దృష్టి చౌతాలా వ్యవహారం నుంచి ఉపప్రధాని రాజీనామావైపు మళ్ళింది. ప్రధానితో సహా అందరూ ఆయనను బ్రతిమాలారు. ఉపప్రధాని మార్చి 16వ తేదీన తన రాజీనామాను ఉపసంహరించుకోవటానికి చౌతాలా వ్యవహారం అడ్డురాలేదు. అంతేకాదు శ్రీ చౌతాలా ముఖ్యమంత్రిగా కొనసాగటానికి అధిష్ఠానవర్గంలో తలఎత్తిన అవరోధం కూడా అంతరించిపోయింది. ఇందులోనూ నైతిక రాజకీయం ఏమీ లేదు. ఏమాటకామాటే చెప్పాలి. ఇది నైతిక రాజకీయమని శ్రీ దేవీలాల్ ఏనాడు అనలేదు. ఇది కేవలం కార్యసాధనకు చేపట్టిన అవసర రాజకీయం మాత్రమే.

గత 14వ తేదీన ప్రధానిపదవి నుంచి తప్పుకుంటానని ప్రధాని శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ బొమ్మైకి పంపిన రాజీనామాలేఖలో కూడా నైతిక రాజకీయం ఏమీ లేదు. నైతిక విలువలకు ప్రాధాన్యత యిచ్చి వుంటే ఆయన ఆ లేఖను పంపవలసింది పార్టీ అధ్యక్షునికికాదు. రాష్ట్రపతికి! అప్పుడు రాష్ట్రపతికి ఆ లేఖను ఆమోదించటం కన్న గత్యంతరంలేదు. పార్టీ అధ్యక్షునికి లేఖ పంపటం అంటే ఆ లేఖను ఉపసంహరించుకునే అవకాశం అట్టిపెట్టుకోవటమే అవుతుంది. అంటే అవసర రాజకీయం అవుతుంది. రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపకపోవటానికి శ్రీ వి.పి.సింగ్ చెప్పిన కారణాలను కాదనటానికి వీలులేదు. జనతాదల్‌లో, ఆ మాటకొస్తే నేషనల్ ఫ్రంట్‌లో ప్రత్యామ్నాయ నాయకుడు లేనప్పుడు రాష్ట్రపతి కాంగ్రెస్‌వారిని అప్పోనించి ప్రభుత్వం ఏర్పాటుచేయమనవచ్చును, అలాంటి పరిస్థితి ఏర్పడకుండా చూడటానికే తాను తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షునికి పంపుతున్నానని శ్రీ వి.పి.సింగ్ వివరించారు. ప్రత్యామ్నాయ నాయకుడులేడని శ్రీ వి.పి.సింగ్ తన లేఖలో ప్రస్తావించటం ద్వారా జనతాదల్‌లోగాని, నేషనల్ ఫ్రంట్‌లోగాని తనకు ప్రత్యామ్నాయం లేదన్న విషయాన్ని పరోక్షంగా గుర్తుచేశారు. అదే సమయంలో మరొక నాయకుణ్ణి ఎన్నుకోవటానికి పార్టీని సమావేశపరచమని పార్టీ అధ్యక్షుణ్ణి కోరారు. అనుకున్న విధంగానే, ప్రత్యామ్నాయ నాయకుడు మరొకరు కనిపించకపోవటంవల్లనే కాబట్టు జనతాదల్ నాయకులు, ప్రంటు బుజువుకాదు కాబట్టి ప్రధాని ఈ షరతును విధించారు.

చౌతాలా గద్దె అయితే దిగారు. కాని ఒప్పందం అబద్ధమని అనుకునేవారు ఎంతో మంది కనిపించటంలేదు. శ్రీ టి.డి.గుప్త "ప్రధాని ఆదేశంపై" రాజీనామా చేసిన 36 గంటల వరకూ శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ పెదవి మెదపకపోవటానికి కారణం ఒప్పందం కాదా, ముఖ్యమంత్రిని పై నుంచి విధించే సంప్రదాయం కాంగ్రెస్‌కు వుందికాని జనతాదల్‌కు లేదంటూ శ్రీ చౌతాలా ఎన్నికను

విశాలభారతం

దాన్ని గురించి పలువురు నాయకులు విగ్గదీశారు. ఆ ఒప్పందం వివరాలు చెప్పమని పరిశ్రమలమంత్రి శ్రీ అజిత్‌సింగ్ అనేక ప్రశ్నలు వేసినా శ్రీ వి.పి. సింగ్, శ్రీ దేవీలాల్ గాంధీజీ కోతుల్లా కూర్చుండిపోయారట. ఒప్పందాలు చేసుకోవటం యిద్దరికీ అలవాటేనని జనతాదల్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ అన్నా ఇద్దరిలో ఏ ఒక్కరూ పెదవి మెదపలేదట. పదుగురూ కలిసి శ్రీ దేవీలాల్ పేరును జనతాదల్ నాయకత్వానికి ప్రతిపాదిస్తే ఆయన అంతకు ముందు చేసుకున్న రహస్య ఒప్పందం ప్రకారం శ్రీ వి.పి.సింగ్ ను ప్రధాని చేసి తాను ఉపప్రధాని అయిన విషయం అందరికీ తెలిసిందే. చౌతాలా రెండవసారి హర్యానా గద్దె ఎక్కటం ప్రధానికీ-ఉపప్రధానికీ మధ్య జరిగిన ఒప్పందంలో స్పష్టంగా ఒక భాగమనీ అందువల్ల ఆయనను విమర్శించటం అనుచితమనీ ఈ సమావేశంలో శ్రీ చంద్రశేఖర్ విమర్శించినా ప్రధాని మౌనం వహించారని తెలుస్తున్నది.

చౌతాలా తిరిగి ముఖ్యమంత్రిగా గద్దె ఎక్కిన ఒక రోజులోపున శ్రీ దేవీలాల్‌కు సన్నిహితులైన శ్రీ కె.కె. దీవన్‌కు సెకెలెన్‌కు రాయబారిగా నియమించాలనీ, ప్రధానికి-ఉపప్రధానికీ మధ్య ఎలాంటి ఒప్పందంలేక పోతే యిది ఎలా సాధ్యమైందనీ మరికొందరు జనతాదల్ నాయకులు ఈ సమావేశంలో ప్రధానిని నిగ్గదీశారనీ, దానికీ మౌనమే సమాధానంగా లభించిందనీ తెలియవచ్చింది. మోడీ హత్య కేసులో నిందితుడైన సంజయ్‌సింగ్‌పై యింకా దర్యాప్తు జరుగుతుండగానే ఆయనను రాజ్యసభకు ఎన్నిక చేయించటం ఎందువు కాబట్టేకదా అని మరికొందరు జనతాదల్ నాయకులు నిగ్గదీశారట.

ప్రధాని ఏ ఒక్క ప్రశ్నకూ సమాధానం చెప్పలేదు. అయినా ఆయనే ప్రధానిగా వుండాలని అందరూ తీర్మానించారు. జనతాదల్ వారే కాదు. భాగస్వామ్యపక్షాలవారూ, మిత్రపక్షాలవారూ కారణం. పాలకపక్షంలో ప్రత్యామ్నాయ నాయకత్వం కాదు సరికదా ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా పెంపొందక పోవటమే.

ఒకప్పుడు "ఆఫ్టర్ నెహ్రూ హూ" (నెహ్రూ తరువాత ఎవరు) అన్నది ఒక పెద్ద ప్రశ్నగా వుండేది. మనకే కాదు. ప్రపంచమంతటికీ! కొంత కాలం తరువాత శ్రీమతి గాంధీ ఆ స్థానాన్ని భర్తీ చేశారు. ఆమె తరువాత ఎవరన్న ప్రశ్న ఉత్పన్నంకాకముందే ఆమె ఆకస్మికంగా మరణించటంతో శ్రీ రాజీవ్ గాంధీ ప్రధాని అయ్యారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఆయన గద్దెదిగి శ్రీ వి.పి. సింగ్ గద్దె ఎక్కారు. ఆయన గద్దె నుస్థిరంకాదని అందరికీ తెలుసు. వి.పి. సింగ్ గద్దె దిగితే ఆవేశం బ్రద్దలుకాదని ఆయనే అన్నారు. అయితే 'ఆఫ్టర్ సింగ్ హూ' అన్న ప్రశ్నకు తానున్నానని శ్రీ దేవీలాల్ ముందుకువచ్చినా ఎవరూ పట్టించుకోవటంలేదు 'హూ' అన్న ప్రశ్నకు సమాధానం జనతాదల్‌కు గానీ, ప్రంటుకుగానీ, మిత్రపక్షాలకుగానీ లభించనంత వరకూ అదేమే ప్రధాని. ఇది అవసర రాజకీయం.

(విదురు)

పశ్చాత్తాపంతోకుమిలిపోతున్నకాశ్మీర్ ఉగ్రవాదులు

కాశ్మీర్‌లోయలో, జూలై 18: విచ్ఛిన్నకర కార్యకలాపాలవల్ల యింత వరకూ తాము సాధించినది ఏమీ లేదని కాశ్మీర్ ఉగ్రవాదులు భావిస్తున్నారు. ఇటీవలికాలంలో అరెస్టయిన కాశ్మీరీ ఉగ్రవాదులను కొందరు జర్నలిస్టులు కలుసుకున్నారు. పాకిస్తాన్‌లో ఇస్లామీకరణ వాదంవల్ల తమ భ్రమలు తొలిగిపోయాయని జర్నలిస్టులకు వారు తెలిపారు.

కొందరు సైమానిక దళ సిబ్బందిలో సహా 40 మందిని హత్యచేసిన ప్రముఖ ఉగ్రవాది పరూక్ అహమ్మద్‌దార్ అలియాస్ బిట్టా కరాటే ప్రస్తుతం కాశ్మీర్‌లోయలో శాంతి నెలకొనాలని వాంఛిస్తున్నాడు. ఒక ప్రభుత్వోద్యోగాన్ని సంపాదించుకొని శాంతియుత జీవనాన్ని సాగించాలని కూడా అతడు కోరుకుంటున్నాడు.

కాశ్మీర్‌లోయలో కరుడుగట్టిన ఉగ్రవాదిగా పేరుపొందిన బిట్టాను జూన్ 22 న పరిపాడ్డు భద్రతాదళాలు అరెస్టుచేశాయి. అతడు 1988 లో పాకిస్తాన్‌కు వెళ్లి రెండు నెలలపాటు సాయుధ శిక్షణ పొందాడు.

1987 అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన రిగ్గింగ్ కారణంగా తాను ఉగ్రవాదంవైపు ప్రవేశించానని అతడు చెప్పాడు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన తరువాత తనను, తన కుటుంబాన్ని స్థానిక రాజకీయనాయకులు వేధించారని అతడు ఆరోపించాడు. జమ్ము కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్‌కు చెందిన ప్రముఖ ఉగ్రవాది అస్సర్ మజీద్‌వాని పిలుపును చంపవలసిందిగా తనను ఆదేశించాడని, తాను కేవలం అతడి ఆదేశాలను పాటించానని బిట్టా చెప్పాడు.

మరో ఉగ్రవాది మీర్జామహమ్మద్ హనీఫ్ బేగ్ తనను బషీర్‌గురూ అనే వ్యక్తి ఉగ్రవాదులలో చేరవలసిందిగా నిర్బంధించాడని, తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని బెదిరించినందునే తాను యీ మార్గంలో ప్రవేశించానని తెలిపాడు.

పాకిస్తాన్ అమలుపరుస్తున్న ఇస్లామీకరణ విధానాన్ని అతడు తీవ్రంగా నిరసించాడు. కాశ్మీర్‌లో యువకులను తమ ప్రయోజనాలకోసం వాడుకోవడానికే పాకిస్తాన్ ఇస్లాం నినాదాన్ని యిస్తోందని అతడు విమర్శించాడు.

ఇతడు జూన్‌లో మరో 30 మంది ఉగ్రవాదులతో కలిసి పాకిస్తాన్ నుండి భారత్‌కు తిరిగివచ్చాడు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో వారం రోజులపాటు ఆయుధ శిక్షణ పొందిన హనీఫ్ భారతీలో ప్రవేశించడానికి నాలుగు నెలలపాటు ఆక్రమిత కాశ్మీర్‌లోనే దేచివుండవలసి వచ్చింది.

కొంతమంది పాకిస్తానీ అధికారులు తమపట్ల చాలా అసహ్యకరంగా ప్రవర్తించారని అతడు వెల్లడించాడు. కొందరు యువకులు తిరిగి భారత్‌కు రావడంలో సహాయం పొందడానికి భారత్ రాయబార కార్యాలయానికి వెళ్లడానికి ప్రయత్నించారని, అయితే పాక్ అధికారులు వారిని నిరోధించారని హనీఫ్ తెలిపాడు. తాను కుప్వారానుండి పాకిస్తాన్‌లో ప్రవేశించానని అతడు వివరించారు.

సిస్టార్ అహ్మద్ మీర్ అలియాస్ ఇర్షాద్ అనే మరో ఉగ్రవాది పీఠ్ల పరిలో ఉగ్రవాద పంథాలో ప్రవేశించాడు. అబ్దుల్లా బంగ్రూ అనే వ్యక్తి తనను యీ మార్గంలో ప్రవేశపెట్టాడని, అయితే తనకు ఆయుధాలు యివ్వలేదని తెలిపాడు.

స్వతహాగా వ్యాపారి అయిన సిస్టార్ ఉగ్రవాదసంస్థల కలుగుల్లతో మోసపోవద్దని కాశ్మీర్ యువకులకు విజ్ఞప్తి చేశారు. కాశ్మీర్‌లోయలో శాంతి నెలకొనాలని తాను వాంఛిస్తున్నానని అతడు తెలిపాడు.

హెచ్.ఎం.టి. జనరల్ మేనేజర్ శ్రీ ఖేర్, కాశ్మీర్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ ముషీర్-ఉల్-హక్‌ల హత్యలో పాత్రవున్న సలీంబాగర్ ప్రస్తుతం పశ్చాత్తాపపడుతున్నారు.

కాశ్మీర్ విద్యార్థి విముక్తి ఫ్రంట్ సభ్యుడైన సలీం తమనేత హిలాల్ అహ్మద్ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ హక్‌ను చంపవలసిందిగా ఆదేశించాడని, తీరా ఆయనను కాల్చివేసిన తరువాత తాను చాలా విచారించానని చెప్పాడు. అయితే నిర్బంధంలో మాత్రం వైస్‌ఛాన్సలర్‌ను చాలా మర్యాదగా చూశారని అతడు తెలిపాడు.

కాశ్మీర్‌లోయలో ప్రస్తుత కల్లోలానికి గత ప్రభుత్వమే కారణమని సలీం విమర్శించాడు. గత ప్రభుత్వపాలనలో అవినీతి పరాకాష్ఠకు చేరిందని, ప్రజలకు ప్రజాస్వామ్య హక్కులు లేకుండాపోయాయని అతడు ఆరోపించాడు. కాశ్మీర్‌లోయలో నిరుద్యోగం ప్రధాన సమస్య అయిపోయిందని అతడు విచారం వ్యక్తం చేశాడు.

ఆనంద్‌కు అగ్రస్థానం

న్యూఢిల్లీ, జూలై 18:: విశ్వనాథ్ ఆనంద్‌ను ప్రపంచంలో మొదటి శ్రేణి చదరంగం క్రీడాకారునిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారాలను అందించాలని అఖిలభారత చదరంగం సమాఖ్య అధ్యక్షులు శ్రీ ధృవ సహనీ కోరారు.

మనీలాలో జరిగిన పోటీలో ప్రపంచ స్థాయి మేటి ఆటగాళ్ళను ఓడించి ప్రపంచ ఛాంపియన్‌షిప్ క్యాండిడేట్‌గా ఆనంద్ అర్హతను సాధించారు. భారత దేశానికి చెందిన గ్రాండ్ మాస్టర్ ఎవరు కూడా గతంలో ఇటువంటి స్థానాన్ని సాధించలేదు. ఆనంద్‌కు తొలి స్థానం లభించేటట్లు చూడడానికి అవసరమైన సౌకర్యాలు, తోడ్పాటును అందించగలమని సహనీ చెప్పారు. ఈ లక్ష్యం సాధించాలంటే చాలా కష్టపడవలసి వుంటుంది. 20 సంవత్సరాల ఆనంద్ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి అందరినీ మంత్రముగ్ధులను చేశారు.

గడ్డం పెంచినవాడల్లాఉగ్రవాదే!!

చండీగఢ్, జూలై 18: తలపాగా చుట్టుకుని, గడ్డం పెంచుకున్న ప్రతివాడూ సిక్కు ఉగ్రవాది అయిపోతాడా? ఇచ్చితంగా అలాటివాడు సిక్కు ఉగ్రవాదే అంటున్నారు బీహార్ పోలీసులు! దానికి అమర్‌జిత్‌సింగ్ సోహి కథే సాక్ష్యం!

మార్క్సిస్టు విప్లవవాద సంఘాలు చెందిన 24 ఏళ్ల సోహికి ఖలిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధం లేకపోయినా అతడిని కరుడుగట్టిన ఉగ్రవాదిగా అభివర్ణిస్తూ అరెస్టు చేశారు బీహార్ పోలీసులు. ఆ కథాక్రమం బెట్టిదనిన....

పంజాబ్‌లో ప్రముఖ మార్క్సిస్టు నాటకకర్త శ్రీ గురుశరణ్‌సింగ్ నేతృత్వంలోని పంజాబ్ విప్లవ కేంద్రంలో సోహి సభ్యుడు. మధ్యబీహార్ ప్రాంతంలో చురుకుగా పనిచేస్తున్న వామపక్ష సంస్థ లోక్ సంగ్రామ్ సమితి ఆహ్వానంపై సోహి తన బృందంతో బీహార్‌కు వెళ్ళాడు. ఇది 1988 అక్టోబర్ నాటిమాట. బీహార్‌లో తమ ప్రదర్శనల అనంతరం ఆ బృందం పంజాబ్‌కు తిరిగి వచ్చింది. కాని రాష్ట్రంలో రైతుల అశాంతిని అధ్యయనం చేయడానికి సోహి అక్కడే వుండిపోయాడు.

జహానాబాద్ జిల్లాలోని ఆజాద్‌భిగా గ్రామంలో అతడికి బీహార్ పోలీసులు 1988 నవంబర్ 15న అరెస్టు చేశారు. కేవలం తలపాగా, గడ్డం వున్నందువల్ల అతడిని 'ఉగ్రవాది' అనే ముద్ర వేశారు. బీహార్ పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఖురేషి ఏకంగా విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి "విదేశీ సంబంధాలు పుష్కలంగా వున్న ఒక కరుడుగట్టిన ఉగ్రవాది సోహిని అరెస్టు చేశాం" అని ప్రకటించేశారు. ఈ విదేశీ సంబంధాల కథకు

బీహార్ పోలీసుల సర్టిఫికేట్

ఒక కారణం వుంది. సోహి రెండేళ్ల పాటు కెనడాలో అన్నగారివద్ద వుండి ఆరునెలల క్రితమే భారత్‌కు తిరిగి వచ్చారు. అతడి అన్నగారు కూడా కెనడాలో ఖలిస్తాన్ వాదాన్ని వ్యతిరేకించే వామపక్ష బృందంలో క్రియాశీల కార్యకర్త. సోహి తిరిగివచ్చి శ్రీ గురుశరణ్‌సింగ్ బృందంలో చేరాడు.

సోహి దగ్గరనుండి పోలీసులు "అభ్యంతరకరమైన సాహిత్యాన్ని" స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అవేమిటంటే ప్రముఖ నక్సలైట్ కవి అవతార్ పాశ్ రచించిన కవితల సంపుటి, భీష్మసహనీ రచించిన "తమస్" నవల! అవతార్ పాశ్‌ను రెండేళ్లక్రితం ఖలిస్తాన్ ఉగ్రవాదులు కాల్చి చంపారు.

సోహిని ప్రశ్నించిన పోలీసులకు తమ కథ కట్టుకథేనని తేలిపోయింది. అయినా వారు అతడిని వదలకుండా అతడిని జాతీయ భద్రతాచట్టం క్రింద చెరలోనే వుంచారు. చెయిల్ నిరాకరించారు. ఈలోగా పంజాబ్ విప్లవ కేంద్రానికి చెందిన అతడి సహచరులు బీహార్‌లో ప్రభుత్వ, పోలీసు అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోయింది. వారు పాట్నా హైకోర్టులో కేసు దాఖలు చేసినా అతడింకా జైలులోనే వున్నాడు. పాట్నాలోని పత్రికలు, జాతీయ దినపత్రికలు యీ కథను వెలుగులోకి తెచ్చినా బీహార్ పోలీసులకు చీమ కుట్టినట్లు లేదు.

సోహిని అరెస్టు చేయగానే ఊరంగాబాద్ జైలుకు తీసుకువెళ్లారు. అక్కడ "ప్రశ్నించారు", తరువాత జహానాబాద్‌కు తీసుకువచ్చి "ప్రశ్నించారు". వివిధ కేంద్రసంస్థల అధికారులు అతడిని ప్రశ్నించి అతడు ఉగ్రవాది కాదని తేల్చినా బీహార్ పోలీసులు ఒప్పుకోలేదు. జహానాబాద్ జిల్లా మేజిస్ట్రేట్, ఐ.ఎ.ఎస్. అధికారిణి కుమారి అమితాపాల్ సానుభూతి చూపగలిగారేకానీ అతడిని విడుదల చేయించలేకపోయారు.

తరువాత సోహిని గయ జైలుకు తరలించారు. ప్రస్తుతం అతడు అక్కడే వున్నాడు. పంజాబ్‌లోని వామపక్ష బృందాలతో ప్రచురితమయ్యే "పర్చమ్" పత్రికకు అతడు వ్రాసిన లేఖలో యీ కథంతా వివరించాడు. తనను అరెస్ట్ చేయడం, తనపై పెట్టిన కేసుల వివరాలు, గత 20 నెలల్లో తను అనుభవించిన చిత్రహింస ఆ లేఖలో అతడు వివరించాడు.

ఇదిలా వుండగా సోహి సహచరులు యీ కథనంతా సుప్రీంకోర్టుకు విన్నవించుకున్నారు. బెయిలుకూడా లేకుండా సోహిని ఇంతకాలం ఎందుకు నిర్బంధంలో వుంచారో సమాధానం యివ్వాలని సుప్రీంకోర్టు బీహార్ పోలీసులను ఆదేశించింది. ఈనెల 23 లోగా వారు సమాధానాన్ని సంపచవలసి వుంది. సోహిపై పెట్టినవన్నీ తప్పుడు కేసులే కనుక సుప్రీంకోర్టు జోక్యంతో అతడు విడుదల కాగలడని అతడి సహచరులు ఆశిస్తున్నారు.

బెంగాల్‌కు బంగ్లాచొరబాటుతాకిడి

కలకత్తా, జూలై 18: పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లాలో పరిస్థితి మరింత క్షీణించింది. బాంగ్లాదేశ్ నుంచి వస్తున్న చొరబాటుదారులు, దురాక్రమణదారుల విషయమై సమీక్షించడానికి ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధికారులు, సరిహద్దు భద్రతాదళ సిబ్బంది ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. సరిహద్దు ప్రాంతాలలో అధికశాతం ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లిపోవడంతో ఆ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు నిరంత

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

ఉత్తరప్రదేశ్ ఉదంతం

హర్యానా ఉదంతం వెనువెంటనే ఉత్తరప్రదేశ్ పాలక జనతాదళ్‌లో సంక్షోభం తలఎత్తి క్షణాలలో సమసిపోయింది. హర్యానా సంక్షోభం మాదిరిగా ఉత్తరప్రదేశ్ పరిణామాలు ఢిల్లీ రాజకీయాలనే సంకటపరిచే స్థితికి చేరుకోలేదు. జనతాదళ్ జాతీయస్థాయి నాయకత్వం ఐకమత్యంతో సకాలంలో సరయిన చర్యలు తీసుకుని యు.పి.రాజకీయ తుఫానును సద్దుమణిగించింది.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ కాఠిన్యతకు కరకు పాలనకు మారుపేరుగా మిగిలిపోతాడనే అభిప్రాయం కలుగుతున్నది. మంగళవారంనాడు తలఎత్తిన సంక్షోభానికి ఆయన పాలనలోని కరకుదనమే తక్షణ కారణమని చూడ అవుతున్నది.

పశ్చిమ ఉత్తరప్రదేశ్ గ్రామాలలో గాలిని కూడా శాసిస్తున్న రైతు నాయకుడు మహేంద్రసింగ్ తికాయత్‌ను అరెస్టుచేయించి, ఆయన అనుయాయులపై లాఠీల విన్యాసం జరిపించినందుకు నిరసనగా ఆ జిల్లాకు చెందిన ఏడైదారు మంది జనతాదళ్ ఎం.ఎల్.ఎ.లు ములాయంసింగ్ పాలనపై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ములాయంను ముఖ్యమంత్రి పదవినుంచి తక్షణమే దించివేయవలసిందని కోరుతూ పార్టీ కేంద్ర నాయకత్వానికి విజ్ఞాపనపత్రాన్ని సమర్పించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. ములాయంప్రభుత్వాన్ని కుప్పకూల్చగల తిరుగులేని ముష్టిఘాతంగా రూపొందిన ఈ తిరుగుబాటును జనతాదళ్ కేంద్ర నాయకత్వం చాకచక్యంతో మొగ్గలోనే త్రుంచివేసింది. ప్రధాని విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్, ఆయన అంతరంగిక శత్రువు చంద్రశేఖర్ కూడా హఠాత్తుగా రంగంలోకి లంఘించి యు.పి. జనతాదళ్‌లో అసమ్మతి మంటలను ఆర్పివేసేయగలిగారని వార్తలు చెబుతున్నాయి. వారి ప్రయత్నాన్ని సవిలీకృతం చేసిన ఘనత పరిశ్రమల మంత్రి అజిత్‌సింగ్‌కే దక్కుతుంది. ఎందుకంటే తిరుగుబాటు ప్రకటించిన ఏడైదారు మంది పశ్చిమ యు.పి. ఎం.ఎల్.ఎ.లలో ఎక్కువ మంది అజిత్‌సింగ్ అనుయాయులే. ఆయన చొరవ తీసుకుని వారికి నచ్చజెప్పి వారిచేత ములాయం నాయకత్వంపట్ల విధేయతను ప్రకటింపజేశారు. దానితో అసమ్మతివర్గం బలం సన్నగిల్లిపోయి సంక్షోభం సమసిపోయింది.

గత నవంబర్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి పదవికోసం అజిత్‌సింగ్, ములాయంసింగ్ పోటీపడ్డారు. అప్పటి నుంచి అజిత్‌సింగ్ వర్గం ఎం.ఎల్.ఎ.లు ఒక ప్రత్యేక కూటమిగానే వుంటున్నారు. ముఖ్యమంత్రి ములాయంసింగ్‌కు గుండెబెదురు కలిగిస్తూనే వున్నారు. ములాయంసింగ్ ప్రాథమికంగా ఉపప్రధాని దేవీలాల్‌కు విధేయుడు. అజిత్‌సింగ్ మేహం సంఘటనల సందర్భంగా దేవీలాల్‌పైన, ఆయన తనయుడు చౌతాలాపైన ధ్వజమెత్తిన సంగతికూడా విదితమే. చౌతాలాను ముఖ్యమంత్రి పదవినుంచి తొలగించాలని అప్పట్లో అజిత్‌సింగ్ మేహం నుంచి బహిరంగప్రకటన కూడా చేయడము, అందుకు దేవీలాల్ లగ్రహించడమూ తెలిసిందే. ఈ నేపథ్యంలో అజిత్‌సింగ్‌వర్గం ములాయంసింగ్ వల్ల మరింత వ్యతిరేకతను వెంచుకుంటూ వచ్చింది. ఇప్పుడు ఈ సంక్షోభ పరిష్కారంలో అజిత్‌సింగ్ ములాయంసింగ్‌కు అనుకూలమయిన వైఖరి తీసుకుని ఆయన పతనాన్ని అడ్డుకోవడం హర్షించవలసిన అంశం. యు.పి. జనతాదళ్‌లో ప్రధాన వైరి వర్గాల మధ్య తాత్కాలికంగానైనా సఖ్యత కుదిరిందని భావించవచ్చు. హర్యానా సంక్షోభం జాతీయస్థాయిలో తీవ్ర ప్రకంపనాలకు దారితీసి జనతాదళ్ కేచులాటల వల్ల నిశిత విమర్శలు బయలుదేరినందున ఆ పార్టీలోని గ్రూపులన్నింటిలోను ఆత్మవిమర్శ బయలుదేరి ఏకతాభావం ఏర్పడడానికి ఒకింత అవకాశం కలిగిందని దాని ఫలితంగానే యు.పి.సంక్షోభం ఇంత ఇరువుగా సమసిపోయిందని భావించవచ్చు.

ఉత్తరప్రదేశ్ రాజకీయాలు జాతీయస్థాయి రాజకీయాల రూపురేఖలను నిర్ణయిస్తూ వుంటాయి. ఢిల్లీ పీఠంపై యు.పి. రాజకీయాల ప్రభావం ఎక్కువగా వుంటుంది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రికి కూడా మిగతా ఏ రాష్ట్రం ముఖ్యమంత్రి కంటే కూడా ఎక్కువగా ఢిల్లీ రాజకీయాలతో ప్రమేయం వుంది. ములాయంసింగ్ యాదవ్ ముఖ్యమంత్రి కిరీటాన్ని ధరించినప్పటి నుంచి జనతాదళ్ కేంద్ర రాజకీయాలలో అర్ధవంతమయిన పాత్రనే పోషిస్తూవున్నారు. తాను ఉపప్రధాని దేవీలాల్ అనుయాయి అయినప్పటికీ ప్రధాని ఉపప్రధాని మధ్య సాగుతున్న ప్రాబల్యపోటీలో ఏ పక్షం వైపు చేరకుండా ఇరువర్గాలకు రాజీ కుదిర్చే కృషిలో గణనీయమయిన పాత్ర వహిస్తూ వచ్చారు. గతంలో దేవీలాల్ రాజీనామా అస్త్రాన్ని సంధించినప్పుడు, సిన్నగాక మొన్న ప్రధాని అలకపాన్పు ఎక్కినప్పుడు కూడా ములాయంసింగ్ యాదవ్ విజ్ఞతతోనే వ్యవహరించారు. సంక్షోభ పరిష్కారానికి తనవంతు కృషిని ప్రశంసాపాత్రంగా నిర్వహించారు. మంగళవారంనాటి మెరుపు సంక్షోభం నుంచి ఆయన బయటపడడానికి ఈ కృషి పరోక్షంగా ఆయనకు తోడ్పడిందనే చెప్పాలి. ములాయంసింగ్ యాదవ్ వ్యవహారసరళి పిడుగుకీ బియ్యానికీ ఒకటే మంత్రం చందంగా గోచరిస్తున్నది. పోలీసు బలగాన్ని ప్రయోగించడంలో ఆయన వెనుక ముందులు ఆలోచించడంలేదని అనిపిస్తున్నది. గతంలో ద్వారకాపీఠాధిపతి అయోధ్య యాత్రను నిరోధించడంలో ములాయంసింగ్ యాదవ్ ప్రదర్శించిన కాఠిన్యత సెక్యులర్ ప్రజాస్వామికశక్తుల ప్రశంసలను పొందింది. ఆయనకు అనూహ్యమయిన ఖ్యాతిని సంపాదించిపెట్టింది. అయితే ఇప్పుడు రైతు నాయకులపై పోలీసు దమనకాండ ములాయంసింగ్ ప్రభుత్వప్రతిష్టను దెబ్బ తీసింది. మహేంద్రసింగ్ తికాయత్, ఆయన రైతు సేన గత ఎన్నికలలో జనతాదళ్‌కు అనుకూలంగా పనిచేశారు. ఆ వర్గాన్ని వ్యతిరేకం చేసుకోవడం ములాయంసింగ్‌కు మేలు చేకూర్చదు. అయితే తికాయత్ తిక్క పనులు, పన్నుల ఎగవేత వుద్యమం ఏ ప్రభుత్వానికయినా చికాకును కలిగిస్తాయి. గాజుపాత్ర వంటి అటువంటి సున్నిత సమస్యలను పోలీసు ముష్కరత్వంతో లాఠీల క్రూర నాట్యం సాయంతో పరిష్కరించబూనడంవల్ల అపకారమే జరుగుతుంది కాని ఉపకారం కలగదు. ఇటువంటి అనుభవాల ద్వారా ములాయంసింగ్ పాఠాలు నేర్చుకోగలిగితే ఆయన ప్రభుత్వానికి నిండు ఆయుర్దాయం లభిస్తుంది. రామజన్మభూమి వివాదంలో ములాయంసింగ్ హైదవ ఛాందసవాదులు, ఆర్.ఎస్.ఎస్, బి.జె.పి. వంటి బలీయమయిన శక్తుల ఆగ్రహానికి గురి అవుతున్నారు. ఈ తరుణంలో ఆయన ఎంతో చాకచక్యంగా పట్టువిడుపులతో సమయస్ఫూర్తితో వ్యవహరించకపోతే ముందుముందు మరిన్ని పదవీగండాలను ఎదుర్కొనవలసి వుంటుంది.

రాజకీయం విప్లవపథంలో

సబ్సిడీ బియ్యం పథకం

మన రాజ్యాంగ ఆక్యమైన సమసమాజ స్థాపనకు దేశంలో మొట్టమొదటిఅమలు చేయవలసింది దారిద్ర్య నిర్మూలన కార్యక్రమమే. గ్రామీణ ప్రాంతాలలోనూ, పట్టణాల మురికి వాడలలోను నివసిస్తున్న వారిలో ఎక్కువ శాతం ప్రజలు పేదవారే. వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి దోహదం చేసే సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేయవలసిన బాధ్యతను రాజ్యాంగమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉంచింది.

పేద ప్రజలకు తినడానికి తిండి, కట్టుకోవడానికి గుడ్డ, ఉండడానికి ఇల్లు వంటి కనీస సౌకర్యాలను కల్పించి, వారి జీవనస్థాయిని పెంచడమే నిజమైన అభివృద్ధిగా భావించిన అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు రెండు రూపాయలకు కిలో బియ్యం, నగం ధరకే చీర, ధోవతి, పక్కా గృహాల నిర్మాణం, వ్యవసాయ కూలీలకూ, విధవ స్త్రీలకు పెన్షన్లు, గర్భిణీ, బాలింత స్త్రీలకు ఆర్థిక సహాయం వంటి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు జరిపారు. దేశంలో మొట్టమొదటి సారిగా సాంఘిక రంగానికి, సామాజిక సేవలకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులను కేటాయించడం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమయింది.

1983 నాటి ఎన్నికలలో గెలుపొంది అధికారంలోకి వచ్చిన దేశం పార్టీ రెండు రూపాయలకు కిలో సబ్సిడీ బియ్యం పథకాన్ని చేబట్టింది. కులం మత తదితర తారతమ్యాలను పాటించకుండా సంవత్సరానికి 6 వేల రూపాయల లోపు ఆదాయం గల కుటుంబాలను ఈ పథకానికి అర్హులుగా నిర్ణయించింది. సబ్సిడీ బియ్యాన్ని పేద కుటుంబాలకు అందించడానికై గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 35,487 చౌక దుకాణాలను ఏర్పాటు చేసింది.

ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం చొప్పున 99 లక్షల 21 వేల 768 కుటుంబాలకు సరఫరా చేయడానికి సంవత్సరానికి 27 లక్షల టన్నుల బియ్యం అవసరం అవుతుంది. అయితే కేంద్ర ప్రభుత్వం అప్పట్లో ఏ సంవత్సరం కూడా 27 లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి కేటాయించలేదు. మొదట్లో సంవత్సరానికి 15 లక్షల టన్నుల బియ్యాన్ని, ఆ తర్వాత సంవత్సరానికి 11.5 లక్షల టన్నుల బియ్యాన్ని కేటాయించింది. 1988-89లో 10 లక్షల టన్నుల బియ్యాన్ని మాత్రమే సరఫరాచేసింది. అందువల్ల ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పడరాని అగచాట్లు పడవలసి వచ్చింది. అయినప్పటికీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అధికధరతో బియ్యం కొని సరఫరా చేయవలసి వచ్చింది. అందువల్ల కుటుంబానికి 25 కిలోల బియ్యం మాత్రం ప్రతినెలా అమలు జరగక పోవడం కూడా జరిగింది.

గత 7 సంవత్సరాల నుంచిప్రతిపక్షంలో ఉండి, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని నిశితంగా విమర్శించిన కాంగ్రెస్ (ఐ) పార్టీ 1989 ఎన్నికల ప్రణాళికలో ఈ పథకం కొనసాగిస్తానని ప్రజలకు వాగ్దానం చేసింది. అయినప్పటికీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ఈ పథకం కుదింపుకూ, అలానిర్వీర్యం చేయడానికీ తీసుకుంటున్న చర్యల వల్ల ఇది ఇక ముందు కొనసాగుతుందన్న నమ్మకం ప్రజలకు కలగడంలేదు. 1990-91లో ఇందుకు 430 కోట్ల రూపాయలు ఖర్చు కానుండగా బడ్జెట్‌లో కేటాయించినది కేవలం 338 కోట్ల రూపాయలు మాత్రమే. అందువల్ల ఈ పథకానికి సంవత్సరానికి అయ్యే ఖర్చును ఏదో విధంగా తగ్గించడానికి పొదుపు మార్గాలను చేపట్టింది. మొట్టమొదటి చర్యగా బోగస్ కార్డుల ఏరివేతను ప్రారంభించింది. ధనవంతులు కూడా ఈ పథకం వల్ల ప్రయోజనం పొందుతున్నందున బోగస్ కార్డుల ఏరివేత కార్యక్రమం చేపట్టినట్లు కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకానికి అర్హులను నిర్ణయించడానికి కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించింది. రెండు ఎద్దులు కానీ రెండు అవులు లేదా గేదెలు కానీ, సైకిలు, ట్రాన్సిస్టరు ఉన్నవారు కానీ, టైలర్లు కానీ ఈ పథకానికి అనర్హులని ప్రకటించింది. నేటి పరిస్థితులలో సైకిలు, ట్రాన్సిస్టరు కొనడానికి ధనవంతులే కాన రక్కలేదు. అవి విలాస వస్తువులు కూడా కావు. సామాన్యుడి నిత్యావసరమే అయ్యాయి, నిజానికి. పట్టణాలలో, పెద్ద పెద్ద గ్రామాలలో సులభవాయిదా పద్ధతుల ద్వారా కూడా వాటిని కొనవచ్చు. 7 సంవత్సరాల నుంచి ఈ పథకంవల్ల ప్రయోజనం పొందినవారు వాటిని కొనగల స్తోమత కలిగి ఉన్నారంటే ఆశ్చర్యపడవలసిన పనిలేదు. సాధారణంగా చిన్న కారు, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు ఎద్దులు, పాడి పశువులను సోష్యస్తుంటారు. గ్రామీణ ప్రాంతాలలోని టైలర్లకు పెద్దగా ఆదాయం ఉండదు.

రెండవ చర్యగా ఈ పథకం క్రింద సరఫరా చేస్తున్న బియ్యం ధరను రు 2 నుంచి 2-50 రూపాయలకు పెంచడానికి కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం నిశ్చయించింది. ఇటీవల జరిగిన సమావేశంలో కలెక్టర్లు బియ్యం ధరను పెంచవలసిందిగా ప్రభుత్వానికి సలహా ఇచ్చినట్లు పౌర సరఫరా శాఖ మంత్రి పేర్కొన్నారు. కిలో బియ్యానికి 50 పైసలు పెంచితే సంవత్సరానికి 125 కోట్ల రూపాయలు ఆదా చేయవచ్చు. కాని, ఇలా బియ్యం ధరను పెంచితే ఈ పథకం మూల ఉద్దేశ్యమే దెబ్బతిని నిరర్థకమై పోతుంది. మూడవ చర్యగా ఈ పథకం కింద పూర్తిగా బియ్యం ఇవ్వడానికి బదులు బియ్యం కోటాను తగ్గించి అందుకు బదులుగా గోధుమలు ఇవ్వడానికి కూడా కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం నిశ్చయించింది. బియ్యం, గోధుమలు 4:1 నిష్పత్తిలో ఇవ్వాలని జిల్లా కలెక్టర్లు సూచించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ప్రజలు తమ ఆహార అలవాట్లను మార్చుకొని పుష్టికరమైన గోధుమలను విరివిగా వాడాలని కూడా ప్రభుత్వం ప్రచారం చేయడం ప్రారంభించింది. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం మొత్తం అరువప్ప కార్డుల వారందరికీ సరిపడా సంవత్సరానికి 25 లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి కేటాయించడానికి అంగీకరించినప్పుడు గోధుమలు ఇవ్వవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందో చిత్రమే! బోగస్ కార్డుల సాకుతో అరువప్ప కార్డుల ఏరివేత, బియ్యం ధరను పెంచడం, బియ్యంతో పాటు గోధుమలు సరఫరా చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టి ఈ పథకాన్ని ఏదో విధంగా రద్దు చేయడానికి కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుంది. ఈ పథకం అమలు వల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం దాదాపు 450 కోట్ల రూపాయలు వృథాగా ఖర్చు పుతుందని ఇటీవల ఢిల్లీలో ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి చేసిన ప్రకటన, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంపై ఆయన మంత్రులు చేస్తున్న పరస్పర విరుద్ధ ప్రకటనలనూ చూస్తే ఈ పథకం యిక ఎంతో కాలం కొనసాగుతుందన్న నమ్మకం కలగదు. లాభార్జనే ధ్యేయంగా పెట్టుకోకుండా, సమాజం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సబ్సిడీ బియ్యం పథకాన్ని కొనసాగించడం భావ్యం. సంక్షేమ కార్యక్రమాలపై పెట్టుతున్న ఖర్చును వృథా ఖర్చుగా భావించడం సమంజసంకాదు.

- పి. రాజరత్నరావు

బక్క పహిల్వాన్ బలం!

పశ్చిమ జర్మనీకి చెందిన మాక్సిమిలియన్ స్కీరర్, మ్యూనిచ్ నివాసి. నెర్లింగర్ అనుకోకుండా ఒక కుస్తీ పోటీ జరిగిన శిబిరంలో కలిసినప్పుడు ఓ విచిత్రం పోటీల్లో జరిగింది.

స్కీరర్ వయసు 26 ఏళ్ళు 48 కిలోల విభాగం కుస్తీ పాల్గొంటాడు. పల్చగా, పొట్టిగా ఉంటాడు. లాస్ ఏంజిల్స్‌లో ఇద్దరూ 1984 వారివారి విభాగాలలో రజిత పతకాలు గెల్చారు.

గత సియోల్ ఒలింపిక్స్‌లో నెర్లింగర్ తిరిగి రజిత పతకం కైవసం చేసుకున్నాడు. 150 కిలోల బరువు కలిగిన నెర్లింగర్‌ను బక్కగా ఉండే స్కీరర్ తన భుజాలపైకి ఎత్తుకుని అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాడు.

వింత గడియారం

గత ఏడాది లండన్‌లో ఓ గడియారం 80 వేల పౌండ్లు (రు. 24 లక్షల 40 వేలు)కు అమ్ముడయింది. ఇంత గొప్ప గడియారమయింది అని బుగ్గలు నొక్కుకోకండి- ఒకటి: 3 వందల 80 ఏళ్ళ క్రితం చేసిన గడియారం యిది. రెండు: దీనిని తయారు చేసినది సుప్రసిద్ధ కాలమానాల నిర్మాణ వేత్త థామస్ టామ్‌పియన్. మూడు: ఈ గడియారం పగటిపూట పైకెక్కి వస్తున్న కాలాన్నీ, రాత్రి వేళల జారిపోతున్న రేయినీ కూడా చూపిస్తుందట.

ఈ గడియారం మిట్ట మధ్యాహ్నం ఉచ్చైశ్రవంలోనూ, నడిరేయి గం 12 లకు మంద్రస్థాయిలోనూ విని పిస్తూంటిట! చిత్రంగా లేదూ!

ఇంతేకాదు, ఇందులో మూనెతో పనిచేసే ఓ ప్రమిదె వుంది. రాత్రిళ్ళు ఆ దీపకాంతిలో గడియారం ముళ్ళు స్థానాన్ని, కాలాన్నీ కూడా గుర్తించ వీలుందట!

(నిన్నటి తరువాయి)

బ్యాంకుల జాతీయకరణ-ఫలితాలెవరివి?

ఈరోజున బ్యాంకింగ్ వ్యవస్థ ఎదిగింది. దాని కార్యక్రమాలు బహుముఖంగా విస్తరిస్తున్నాయి. అయితే ఖాతాదారులకు అందించే సేవలు, సదుపాయాలు మాత్రం క్షీణిస్తున్నాయి. నానాటికి ఖాతాదారులపై నిర్లక్ష్యం ఉదాసీనత పెరుగుతోంది. క్లర్కుల ఉభయకుశలోపరి కబుర్లు, జాతీయ అంతర్జాతీయ కబుర్లు, అకౌంటర్ల బాధ్యతారాహిత్యం, అరగంట అరగంటకు తేనీటిసేవనం, స్నేహితుల (కస్టమర్)తో ముచ్చట్లు-ఇవి ఈరోజున బ్యాంకులో కనుల విందు చేసే సాధారణ దృశ్యాలు. నిజానికి పనిమీద వచ్చి, కాలయాపనం భరించలేని ఖాతాదారుడు ఈ వాతావరణంలో ఏంచేయాలి? మర్యాదమాట తరువాత, కనీస బాధ్యత, సముచిత ప్రవర్తన లేని ఉద్యోగులపై ఖాతాదారుడు ఏ చర్య తీసుకోగలడు? తమ కష్టనష్టాలపై ఫిర్యాదుచేయడానికి ఎంత టైము వెచ్చించగలడు? ఒకవేళ ఫిర్యాదుచేసినా ప్రతిస్పందన అందుకోగలరా? 1977లో రిజర్వుబ్యాంకు ఒక అధ్యయనబృందాన్ని ఏర్పాటుచేసి ఖాతాదారులకు అందించే సేవలకు అధిక ప్రాధాన్యతయిస్తూ 176 సిఫార్సులను బ్యాంకింగ్ వ్యవస్థకు అందించింది. 1988 ఏప్రిల్‌లో పార్లమెంటు అంచనాల సంఘం గోదాలోకి దిగి బ్యాంకుల అధికారులను యిదే అంశంమీద ఘాటుగా విమర్శిస్తూ తన 64వ నివేదికను ప్రచురించింది. అంతే, అంతా చేతులు దులుపుకున్నారు. ఇది జరిగి యింతకాలమైనా, బ్యాంకింగ్ వ్యవస్థను వెన్నెముక అయిన ఖాతాదారులకు అందిచేసేవ సంతృప్తికరంగా అమలు జరగడంలేదనే స్పష్టంగా చెప్పవలసివస్తున్నది.

బ్యాంకు విధుల నిర్వహణ, సమయపాలన వంటి నిష్ఠయాలలో రిజర్వుబ్యాంకువారి అధ్యయనబృందం అందించిన సిఫారసులకు అనుగుణంగా ప్రవేశపెట్టిన నియమాలను బ్యాంకుల ఉద్యోగులు ఖాతరుచేయడం లేదని, పూర్తిగా నిర్లక్ష్యపరుస్తున్నారని పార్లమెంటు అంచనాల సంఘం గగ్గోలుపెట్టింది. కనీస మర్యాద లేకపోతేపోయింది అనవసర జాప్యాలతో కాలాన్ని నష్టపోతే నష్టపడవచ్చు, సర్వీసు చార్జీలు ఘోరంగా పెంచితే పెంచారు, చెక్ కెక్కాలజీలు యిబ్బంది కలిగిస్తే కలిగించనివ్వండి-ఇవన్నీ ఒకయెత్తు అయితే, బ్యాంకులలో జరుగుతున్న దొంగతనాలు, దోపిడీలు, కుంభకోణాలు, ఇవన్నీ ప్రజలకు ముఖ్యంగా ఖాతాదారులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో శ్రీమంతులకే పరిమితమని భావించిన బ్యాంకింగ్ వ్యవస్థ సామాన్యుడిముందుకు వచ్చిందన్న సంతోషం నెమ్మదిగా పారిపోతుకుపోతున్నది. సమీకృత గ్రామీణ అభివృద్ధి కార్యక్రమంలోని పలుపథకాలు నిష్ప్రయోజనంగా తేలిపోతున్నాయి.

ఇక ఉద్యోగుల ప్రస్తావనకువస్తే, ఇక్కడా కుప్పతెప్పలుగా సమస్యలు పేరుకుపోయాయి. కష్టమర్లకు అందించే సేవలలో 'ఎక్రాస్ ది కౌంటర్, బిహైండ్ ది కౌంటర్' ముఖ్యమైనవి. ఎక్రాస్ ది కౌంటర్ సేవలకు బాధ్యులు అవార్డు సిబ్బంది. రెండవదానికి బాధ్యులు ఆఫీసర్లు. ఈ రెండురకాల సేవలను అందించడంలో సేవాతత్పరత అవసరం. అవార్డు సిబ్బంది సహకరించగలిగితేనే ఆఫీసర్లు తమ బాధ్యతలను నెరవేర్చగలరు. కౌంటరు వెనుక సర్వీసుస్థాయి దిగజారిపోతే కౌంటరుమీదుగా ఖాతాదారులకు సమర్థంగా సేవ జరగదు. బాధ్యతలు నిర్వర్తించడం, చేసిన పనికి బాధ్యత స్వీకరించడం అన్నది లోపించినప్పుడు సాధారణంగా ఈ రెండువర్గాలలో పరస్పర నిందలు, ఆరోపణలు ప్రారంభమవుతాయి. ఈ వాతావరణం వ్యవస్థాపరంగా ఒక క్రమశిక్షణారాహిత్యంగా కనిపిస్తున్నది.

వరుస నెం.	బ్యాంక్ పేరు	స్థాపించిన సంవత్సరం	జాతీయంనాటికి బ్రాంచీలు
1)	సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	1911	504
2)	బ్యాంక్ ఆఫ్ ఇండియా	1906	250
3)	పంజాబ్ నేషనల్ బ్యాంక్	1894	544
4)	బ్యాంక్ ఆఫ్ బరోడా	1908	333
5)	యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్	1943	223
6)	కెనరా బ్యాంక్	1906	302
7)	యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	1950	178
8)	దేనా బ్యాంక్	1938	214
9)	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	1919	213
10)	అలహాబాద్ బ్యాంక్	1865	128
11)	సిండికేట్ బ్యాంక్	1925	254
12)	ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్	1936	188
13)	ఇండియన్ బ్యాంక్	1907	190
14)	బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర	1935	140
		మొత్తం బ్రాంచీలు	3761

అవార్డు సిబ్బంది బాధ్యతలను స్వీకరించదు. మేనేజిమెంటుకూడా వారి సంఘబలానికి, ఐక్యతకు ముచ్చటపడి నిస్సహాయతను తలదాల్చి నిస్సహాయులై వ్యవహరిస్తారు. వీరందరి క్రమశిక్షణకు, వ్యక్తిత్వాలకు సంతోషించి మేనేజిమెంటుకూడా మిన్నకుంటుంది. ఇక ప్రభుత్వం దగ్గరికివస్తే-అక్కడ పార్టీ ఒక్కటే కనిపిస్తుంది. పార్టీ ప్రయోజనాలను సమీకరించడంతోనే తలమునకలవుతున్న ప్రభుత్వం పాక్షికప్రయోజనాలను తీర్చుకుంటున్నప్పుడు సామాన్యుడు నోరెత్తగలడా? దానాదీనా ప్రజలకు దొరికింది వాగ్దానం, మిగిలింది ఆశాభంగం.

ఏడాదిలో 52 ఆదివారాలు, ఇతర పుణ్యతిథులు, ఆకస్మిక సెలవులు, ఇవన్నీకాక 15 క్యాజువల్ సెలవులు, ప్రివిలేజ్ లీవు, సిక్‌లీవు, అప్పనల్ లీవు తదితరాలన్నీ శుభ్రంగా మనదేశంలో వున్నాయి. ఈ దేశ ఆర్థిక వ్యవస్థను యిన్ని సెలవులూ కలసి ఉన్నతశిఖరాలకు తీసుకెళ్ళగలవా? వీటిని రద్దుపరచడంకాదు, తగ్గించే సామర్థ్యం, ధైర్యమూ లేకుండాపోయింది మన ప్రభుత్వానికి. ఉద్యోగులయిష్టాయిష్టాలకు అనుగుణంగా బదిలీలు జరగడం ఏ దేశంలోనైనా, ఏరంగంలోనైనా వున్నదా? అవార్డు సిబ్బందిని తమంతట తాముకోరితేనే తప్ప 15 కిలోమీటర్లు దాటి 25 కి.మీ. లేక జిల్లానో లేదా రీజియన్ దాటి ట్రాన్స్‌ఫర్ చేయరాదన్న ఒక కఠోర నియమం వుంది. ఉద్యోగంలో చేరినతర్వాత (పట్టణాలలో) స్థానిక బ్రాంచీలలోనే కాలక్షేపంచేస్తూ, అక్కడే రిటైరయినవారు లేకపోలేదు.

ఇక ఆఫీసర్ల విషయానికివస్తే-చిరికీ అనేక యిబ్బందులు కలిగినాయి. క్రింది ఉద్యోగులతో సంయమనం తప్పనిసరిగా పాటించాలి. మేనేజిమెంట్‌వారి ఆక్షేపణలను భరించాలి. క్రేడ్‌యూనియన్‌లు బలవత్తరమై ఆ మనస్తత్వమే రాజ్యమేలడం గమనించవచ్చు. ఉద్యోగుల క్రమశిక్షణారాహిత్యాన్ని సీరియస్‌గా ఏ చర్యను తీసుకోని, తీసుకోలేని, తీసుకునే పరిస్థితిలేని అధికారులు చాలామంది వున్నారీనాడు. ఈ సమస్యలన్నిటిమధ్యా మేమూ వున్నామంటూ అవినీతి, ఆశ్రితజనపక్షపాతం, బంధుప్రీతి అన్నీ కలసి బ్యాంకింగ్ వ్యవస్థను రుగ్మతల బారిన పడవేస్తున్నాయి.

బ్యాంకింగ్ వ్యవస్థలో సామాజిక ఆక్షేపాలను పరిమితగల ప్రాధాన్యతను మాత్రమే యిస్తూ వాణిజ్య విధులను పెంచితేనే వాతావరణం చక్కబడుతుంది. వాణిజ్య ప్రయోజనాలు, సామాజిక ప్రయోజనాలు రెండూ తమతమ పరిధులలో సమన్వయం చేకూర్చుకుంటే ఆక్షేపాదన పీలవుతుంది. తనను అభ్యుదయశీలిగా, వామపక్ష భావాలుగల నాయకురాలిగా చిత్రించుకొని వలుకుబడి పెంచుకొని, రాజకీయ ప్రతిష్ఠను సుస్థిరపరచుకొని, పార్టీలోని ప్రత్యర్థులమీద దెబ్బకొట్టాలనికి ఇందిరాగాంధీ సాహసించిన 'బ్యాంకుల జాతీయకరణ' సామాన్యుడికి నిజాయితీగా ఉపయోగపడాలి. పార్లమెంటు అంచనాలసంఘం సిఫార్సులనైనా బ్యాంకింగ్ వ్యవస్థ, అమలుపరచవలసివున్నది. అలాగే రిజర్వు బ్యాంకు అధ్యయన బృందం చేసిన 176 సిఫార్సులను అమలుపరచాలి.

శ్రీవాసవ్య

వరుస నెం.	బ్యాంక్ పేరు	స్థాపించిన సంవత్సరం	జాతీయంనాటికి బ్రాంచీలు
1)	సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	1911	504
2)	బ్యాంక్ ఆఫ్ ఇండియా	1906	250
3)	పంజాబ్ నేషనల్ బ్యాంక్	1894	544
4)	బ్యాంక్ ఆఫ్ బరోడా	1908	333
5)	యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్	1943	223
6)	కెనరా బ్యాంక్	1906	302
7)	యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	1950	178
8)	దేనా బ్యాంక్	1938	214
9)	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	1919	213
10)	అలహాబాద్ బ్యాంక్	1865	128
11)	సిండికేట్ బ్యాంక్	1925	254
12)	ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్	1936	188
13)	ఇండియన్ బ్యాంక్	1907	190
14)	బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర	1935	140
		మొత్తం బ్రాంచీలు	3761

ఏటా కోటానుకోట్ల బిడ్డల బలి

దేశంలో ఏటా 1 కోటి 40 లక్షల మంది ముక్కుపచ్చలారని పసిపిల్లలు, పసికందులూ, అంతా ఐదేళ్ల నుండి నెలలూ, ఆలోపు వయసువారే - దారుణంగా మృత్యువాతపడి చనిపోతున్నారు. సాపేక్షంగా ప్రపంచ యుద్ధంలో మడిసినవాళ్లకన్నా, ఈ సంఖ్య అధికమే, ఘోరమే. మన కన్నబిడ్డలు ఇంకా లోకం ఏమిటో చూడనివారు, ఏమీ తె

తుఫాను బాధితుల సహాయార్థం లక్షరూపాయల చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పి. రామారావుకు అందించిన కేంద్ర బొగ్గు గనుల సంస్థ డైరెక్టర్ శ్రీ పి.సి. బిస్వాస్, ఆర్.సి.ఎం.ఎస్. సహాయ కార్యదర్శి శ్రీ ఎస్.కె. మిశ్రా.

ఎ.యు. వైస్‌ఛాన్సలర్ మార్కులకుంభకోణం

విశాఖపట్నం, జూలై 18: (నవ వార్త) : ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కె. వి. రమణ తన కుమారుని పోస్ట్‌క్లాస్‌లో పాస్ చేయించడానికి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరుగురు రీసెర్చి స్కాలర్‌లు ఆరోపించారు. ఆదివారం జరిగిన ఒక విలేఖరుల సమావేశంలో రీసెర్చి స్కాలర్‌లు శ్రీ కె. విజయకుమార్, శ్రీ కె. జాన్, శ్రీ ఎ. పాండురంగారెడ్డి, శ్రీ సత్యన్నారాయణ, శ్రీ శేఖర్, శ్రీ ఎస్.వి. కృష్ణ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కె. వి. రమణపై ఆరోపణలు చేశారు.

6గురు రీసెర్చి స్కాలర్‌ల ఆరోపణ

వైస్‌ఛాన్సలర్ శ్రీ రమణ కుమారుడు శ్రీ కె. ఆర్. శ్రీనివాస్ మెరైన్ ఇంజనీరింగ్‌లో 1987 ఫైనల్ పరీక్ష రాయడం, ఫిబ్రవరి 1988 లో వచ్చిన ఫలితాలలో శ్రీనివాస్ రెండవ శ్రేణిలో ఉత్తీర్ణత కావడం జరిగిందని వారు అన్నారు. ఆ తర్వాత 1988 మార్చి 23 వ తేదీన శ్రీ కె. వి. రమణ వైస్‌ఛాన్సలర్‌గా పదవిలోకి వచ్చిన తర్వాత నియమని బంధనలను కాలదన్ని తన కుమారుడు శ్రీనివాస్‌కు మార్కులు తక్కువ వచ్చిన ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, మెరియడ్ ప్రొడక్షన్ ఇంజనీరింగ్‌లలో రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేయించారని, నియమనిబంధనల మేరకు ఫలితాలు ప్రకటించిన 30 రోజులలో రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేయవలసి ఉందని, అయితే వైస్‌ఛాన్సలర్ కుమారుడు గనుక 3 నెలల తరువాత దరఖాస్తు చేయించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఈ రీసెర్చి స్కాలర్‌లు ఆరోపించారు. వైస్‌ఛాన్సలర్ కొడుకు పోస్ట్‌క్లాస్ రావాలనే దురాలోచన కారణంగా నియమ నిబంధనలకు వంగ నామం పెట్టారని ఆరోపించారు.

శ్రీనివాస్ వ్రాసిన పేపర్లను అప్పటి అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీ శ్రీనివాసమూర్తి స్వయంగా వెళ్లి వాల్యూ చేయించారని వారు తెలిపారు. కాగా 48 మార్కులు వచ్చిన ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో 58 మార్కులు కాగా, ప్రొడక్షన్ ఇంజనీరింగ్‌లో వచ్చిన 40 మార్కులు 63 చేరాయని, ఇంత ప్రయత్నం చేసినా 60 శాతం మార్కులకు చేరని కారణంగా మళ్లీ జూన్‌లో రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేయించి "మిషన్ డిక్లైన్" సబ్జక్టును రీవాల్యూ చేయించడానికి ఎన్నుకున్నారని, నియమనిబంధనలు గాలికి వదిలారని అన్నారు. ఈ సబ్జెక్టులో 50 మార్కులు రాగా, రీ వాల్యుయేషన్‌లో 71 మార్కులుగా చేయించగలిగారని రీసెర్చి స్కాలర్‌లు తెలిపారు.

ఈ వ్యవహారంలో తెరవెనుకనున్న ప్రధాన సూత్రధారి మెరైన్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ సుబ్బారావుకు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పారితోషికంగా లబించిందని వీరు తెలిపారు.

సర్ సి. ఆర్. రెడ్డిలాంటి ఉన్నతవ్యక్తులు యూనివర్శిటీలో ఉన్నత సాంప్రదాయం నెలకొల్పారని, శ్రీ కె. వి. రమణ వంటి వైస్ ఛాన్సలర్ సత్సంప్రదాయానికి సిగ్గులేని అక్రమాలకు పాల్పడ్డారని చెబుతూ, రెండు మార్కుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రులు సహా పదవులు విడిచి రావలసి వచ్చిందని, అలాంటప్పుడు వైస్‌ఛాన్సలర్ శ్రీ కె. వి. రమణ తక్షణం పదవికి రాజీనామా చేయాలని వారు కోరారు.

ఈ వైస్ ఛాన్సలర్ చేస్తున్న అక్రమ నియామకాలపై ఒకప్రక్క విచారణ జరుగుతుండగా, శ్రీకాకుళంలో మరో 6 లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడంపై గవర్నర్ రాక సందర్భంగా నల్ల బ్యాడ్జీల ప్రదర్శన జరపడానికి జిల్లా కలెక్టర్ అనుమతికై వెళ్లగా, విచారణ అయ్యేంతవరకూ శ్రీకాకుళంలో నియామకాలు చేయకుండా నిలుపుచేయాలనికి జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఈ రీసెర్చి స్కాలర్‌లు పేర్కొన్నారు. నియామకాల కుంభకోణంపై జరుగుతున్న విచారణ వివరి నివేదిక నెల రోజులలో ప్రభుత్వానికి అందజేసి నిర్వాటు చేయగలనని కూడా జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని వారు తెలిపారు.



తిరుమలలో శ్రీవారి పుష్పపల్లకీలో శ్రీవారి ఉత్సవవిగ్రహాలను పుష్పాలతో అలంకరించి సోమవారం సాయంత్రం పురవీధులలో ఊరేగించారు. ఈ ఉత్సవంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎం.వి.ఎస్.ప్రసాద్‌సహా వందలాది మంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

తుఫానువ్యయం 'ఆవర్జా చిట్టా'విప్పండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18:

ఇటీవలి తుఫాను తాకిడికి గురైన ప్రాంతాల్లో సహాయ, పునరావాస చర్యలకై ప్రభుత్వం ఇప్పుచేసిన మొత్తం గణాంకవివరాలను ప్రాంతాలవారీగా ప్రకటించాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు డిమాండ్ చేశారు. నేడిక్కడ ఏర్పాటుచేసిన ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ఇటీవలి తుఫానులో 2.50 వేల ఎకరాల్లో వరిధాన్యాలు, 45 వేల ఎకరాల్లో చెరుకు, 22 వేల ఎకరాల్లో అరటితోటలు, 12 వేల ఎకరాల్లో నిమ్మ, 3.25 వేల ఎకరాల్లో మామిడి, 2,200 ఎకరాల్లో సపోటా, 2,200 ఎకరాల్లో తమలపాకు తోటలు, 8 వేల ఎకరాల్లోని కాయగూరలు, 1.3 లక్షల టన్నుల ధాన్యం పూర్తిగా నాశనమయ్యాయని 1 లక్ష 30 వేల ఎకరాల్లో సముద్రపు నీరు చేరిందని 50 వేల ఎకరాల్లో యిసుక మేటలు వేసిందని ప్రభుత్వం ప్రకటించిన వివరాలే తెలుపుతున్నాయని శ్రీ వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

పునరావాస కార్యక్రమాలవల్ల ప్రభుత్వం శ్రద్ధవహించడంలేదని, నష్టపోయిన వారికి పదికేలోల బియ్యం, వెయ్యి రూపాయల నగదు మొత్తాన్ని యిచ్చి చేతులు దులుపుకున్నారని యింతవరకు అర్హతమైన సహాయ పునరావాస చర్యలేవీ చేపట్టలేదని శ్రీ నాయుడు అన్నారు.

మొత్తం నష్టం వేల కోట్లలో ఉండగా సహాయ కార్యక్రమాలకై కనీస సహాయాన్ని కూడా అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వ్యవసాయ పంటకాలం సమీపించినా వారుమళ్ళు సిద్ధంచేసుకోడానికి, ఇసుక మేటలు తొలగించి ఎరువులు జల్లుకోడానికి వ్యవసాయ పనులు ప్రారంభించడానికిగాను కొంతైనా సహాయం అందించడం లేదని ప్రభుత్వం ప్రదర్శిస్తున్న దారుణ నిర్లక్ష్యానికి నిరసనగా రైతులు ఆందోళనకు సిద్ధమవుతున్నారని, యిప్పటికే ఒక నక్సల్ గ్రూపు దివీసీమ బందుకు పిలుపునిచ్చిందని శ్రీ నాయుడు చెప్పారు. వ్యవసాయ రంగానికి వాటిల్లిన నష్టాన్ని పరిశీలించి వ్యవసాయ పంటకాలంలో సహాయకార్యక్రమాలు అమలుచేయడానికి రాష్ట్రంలో ముఖ్యమంత్రిలేరని, కనీసం వ్యవసాయశాఖమంత్రి కూడా అందుబాటులో లేకుండా లండన్ వెళ్ళడం శోచనీయమని శ్రీ నాయుడు విమర్శించారు.

పొలాల్లోని యిసుకమేటలను తొలగించుకోడానికి ఎకరానికి 2000 రూపాయలు యివ్వాలని అలాగే ఎరువుల కొనుగోలుకై ఎకరానికి 500 రూపాయల సహాయం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

రంగుమారిన ధాన్యం కొనుగోలులో విపరీతమైన దాన్యం జరుగుతోందని జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు సహాయ కార్యక్రమాలలో మన బాధ్యత తీరిందనుకుని చేతులు దులుపుకుంటున్నారని, ప్రకటించి తగిన పునరావాస చర్యలు చేపట్టకపోతే ఈ నెల 26, 27 తేదీల్లో ఖమ్మంలో సమావేశం కానున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గం పరిస్థితిని సమీక్షించి రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పూనుకుంటుందని ఆయన హెచ్చరించారు.

వెంకయ్యనాయుడు డిమాండ్

కొందరు మంత్రులు యిప్పటికే తుఫాను తాకిడి ప్రాంతాల్లో పర్యటించలేదని, అప్పారావురం, కనగాల వంటి ప్రాంతాల్లో రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోకుండా, ఒక వైపు న్యాయవిచారణ కొనసాగుతున్నా మరోవైపు అరెస్టులు సాగిస్తున్నారని శ్రీ నాయుడు ఆరోపించారు.

సహకార రుణాలకు సంబంధించి సాగైటీల కాలపరిమితి కుదించడంతో అవి నిర్వ్యాపారంగా తయారయ్యాయని కొత్తగా తాజా రుణాలు యిచ్చే పరిస్థితిలేదని ముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డి తిరిగి రాగానే ఈ విషయంపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె. రోశయ్య ప్రకటించారని అయితే పంటకాలం సమీపించినా యింతవరకూ రుణసౌకర్యంలేక పోవడంతో రైతులు డీలా పడ్డారని శ్రీ రాయుడు వివరించారు.

కోస్తాజిల్లాల్లోగ్రామీణప్రాంతాల్లోనిబంకుల్లో డీజల్ కృత్రిమ కొరత యేర్పడిందని ఈ కారణంగా వ్యవసాయ పనుల్లో ఆటంకం యేర్పడుతోందని ఆయన చెప్పారు.

నెల్లూరుజిల్లాలో 1989 నవంబరు తుఫానులో దెబ్బతిన్న తమలపాకు తోటకు యింతవరకూ నష్టపరిహారం చెల్లించలేదని, అలాగే శ్రీకాకుళం 'ఉద్యానం' ప్రాంతంలో 2,500 ఎకరాల కొబ్బరి తోటకు 'స్లక్ కాటర్ పిల్లర్' అనే వ్యాధి సోకిందని, యిది మిగతాప్రాంతాలకు విస్తరిస్తోందని స్థానికులు ఫిర్యాదు చేశారని ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహించాలని శ్రీ నాయుడు కోరారు.

ఈ నెల 25 తేదీలోపు తుఫానులో నష్టపోయిన చేతి వృత్తులవారిని, రైతులను ఆదుకోడానికి స్పష్టమైన విధానం ప్రకటించి అమలు చేయాలని శ్రీ నాయుడు డిమాండ్ చేశారు.

ఇప్పుడేం చేస్తారు?

రాష్ట్రంలో అధికారమార్పు ఉండబోదని శ్రీ రాజీవ్ ప్రకటించడంపై వ్యాఖ్యానిస్తూ అసమ్మతి ధ్వజం ఎగరేసిన కాంగ్రెస్‌నేతలు యిప్పుడేం చేయనున్నారని శ్రీ నాయుడు ప్రశ్నించారు.

రాష్ట్రంలో ప్రభుత్వమేలేదని, బ్యూరోక్రాట్లు రాష్ట్రాన్ని దోచేస్తున్నారని, తెలంగాణాలో వక్సలైట్లే రాజ్యమేలుతున్నారని, శ్రీ చెన్నా నియంత అని బహిరంగంగా విమర్శలతో బయటకు వచ్చిన రాష్ట్రమంత్రులకు యింతా మంత్రివర్గంలో కొనసాగే నైతిక హక్కులేదని వారి భవిష్యత్ కార్యక్రమమేమిటో నిర్ణయించుకోవాలని శ్రీ నాయుడు సూచించారు.

మంత్రులు శ్రీయుతులు సమరసింహారెడ్డి, రోశయ్య, చెంగారెడ్డిలకు యితర శాఖల వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు ఎవరిచ్చారని, ముఖ్యమంత్రే అదనపు బాధ్యతలను అప్పగిస్తే యే నిబంధనలను అనుసరించారో వెల్లడించాలని శ్రీ నాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితి నెలకొనివుందని, ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త తరహా సంప్రదాయాలు రాజ్యాంగబద్ధంగా లేవని ఆయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో తీవ్రవాదుల సమస్య, మండలాలరద్దు, తుఫాను పునరావాసం, కార్డుల ఏరివేత తదితర అంశాలన్నింటిపై త్వరలో అన్ని పార్టీలతో కూడిన ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి పరిస్థితులను సమీక్షించాలని శ్రీ నాయుడు డిమాండ్ చేశారు.

ఇన్సూరెన్స్‌సిబ్బంది వాకౌట్‌సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 18:

తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వనిర్లక్ష్యవైఖరికి నిరసనగా మంగళవారం రెండు గంటలపాటు వాకౌట్ స్ట్రైక్ నిర్వహించినట్లు అఖిలభారత ఇన్సూరెన్స్ ఉద్యోగులసంఘం నేడొక పత్రికా ప్రకటనలో తెలిపింది.

ఆంధ్రప్రదేశ్‌లోని 64 కేంద్రాల్లో వాకౌట్ జరిగినట్లు ప్రకటన పేర్కొంది. కనీసం ఇన్సూరెన్సు ఉద్యోగులసమస్యలపై చర్చలకైనా ఆహ్వానించకుండా గజెట్‌లో ప్రకటించడంవల్ల ఉద్యోగుల సంఘం ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య భావాలను ఉతంగా గొని అధికారంలోకి వచ్చిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం యిలాంటి అప్రజాస్వామిక నిర్ణయాలను చేయడం దురదృష్టకరమని ప్రకటన అభిప్రాయపడింది.

పెన్షన్లు, పదోన్న విధానం, గృహనిర్మాణాలకై ఋణాలు ఇత్యాది డిమాండ్ల విషయంలో చర్చించడానికి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ముందుకు రావాలని ప్రకటనలో కోరారు. లేకపోతే తమడిమాండ్లు పరిష్కరించేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

నేడు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నేషనల్ ఇన్సూరెన్స్,ఓరియంటల్ ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇన్సూరెన్సు, న్యూఇండియా ఎస్యూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్లకు చెందిన 250మంది ఉద్యోగులు పాల్గొన్నారని సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ సంజీవనారాయణ ప్రకటనలో తెలిపారు.

విశాఖజిల్లా తుఫానుబాధిత ప్రాంతాల్లో పర్యటించిన ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి ప్రజల అఖండ స్వాగతం.

కొత్తగూడెంనోటిఫైడ్ ఏరియాకమిటీ పునరుద్ధరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 18:

కొత్తగూడెం నోటిఫైడ్ ఏరియాకమిటీని సోమవారం నాడు రాష్ట్రప్రభుత్వం పునరుద్ధరించింది. కొత్తగూడెం ఎం.ఎల్.ఎ. శ్రీ వనమ వెంకటేశ్వర్ రావు చైర్మన్‌గా ఈ కమిటీకి నియమితులయ్యారు. వైస్ చైర్మన్‌గా శ్రీ చకా గోవర్ధన్ వ్యవహరిస్తారు. వీరుకాక మరి పదకొండు మందిని సభ్యులుగా నియమించారు.

రాష్ట్రజనతాదళ్ హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 18:

ప్రధాని శ్రీ వి.పి.సింగ్ తన రాజీనామా ఉపసంహరించుకోవడానికి నిర్ణయించుకోవడంపట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనతాదళ్ నేడొక ప్రకటనలో హర్షం వ్యక్తంచేసింది. శ్రీ చౌతాలా పదవీ త్యాగానికి సమ్మతించజేసిన పార్టీ అధ్యక్షుడు శ్రీ బొమ్మై అభినందనీయుడని ప్రకటనలో శ్లాఘించారు.

రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ పి. బాబుల్‌రెడ్డిని జాతీయస్థాయిలో జనతాదళ్ క్రమశిక్షణా సంఘం చైర్మన్‌గా నియమితులు కావడంపట్లకూడా ప్రకటన హర్షం వ్యక్తంచేసింది. ప్రస్తుత విషమ పరిస్థితుల్లో శ్రీ బాబుల్‌రెడ్డికి ముఖ్యమైన పదవీ బాధ్యతలు అప్పగించడంతో ఆయన బాధ్యత పెరిగిందని, ఆయన ఈ బాధ్యతను నిష్పాక్షికంగా సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్రజనతాదళ్ ఆకాంక్షించింది.

సీనియర్ దళ్‌నేతల సలహాననుసరించి పదవిని త్యాగం చేసిన శ్రీ చౌతాలాను జనతాదళ్ అభినందించింది.

RAILWAY RECRUITMENT BOARD
MADRAS - 600 006

Regarding interviews for non-Technical popular categories and scheduled to be held on 20-07-90. change of date.

Interviews scheduled to be held by the Railway Recruitment Borad on 20-07-90 for Non-Technical Popular Categories at the Office of the Railway Recruitment Board at Madras 600 086 and Railway Office at Madurai stands postponed to 28-07-1990.

Candidates called for interviews on 20-07-90 may note the change and attend the interviews on 28-07-199 with the same call letters already issued.

Madras-86 (Sd) S.SIVASWAMY.
Dt.18-07-90. CHAIRMAN.

Andhra Pradesh State Electricity Board

టెండరునోటీసు

క్రమ సంఖ్య	టెండర్లు నోటీసు నంబరు మరియు తేదీ	పనిపేరు	పనిమూలధన విలువ రూ.	డి.డి.ద్వారా చెల్లించవలసిన దరావత్తుసొమ్ము	టెండరుషెడ్యూలు ఖరీదు యీత్రింది వారిపేర్ల చెల్లించాలి	టెండరు షెడ్యూలు జారీచేయుతేదీ	టెండరు అందుకొనే తేదీ	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9
1.	టెండరునోటీసునం.CCK/321/F.33/11KVSS-OR T-SF/126/90తేదీ28-2-90	హైదరాబాద్‌లో ఆర్డోపెడిక్ ఆసుపత్రి సమీపంలోని 33/11 కెవి ఇండోర్ కంట్రోల్ హౌస్ వద్ద ప్రస్తుతంగల మొదటి అంతస్తుపై రెండవ అంతస్తు నిర్మాణం.	2.50 లక్షలు	కోట్‌చేసిన విలువలో 1 1/2%	రు.313.50లను పే ఆఫీసర్/ ఏ.పి.ఎస్.ఇ.బోర్డ్ విద్యుత్‌సౌధ, హైదరాబాద్-49పేర్న	25-7-90 నుండి 31-7-90	6-8-90 నాడు మ.12గం.	దయచేసి వివరమైన టెండరు నోటీసును చూడండి

విద్యుత్ ఆదాచేయండి- మీకు మరింత ఉత్తమంగా సేవలు అందించడానికి మాతో సహకరించండి.

సూపరింటెండింగ్ ఇంజనీరు
(హైడల్ సివిల్ డిజైన్స్)

Lr.No.DM.(GS11)5(4)/1028/90-1

Andhra Pradesh State Electricity Board

టెండరునోటీసు నోటిఫికేషన్‌కు సవరణ నెం.
III/CCL 411/F 2.08/90-458

తేది:11-7-90

ఈ క్రింది పనికి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	టెండర్లు ఆహ్వానిస్తున్న ఆఫీసుపేరు	టెండరునోటీసు నంబరు మరియు తేదీ	పనిపేరు	డిమాండ్‌డ్రాఫ్టు ద్వారాచెల్లించ వలసిన దరావత్తుసొమ్ము	టెండరుషెడ్యూలు ఖరీదుయీత్రింది వారి పేర్న చెల్లించి	టెండరుఅందుకొనే ఆఖరుతేదీ
1	2	3	4	5	6	7
1.	చీఫ్‌ఇంజనీర్ సివిల్, ఏపిఎ CCL411/F.2.08/90-స్ఇబి, విద్యుత్‌సౌధ, హైద రాబాద్ 59తేదీ 31-1-90	ఎటిపిఎస్ స్టేజ్-II, ఇబ్రహీంపట్నంవద్ద క్యాంటీన్ భవనం నిర్మాణం (మిగిలినపనులు)	శాశ్వతదరావత్తుసొమ్ము కల్గివుండనిపక్షంలోపని విలువలో1 1/2%శాశ్వత దరావత్తుసొమ్మువుంటే పనివిలువలో 1%	ప్రతిసెట్టుకు రూ.1045/- లకు -చే ఆఫీసర్, ఏపిఎస్ఇబి, విద్యుత్‌సౌధ, హైదరాబాద్‌వారిపేర్న తీసికొన్న డిమాండ్‌డ్రాఫ్ట్ ద్వారా పోస్టుద్వారా పంపవలసి వుంటే రూ.1075/-	20-8-90నాడు మ.12 గం.ల వరకు పొడిగించబడి అదే రోజు మ. 3 గం.లకు ఎస్ఈ థర్మల్, సివిల్ డిజైన్స్ వారిచే విద్యుత్‌సౌధ హైదరాబాద్ వద్ద త్రింది అంతస్తులోగల ఆయన ఛాంబర్‌లో తెరువబడును.

గమనిక:-
పైన చెప్పిన ఖరీదు చెల్లింపుపై పైపనికి టెండరు స్పెసిఫికేషన్లు జారీచేసే ఆఖరు తేది కూడా 13-8-90నాడు మ.12గం.ల వరకు పొడిగించబడినది. టెండరు సెట్లు యితరులకు మార్చబడవు. పోస్టు ద్వారా పంపిన టెండరు సెట్టు రవాణాలో పోయినప్పటికీ, లేదా ఆలస్యంగా అందినప్పటికీ ఏ.పి.ఎస్.ఇ.బోర్డు బాధ్యతవహించదు. ఇటువంటి స్వభావంగల పనులందు యిదివరలో అనుభవంగల తరగతి-Iమరియు ఆపైన కాంట్రాక్టర్లు మాత్రమే పై పనులకు టెండరువేయుటకు అర్హులు.

విద్యుత్ ఆదాచేయండి- మీకు మరింత ఉత్తమంగా సేవలు అందించడానికి మాతో సహకరించండి.

Lr.No.DM.(GSII)5(4)/1091/90-1

ఛీఫ్ సివిల్ ఇంజనీరు.

నిమ్స్ వైద్యులకు రోగుల సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 18:

నగరంలోని నిజాం వైద్యవిజ్ఞాన సంస్థలో మూత్రపిండాల మార్పిడి వైద్యం చేయించుకొని స్వస్థులయిన 20మంది రోగులు ఆదివారం నాడు "నిమ్స్" డాక్టర్లను సన్మానిస్తూ ఆపరేషన్ తరువాత రోగులనుంచే వార్డుకు ఒక టీ.వి.ని బహూకరించారు. అత్యంత శ్రద్ధతో, రోగులపట్ల ప్రేమతో వైద్యం చేసే డాక్టర్లు శ్రీయుతులు బి.వి.ఆర్. రాంమూర్తి, సూర్యప్రకాశ్‌రావ్, సుబ్రహ్మణ్యం, సూర్యప్రకాశ్‌రెడ్డి తదితరులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్లు రోగులకు ఆరోగ్యం విషయమై మరి కొన్ని సూచనలు చేశారు.

ఏజెంట్లు కావలెను

1991 డిలక్స్ సీరిస్ క్యాలెండర్లు, కీచెయిన్లు, డైరీలకు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్ ParasakthiPictureMart, P.B.No. 191, Sivakasi-626189

డిపార్టమెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

టెండరు నోటీసు

ఈ క్రింద తగిన పనిని చేయుటకై తయారుదారుల నుండి సీలువేసిన ఐటం రేటు టెండర్లు భారతరాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్), టెలికామ్ ఎలక్ట్రికల్ డివిజన్ 11-5-411, రెడ్‌హిల్స్ హైదరాబాద్-4చే 7-8-90నాడు మ.3గం.ల వరకు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు కొనుగోలుచేయుకముందు ఆధారాలు చూపవలెను.

పనిపేరు:
హైదరాబాద్‌లోని నాచారంవద్దగల RLUనకు స్ప్లిట్‌టైపు ఏ.సి.యూనిట్లు సరఫరాచేసి, బిగించి పరీక్షించి, పనిచేయించుట. అంచనాఖరీదు రూ.1,57,000/- దరావత్తుసొమ్ము రూ.3925/- నిబంధనలు మరియు టెండరుఫారములను సెట్టు ఒక్కటికి రూ.104/-లను వగదు గాగాని, ఎం.వో ద్వారాగాని చెల్లించి (తిరిగి యివ్వబడదు) యీ కార్యాలయం నుండి అన్ని పనిరోజులందు సా.4గం.ల వరకు పొందవచ్చును. టెండరుఫారముల అమ్మకం 6-8-90నాడు మ.3గం.లకు నిలిపి వేయబడును.

ఆదిలాబాద్ జిల్లాలో 'అన్న'ల వ్యూహం

ముందుస్వాధీనం, పిదపపంపకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18:

రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణాలోని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో తీవ్రవాదులు రోజురోజుకు బలం పుంజుకుంటున్నారు. ఒక్కప్పుడు కేవలం వరంగల్‌లోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పరిమితమైన తీవ్రవాద ఉద్యమం క్రమంగా కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లాకు విస్తరించి ప్రస్తుతం ఉత్తర తెలంగాణాను, ఆంధ్ర కోస్తాలోని నాలుగు జిల్లాలను కుదిపివేస్తుంది.

ప్రస్తుతం ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలోని వందలాది గ్రామాలలో వందల ఎకరాల భూమిని పీపుల్స్‌వార్ గ్రూప్ తీవ్రవాదులు గత రెండు మాసాలలో భూస్వాములనుండి స్వాధీనం చేసుకొన్నట్లు తెలుస్తోంది.

స్వాధీనం విధానం

తీవ్రవాదుల దళాలు ముందుగా ఒక్కొక్క గ్రామంలోని భూస్వాములు, వారిస్వాధీనంలోనున్న భూమి వివరాలను సేకరిస్తున్నారు. అదే విధంగా ఆయా గ్రామాలలోని భూమిలేని పేద ప్రజల వివరాలనుకూడా సేకరిస్తున్నారు.

ఏ గ్రామంలో అయినప్పటికీ చట్టంలో ప్రమేయం లేకుండా తీవ్రవాదులు భూమి పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వాస్తవానికి ఒక్కొక్కకుటుంబానికి పదెకరాల భూమి ఉండవచ్చని తీవ్రవాదులు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన భూసంస్కరణల చట్టం ప్రకారం భూస్వాములు యాభై ఎకరాల వరకు భూమిని ఉంచుకోవచ్చు.

మన రాష్ట్రంలో దాదాపు గత పదిహేళ్ళుగా భూసంస్కరణలను ప్రభుత్వం అమలుచేస్తున్నది. అని సరియైన ఫలితాలు ఇవ్వక, ప్రజలు అసంతృప్తితో ఉన్న సమయంలో కొందపల్లి సీతారామయ్య వర్గానికి చెందిన పీపుల్స్‌వార్ గ్రూప్ తీవ్రవాదులు నిర్బంధ భూమి పంపిణీ విధానాన్ని అవలంభిస్తున్నారు.

గిరిజన ఎం.ఎల్.ఏ.లకుకూడా గండం

ఆదిలాబాద్ జిల్లాలో కొందరు గిరిజన ప్రజాప్రతినిధులకు సంబంధించిన భూములను కూడా స్వాధీనం చేసుకొంటామని తీవ్రవాదులు హెచ్చరించారు. ఈ సమస్య వివరికి శాసన సభ్యులకు కూడా తప్పడం లేదని తెలుస్తోంది.

ఇద్దరి గిరిజన ఎం.ఎల్.ఏల భూమిని కూడా స్వాధీనం చేసుకుంటామని తీవ్రవాదులు వర్తమానం పంపడంతో వారు బెంబేలెత్తి స్వాధీనం చేయటానికి సమ్మతించారని తెలిసింది. ఇదిలా ఉండగా జిల్లాలోని మారుమూల ప్రాంతమైన తిర్యాని మండలంలో ఒక రిటైర్డు గిరిజన ఉపాధ్యాయుడి భూమిని కూడా తీవ్రవాదులు పేద ప్రజలకు పంపిణీ చేశారు. కనీసం పదెకరాలు, ఇరవై ఎకరాల భూమి ఉన్న పేదల భూమిని కూడా తీవ్రవాదులు స్వాధీనం చేసుకుంటున్నారు.

అయితే తీవ్రవాదుల నిర్బంధ భూమి స్వాధీనం ఉద్యమానికి గ్రామీణ ప్రజల మద్దతు మాత్రం పూర్తిగా లభిస్తోంది. తీవ్రవాదుల పిలుపుమేరకు గ్రామీణులు సామూహికంగా భూ ఆక్రమణ ఉద్యమాలలో పాల్గొంటున్నారు.

రాజధానిలో ఎం.ఎల్.ఏలు

ఉత్తర తెలంగాణా జిల్లాల్లోని శాసన సభ్యుల పరిస్థితి మరో విధంగా ఉంది. ఒకవైపు భూమి కోల్పోయిన భూస్వాములు మరొకవైపు తీవ్రవాదుల ఒత్తిడిని భరించలేని శాసనసభ్యులలో కనీసం ఎనభైశాతం మంది గత మూడుమాసాలుగా హైదరాబాద్‌లోనే మకాం వేశారు. ఈ శాసన సభ్యులు మండల, జిల్లా ప్రజాపరిషత్‌ల సమావేశాలు, ఇతర అధికార కార్యక్రమాలున్నప్పుడు మాత్రమే సొంత నియోజకవర్గాలకు పోతున్నారు.

ప్రభుత్వ విధానం

ఇదిలా ఉండగా తీవ్రవాదుల అణచివేతకు ముఖ్యమంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డి ఒక విమర్శన పథకాన్ని రూపొందించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గత ఏడుసంవత్సరాలుగా తెలుగుదేశం ప్రభుత్వం ఒక విధానం అంటూ లేకుండా వ్యవహరించింది. అయితే డాక్టర్ చెన్నారెడ్డి ఆ విధంగా కాకుండా అధికారంలోకి వచ్చిన వెంటనే తీవ్రవాదులు స్వేచ్ఛగా వ్యవహరించవచ్చని ప్రకటించారు. ఫలితంగా ప్రముఖ గాయకుడు గద్దర్ బహిరంగంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఆయన సభలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారు.

అయితే ప్రభుత్వం తీవ్రవాదులకు స్వేచ్ఛ ఇవ్వడంవల్ల వారు పెద్ద మొత్తంలో విరాళాలు పోగుచేశారు. కొన్నిచోట్ల హత్యలకు, అధికారుల అపహరణకు పాల్పడ్డారని వార్తలు వచ్చాయి. ఫలితంగా తీవ్రవాదులు ప్రజలసానుభూతిని కోల్పోయినట్లు తెలుస్తోంది.

ఇదే సమయంలో ప్రభుత్వం తీవ్రవాదులకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించింది. ఆ తర్వాత ప్రయోగాత్మకంగా నిజామాబాద్ జిల్లా మదనపల్లిలో ఎన్‌కౌంటర్ జరిపించింది. ఆ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా తీవ్రవాదులు తెలంగాణా బంద్‌కు పిలుపునిచ్చారు. బంద్ పాక్షికంగా విజయవంతమైంది.

ఏమైనప్పటికీ తీవ్రవాదులకు ప్రభుత్వానికి మధ్య యుద్ధం ఇప్పుడే ప్రారంభమైందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఉష, షైనీ విల్సన్‌లకు నగదుబహుమతులు

న్యూఢిల్లీ, జూలై 18:

పరుగుల రాణి పి.టి. ఉషకు, షైనీ విల్సన్ బహదూర్ ప్రసాద్‌లకు గురువారం న్యూఢిల్లీలో జరిగే ఒక సభలో ప్రధాని శ్రీ వి.పి. సింగ్ నగదు బహుమతులను అందచేస్తారు. నవంబరు 1989లో ఢిల్లీలో జరిగిన ఎనిమిదవ ఆసియన్ ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెటిక్స్ మీట్‌లో అవార్డులను గెలుచుకొన్న ఈ ముగ్గురితోపాటు మరో 18 మంది క్రీడాకారులకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహక అవార్డులుగా నగదు బహుమతులను ఇస్తున్నట్లు అమెచ్యూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది.

రాజీవ్ పర్యటన మరోరోజు పొడిగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18:

మాజీ ప్రధాని, కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ తమ కోస్తా జిల్లాల పర్యటనను మరో రోజు పొడిగించుకున్నట్లు పి.సి.సి. వర్గాలు తెలియజేశాయి.

ఈనెల 16 నుండి విశాఖజిల్లాలో ప్రారంభమైన శ్రీ రాజీవ్ పర్యటన ఈరోజు కృష్ణాజిల్లాతో ముగించుకొని సాయంత్రానికి హైదరాబాద్ చేరుకోవాల్సి వుంది.

ఇక్కడకు అందిన సమాచారం ప్రకారం రేపు సాయంత్రానికి ఆయన హైదరాబాద్ చేరి, రాత్రి విమానంలో కొత్త ఢిల్లీ వెడతారు.

శ్రీ రాజీవ్ గాంధీ విశాఖ, ఉభయ గోదావరి జిల్లాల పర్యటన విజయవంతమయిందనీ ప్రతిచోట ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారనీ కాంగ్రెస్ వర్గాలు తెలియజేశాయి. తుఫాన్ దెబ్బతిన్న ప్రజలను పరామర్శించడానికి శ్రీ రాజీవ్‌గాంధీ కోస్తా జిల్లాల్లో పర్యటించడం ఇది రెండవసారి.

తుపానుకోస్తాలోకాదు, కాంగ్రెస్‌లో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18:

మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాష్ట్ర పర్యటన తుఫాను నష్టపోయే కార్యక్రమాల పర్యవేక్షణకు కాకుండా పార్టీ సంస్థాగత విషయాల పరిష్కారానికే నిర్దేశించినదని ప్రజలలో కలిగిన భావనకు సమాధానం చెప్పవలసిన బాధ్యత కాంగ్రెస్(ఐ) నాయకులపై ఉన్నదని తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు, శాసన సభలో తెలుగుదేశంపార్టీ ఉపనాయకులు శ్రీ ఎం.రమణారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ ఎం.పెదిరత్తయ్య, శ్రీ ఎన్. రమురాం ప్రభృతులు ఈరోజు ఒక ప్రకటన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి వారి పార్టీ వ్యవహారాలను పక్కకు పెట్టి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడానికి నష్టపోయినవారు తీసుకోలేని పక్షంలో వ్యవసాయరంగానికి వాటిల్లే నష్టానికి రాష్ట్రప్రభుత్వమే బాధ్యతవహించవలసి వుంటుందని హెచ్చరించారు.

కాంగ్రెస్ నాయకులు పదవులకై ప్రాకులాడుతూ ప్రజాసంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వారు అన్నారు.

కోస్తా ఆంధ్రలో ఇటీవల సంభవించిన తుఫానుబాధితులకు సహాయకచర్యలు చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని వారు అన్నారు.

ఒకప్రక్క తుఫానులో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు సహాయపునరావాసకార్యక్రమాలు చేపట్టేబదులు కాంగ్రెస్ నాయకులు పదవులకై ప్రాకులాడుతూ కుమ్ములాడుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవులకై ప్రాకులాడటం తప్ప తుఫాను బాధితులకు సక్రమమైన సహాయం అందించాలనే చిత్తశుద్ధిలేదని వారు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పదవులకై జరుగుతున్న పోరాటంవల్ల రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడ్డాయని, సోమవారంనాడు తుఫాను ప్రాంతాల సందర్శనకు రాష్ట్రానికి వచ్చిన శ్రీ రాజీవ్‌గాంధీకి పదవులు పొందడానికి అసమ్మతివర్గం కాంగ్రెస్ నాయకులతో చర్చిస్తూ తుఫాను సహాయకార్యక్రమాల గురించి పట్టించుకున్నవాడుడే లేడని వారు అన్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అమెరికాలో వుంటే ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి ప్రకటనలు తప్పితే, తుఫాను బాధితుల సంక్షేమానికి తీసుకోవలసిన చర్యలపట్ల కాంగ్రెస్‌వారికి విమాత్రం ఆసక్తిలేదని వారు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్రప్రభుత్వం ఇదివరకు ఎన్నడు అందించనంత మొత్తంలో సహాయం అందించినప్పటికీ వివిధ సంస్థలు, వ్యక్తులు తుఫాను హాండీల్‌ద్వారా వసూలైన వివరాలు సందిగ్ధాలుగా ఉన్నప్పటికీ సహాయకార్యక్రమాలకు రాష్ట్రప్రభుత్వం వెచ్చించిన వ్యయంమాత్రం స్వల్పమనీ,

చేతివృత్తులవారు, బడుగువర్గాలప్రజలు అతిదుర్భరజీవనం గడుపుతున్నారని వారు ఈ ప్రకటనలో అన్నారు.

ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం తుఫాను సహాయకార్యక్రమాలకై 24 కోట్ల రూపాయలు వెచ్చించగా, దీనితో 20 కోట్ల రూపాయలు విద్యుత్‌లైన్ల పునరుద్ధరణకు వెచ్చించగా, కేవలం 4 కోట్ల రూపాయలు మాత్రమే తుఫాను బాధితులకు సహాయం అందించారని, ప్రభుత్వం ప్రకటించిన సహాయం అందక కోస్తా జిల్లాలలో చిన్న, సన్నకారురైతులు, మత్స్యకారులు,

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాం పరపరా చేయకపోవడంతో వేలాది ఎకరాలలో పంట పండించడానికి అవకాశం లేకుండా పోయిందని, వ్యవసాయపంటలకు 503 కోట్ల రూపాయల నష్టం వాటిల్లగా, ప్రభుత్వం అందించిన సహాయం సముద్రంలో పిటిపుక్కలాగ ఉన్నదని వారు అన్నారు.

మూడవ రేసులో విజయ్‌కుమార్ విజయం

హైదరాబాద్, జూలై 18:

స్థానిక హుస్సేన్‌సాగర్‌లో జరుగుతున్న ఓ.టి. డింగి జాతీయ రెగెట్టా ఛాంపియన్‌షిప్ ఫోర్‌స్క్వేర్ విభాగం మూడవ రేసులో హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ యూత్ హోస్టల్‌కు చెందిన అనురుధ్ విజయకుమార్ విజయం సాధించారు. లేజర్‌స్టార్ ఇన్‌లాండ్ వాటర్ ఛాంపియన్‌షిప్ పోటీ మూడవ రేసులో బొంబాయి సేవల్ సైలింగ్ క్లబ్‌కు చెందిన తెల్లీరావ, ఇన్‌లాండ్ వాటర్ ఛాంపియన్ షిప్ 2, నడి విజన్ మూడవ రేసులో పూనేలోని సి.ఇ.ఎస్.ఇ.కి చెందిన రాహుల్ రస్తోగి విజయం సాధించారు.

14 సంవత్సరాలలోపు బాల, బాలికల ఆప్టిమిస్ట్ క్లాస్ మొదటిరేసులో సికింద్రాబాదు సైలింగ్ క్లబ్‌కు చెందిన ఎస్. బూరుగు, ఎంటర్‌ప్రైస్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీల రెండవ రేసులో పూనే డి.ఇ.ఎ.ఎస్.ఇ. కి చెందిన తెంపరాజ్, అనిల్ పూరీల జంట విజయం సాధించారు.

ఎంటర్ ప్రైస్ ఛాంపియన్‌షిప్ పోటీల రెండవ రేసులో ఇ.ఎం.ఇ.ఎస్.ఎ.కు చెందిన ఎస్. రాజారామ్, ఇ. అమర్‌నాథ్‌ల జంటకు రెండవ స్థానం, విశాఖపట్టణం నేవల్ సైలింగ్ క్లబ్‌కు చెందిన ఆర్.పి. నిగమ్, ఆర్. ఎస్. మల్లన్‌ల జంటకు మూడవస్థానం లభించాయి.

ఎర్రచందనం దొంగరవాణా కథాకమామీషూ

బాంబుబాధితులకు 'చందన'లేపనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 18:

మనదేశంలో లభించే కొన్ని ప్రకృతి సహజమైన సంపదలకు విదేశాల్లో మంచి గిరాకీ ఉంది. వాటిలో 'ఎర్రచందనం' ప్రముఖమైంది. ఇది దొంగరవాణా జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇంతకాలం కేవలం వాడ్యవరికరాలు తయారుచేయడానికే పాశ్చాత్య దేశాల వారు దీనిని కొనుగోలు చేస్తున్నారని అనుకుంటూ వచ్చారు. గిటార్‌వంటి వాయిద్యాలు తయారుచేయడానికి జపాన్ దీనిని అధికంగా కొనుగోలు చేస్తోంది. ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నప్పటికీ ప్రభుత్వం దీని దొంగరవాణాను అపలేక పోతోంది.

అయితే ఈ దొంగరవాణాకు జపాన్ వైద్యపరిశోధనా పరంగా ఉన్న డిమాండ్ ప్రధానకారణమని ఈ ప్రతినిధి జరిపిన పరిశోధనలో వెల్లడైంది. రేడియో అణు ధార్మిక శక్తికి ఎర్రచందనం విరుగుడుగా పనిచేస్తోందని తెలుస్తోంది. ఎర్రచందనానికి విశిష్టగుణాలున్నాయని ఐ.ఐ.సి.టి. (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) డైరెక్టర్ శ్రీ రామారావు అంగీకరించారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్‌పై 1945వ సంవత్సరంలో అమెరికా అణుబాంబు ప్రయోగించిన విషయం ప్రజలకు గుర్తుండేఉంటుంది. అణు ధార్మిక శక్తి వెలువడటంవల్ల సంభవించే విపరీతపరిణామాలు, చర్మరోగాలు, కాన్సర్‌వంటి భయంకరమైన రోగాలను జపాన్ ఈ యుద్ధంవల్ల చవిచూసింది. సహజంగా శాస్త్ర, సాంకేతిక రంగాల పరిశోధనలో అమిత ఆసక్తికల జపానీయులు ఈ రోగాలపై పోరు సల్పుతూ పరిశోధనలు ప్రారంభించారు. ఎర్రచందనం నుండి తయారయ్యే రసాయనిక పదార్థమొకటి వీటన్నిటికీ విరుగుడుగా పనిచేస్తుందని వారు జరిపిన పరిశోధనలలో వెల్లడైనట్లు తెలియవచ్చింది.

ఎర్రచందనం దొంగతనంగా రవాణా చేస్తున్నవారికి తత్సంబంధమైన వివరాలేవి తెలియవు. అయితే పరిశోధనకు సంబంధించిన పూర్తివివరాలు ఇంకా తెలియవలసి ఉంది. ఎర్రచందనంలోని కీలక రసాయన పదార్థాల తయారీకిసంబంధించిన వివరాలను అత్యంతగోప్యంగా ఉంచుతున్నారు.

ఎర్రచందనం నుండి రేడియేషన్‌కు విరుగుడుగా పనిచేయగల ఔషధం తయారుచేయవచ్చునన్న విషయం మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు తెలిసి ఉండదని పలువురు భావిస్తున్నారు. ఆ ఔషధాన్ని మనమే తయారుచేస్తే కోట్లాది రూపాయలు ఆర్జించగలుగుతాం. అంతే కాక దానిఎగుమతివల్ల మరెన్నో రెట్లు విదేశీద్రవ్యం పొందగలుగుతాం. ప్రభుత్వ ప్రమత్తత వల్ల మనం అవిధంగా విదేశీ ద్రవ్యం ఆర్జించే అవకాశం కోల్పోయాం.

ఇక జపాన్ ప్రభుత్వానికి ఈ పరిశోధనలకు సంబంధించిన విషయం తెలుసా, తెలియదా అన్నది వెల్లడికాలేదు. జపాన్ ప్రభుత్వమే దీనిని దొంగచాటుగా, చౌకగా కొనుగోలు చేయిస్తోందని భావించడానికి అవకాశాలు వున్నాయి. అదే వాస్తవమయితే దొంగరవాణాలో అధికారుల పాలెంత, రాజకీయనాయకుల పాలెంత అన్న విషయం వెల్లడికావలసి ఉంది.

మనరాష్ట్రంలోని ఎర్రచందనం కడప జిల్లా రాజంపేట వద్ద విరివిగా లభ్యమవుతోంది. దీనిని దొంగచాటుగా మద్రాసు పంపి అక్కడనుండి సముద్రమార్గాన జపాన్ తరలిస్తున్నారు. పలువురాష్ట్ర ఫారెస్ట్ అధికారులు, కస్టమ్స్ అధికారులు జాగ్రత్త వహిస్తేతప్ప ప్రభుత్వానికి చట్టబద్ధంగా లభించే ఆదాయాన్ని పొందడం కష్టమవుతుంది.

పరిశోధనల నిమిత్తం కాని, వాయిద్య పరికరాల నిమిత్తంకాని దీనిని ప్రభుత్వమే పంపితే తదనుగుణమైన లాభం పొందగలుగుతాము. ఎర్రచందనం గుణగణాలపై మనదేశంలో జరిగిన పరిశోధనలు అతిస్వల్పమేనని భావించవచ్చు. అందువల్లనే పరిశోధనా సంబంధమైన సాహిత్యం కూడా తక్కువగానే లభిస్తోందని శ్రీ రామారావు చెప్పారు.

తమిళనాడులో 'టైగర్'నీడ

న్యూఢిల్లీ, జూలై 18:

శ్రీలంకనుండి తమిళకాందిశీకులు తమిళనాడులోకి రావడం కొనసాగుతుండటం పట్ల, ఎల్.టి.టి.ఇ. తీవ్రవాదుల ద్వారా ఆయుధాలు తమిళనాడులోకి సరఫరా కావడం పట్ల బి.జె.పి. ఆందోళన వెలిబుచ్చింది.

ఇక్కడకు వచ్చిన శ్రీలంక పార్లమెంటరీ ప్రతినిధి వర్గంతో గంటసేపు జరిపిన చర్చలో తమిళకాందిశీకులను కలుసుకొని వారి రాకకు కారణాలు తెలుసుకోవలసిందిగా బి.జె. పి. నాయకులు శ్రీ లంక ఎం.పి. లను కోరారు. శ్రీలంకలోని తమిళులు పూర్తిగా ప్రభుత్వమును నమ్మడమ్లేదన్నారని శ్రీలంక పార్లమెంటు స్పీకరు చెప్పినప్పుడు శ్రీ అతల్ బిహారీవాజ్‌పేయి సైవిధంగా కోరారు. శ్రీలంక కాందిశీకులరాక, ఆయుధాల అక్రమరవాణా పట్ల భారత పార్లమెంటు, ప్రజలు ఆందోళన వెలిబుచ్చారని, దక్షిణ భారత్‌లో ఈ పరిణామాలు శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తున్నాయని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

దక్షిణభారతంలో వున్న తమిళశరణార్థులను కలుసుకోవడానికి కూడా ఒక బృందాన్ని పంపాలన్న బి.జె.పి. సూచనను సూత్రప్రాయంగా శ్రీలంక పార్లమెంటు స్పీకరు శ్రీ ఎం. హెచ్. మహమూద్ అంగీకరించారు. ఒకభారతీయ పార్లమెంటరీ బృందం శ్రీలంక సందర్శించి తాజా పరిణామాలు తెలుసుకోవాలన్నారు. తాము ఏమీ మరుగుపరచలేదని స్పష్టంచేశారు.

రెండుదేశాలమధ్య చిరకాలంగా వుంటూ వచ్చిన బంధాలనుగుర్తుచేస్తూ శ్రీ వాజ్‌పేయి భారత్‌కు శరణార్థుల ప్రవాహం, ఆయుధాల చేరవేతనిలచిపోవాలని ఆవేదనగా శ్రీ లంక పామినివ్వాలని కోరారు. ఇతరదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో కల్పించుకోరాదన్నదే భారత్ విధానమని, పొరుగుదేశాలతో శాంతి, స్నేహం భారత్ లక్ష్యమని వివరించారు.

అన్నా డి.ఎం.కె. నుండి ఉగంచంద్ బహిష్కరణ

మద్రాసు, జూలై 18:

అఖిలభారత అన్నా డి.ఎం.కె. ప్రధాన కార్యదర్శి కుమారి జయలలిత, పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి ఎమ్మెల్యే శ్రీ ఎన్.డి.ఉగంచంద్‌ను బహిష్కరించారు. ఈయన బహిష్కృతుడైన మూడవ ఎమ్మెల్యే.

150మంది తమిళ తీవ్రవాదులవధ

కొలంబో, జూలై 18:

శ్రీలంక ఈశాన్యప్రాంతంలో భద్రతాదళాలు జరిపిన దాడులలో 150 మంది తమిళతీవ్రవాదులు, ముగ్గురు సైనికులు చనిపోయారు.

ముల్లైతీవుజిల్లా ఉత్తరప్రాంతంలోని మంకుళం ప్రాంతంలో భద్రతాదళాలు జరిపిన దాడిలో 95 మంది తమిళతీవ్రవాదులు, ముగ్గురు సైనికులు చనిపోయారు. 14 మంది సైనికులు గాయపడ్డారు.

తూర్పు బట్టికలోవా జిల్లాలోని మందూరు లాగూన్‌ను రెండు పడవలలో దాటేందుకు 50 మంది తమిళతీవ్రవాదులు ప్రయత్నిస్తుండగా హెలికాప్టర్ గన్‌షిప్స్ వెళ్లి కాల్పులు జరిపాయి. 50 మంది తీవ్రవాదులు చనిపోవడమే గాకుండా రెండు పడవలు ధ్వంసమయ్యాయి.

ప్రణాళికాసంఘసమావేశంనేడే

న్యూఢిల్లీ, జూలై 18:

ప్రధాని శ్రీ వి.పి. సింగ్ అధ్యక్షతన ప్రణాళికాసంఘం సమావేశం గురువారం ఇక్కడ ప్రారంభంకానున్నది. ఇందులో రాష్ట్రాలకు కేంద్రం అందించే విషయమై గాడ్గిల్ రూపొందించిన విధానంపై చర్చిస్తారని తెలుస్తున్నది.

వాస్తవంగా జూలై 16న జరగవలసిన సమావేశం రాజకీయ సంక్షోభం మూలంగా గురువారం నాటికి వాయిదాపడినది. ఆగస్టు-తన బెంగుళూరులో జరగాల్సిఉన్న జాతీయ అభివృద్ధి సంస్థ (ఎన్.డి.సి.) సమావేశంలో చర్చించాల్సిన విషయాలు ఇందులో నిర్ణయిస్తారు. రాష్ట్రాలకు కేంద్రం అందించే సహాయం విషయమే ఎన్.డి.సి. సమావేశంలో చర్చనీయాంశం.

గత నెలలో ఎనిమిదవ పంచవర్షప్రణాళిక విధానాన్ని ఆమోదించడానికి జరిగిన ఎన్.డి.సి. సమావేశంలో చాలామంది ముఖ్యమంత్రులు, రాష్ట్రాలకు అందించే సహాయంపై సమీక్షించాలని, ప్రస్తుతమున్న విధానం రాష్ట్రాలకు కావలసిన అవసరాలను సమకూర్చడంలో విఫలమయిందని అందుకే ఈ విషయాన్ని గురించి విశాలంకషంగా చెర్చించి సమగ్రమైన విధానాన్ని రూపొందించాలని కోరారు.

కేంద్రం అందించే సహాయం 60శాతం జనాభాపై ఆధారపడి, 20 శాతం వార్షిక పన్నుటు ఆదాయం జాతీయస్థాయికంటే తక్కువగా ఉన్న రాష్ట్రాలకు, 10 శాతం సమ్ముల సేకరణపై ఆధారపడి, ఇంకావదిశాతం ప్రత్యేక సమస్యలపై ఆధారపడి పంపిణీచేస్తారు.

వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేకంగా కేంద్ర సహాయాన్ని అందజేస్తారు. ఇందులో ముఖ్యంగా కొండప్రాంతాలు, గిరిజనుల కోసం ఉద్దేశించబడిన ఈశాన్యసమితి కార్యక్రమాల కోసం కేటాయిస్తారు.

ఏడవ ప్రణాళికలో రాష్ట్రాలు కేటాయించినవి 80,698కోట్ల రూపాయలు కాగా, గాడ్గిల్ విధానం ప్రకారం కేంద్ర సహాయంగా అందినవి 23,627 కోట్లు. అందుకని ఈ విధానంలో మార్పులు రావాలని, ఇంత తక్కువ మొత్తంలో కేంద్రసహాయంరాష్ట్రాల అభివృద్ధికి తోడ్పడదని అనేకరాష్ట్రాలు అభిప్రాయపడుతున్నాయి. కానీ దీనిని పూర్తిగా మార్చే పద్ధతికాకుండా, కొన్ని చిన్నచిన్న నర్దుబాట్లతో ఈ విధానాన్నే కొనసాగించాలని ప్రణాళికాసంఘం భావిస్తున్నది.

ప్రణాళికాసంఘానికి ప్రస్తుతం డిప్యూటీచైర్మన్‌గా ఉన్న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతే, ప్రణాళికా సంఘం పూర్తికాలం సభ్యులతో చర్చలు జరుపుతున్నారు. సభ్యులు తమ అభిప్రాయాలను శ్రీ దండావతేకు తెలియజేసి పరస్పర చర్చలుజరిపారు.

ఈ విషయం సమగ్రమైన నివేదికను తయారుచేసి బెంగుళూరు సమావేశంలో కంటె ముందే అందరి ముఖ్యమంత్రులకు అందించాలని శ్రీ దండావతే కోరారు.

బెంగుళూరులో జరిగే ఎన్.డి.సి. సమావేశంలో వేరే విషయాన్ని గురించి చర్చించారని అధికార వర్గాల ద్వారా తెలిసింది. గతసమావేశంలో ముఖ్యమంత్రులకు ఇచ్చిన హామీమేరకు సమావేశం పూర్తికాలం గాడ్గిల్ ఫార్ములాపైననే చర్చిస్తారని తెలిసింది.

ఈ చర్చలు ఎనిమిదవప్రణాళికకు ఆర్థిక అంచనాల రూపకల్పనకు ఉపకరిస్తాయి.

నాచారంలో కాళీపూజలు

నాచారం, జూలై 18:

నాచారంలో, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు కుటీరం ప్రక్కన ప్రధాన రహదారిమీదున్న మహాకాళీఆలయంలో 15వ తేదీన వైభవోపేతంగా పూజలు నిర్వహించారు.

ఈ పూజా ఉత్సవకార్యక్రమాలలో వందలాది మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి భక్తిగీతాలు పాడుతూ పూజలు నిర్వహించారు. కొందరు యువకులు అత్యంత ఉత్సాహంతో, చిన్న చిన్న ప్రభలు, గోపురాలవంటివికట్టి ఊరేగిస్తూ ఆలయానికివచ్చారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, పచ్చతోరణాలతో దేదీప్యమానంగా ఆలయాన్ని అలంకరించటం జరిగింది. నాచారం చుట్టుప్రక్కల కాలనీల నుండి దాదాపు 2 వేల మందికిపైగా భక్తులురావటం కనిపించింది.

వచ్చే సంవత్సరం నాటికి 3 లక్షల రూపాయల వ్యయంతో ఆలయాన్ని పునర్నిర్మిస్తామనీ ఇప్పటికే అమ్మవారి ఆలయంలో గర్భగుడిలోని మండపంలో పాలరాతిని పరిపించటం జరిగిందనీ, చెప్పారు. ఆలయ ప్రాంగణంలో శివాలయం, నవగ్రహప్రతిష్ఠాపన ముఖద్వారం ఏర్పాటుచేయటం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రామచంద్రమూర్తి వివరించారు. భక్తులు శాంతియుతంగా పూజలు జరుపుకొన్నారనీ ఆయన చెప్పారు.

ఈ ప్రాంతంలోని ప్రముఖ నాయకులు, వ్యాపారులు, మున్సిపల్ కౌన్సిలర్లు అంతా ఆలయానికి విచ్చేశారు.

అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షురాలా, చింతల్‌బస్తీ ప్రాంతాలలో అమ్మవారికి పూజలు, బోనాలు సమర్పిస్తూ ఆయా ప్రాంతాలలో వందలకొద్ది భక్తులు మొక్కులు చెల్లించటం జరిగింది. (కం)

పంజాబ్‌లో 17 మంది మృతి

చండీగఢ్, జూలై 18:

పంజాబ్‌లో గత రాత్రిమంచి పల్లురుగు భద్రతాదళ సిబ్బందితోసహా 17 మంది మరణించారు.

చనిపోయినవారిలో పలుగురు తీవ్రవాదులు కూడా వున్నారు. తీవ్రవాదులు రు.16 లక్షలకుపైగా లూటీ చేశారు. ఇద్దరు తీవ్రవాదులు పోలీసు కస్టడీ నుండి తప్పించుకపోయారు.

లూధియానా జిల్లాలోని జాగ్రాన్ ప్రాంతంవద్ద న్యూస్‌పేపర్ బండిల్స్‌ను తీసుకువెళుతున్న ఒక ట్రక్కు పై ఉగ్రవాదులు దాడి చేసి ట్రక్కు డ్రైవరు, కండక్టర్‌తోసహా అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు పంజాబ్ సాయుధదళ సిబ్బందిని కాల్చిచంపారు.

హోషియార్‌పూర్ జిల్లాలోని సుచోవాల్ గ్రామంవద్ద ఒక ఉగ్రవాదులముఠా తారా సింగ్ అనే వ్యక్తిని అతని ఇంటిమంచి ఎత్తుకుపోయి కాల్చిచంపారు.

సభలు సమావేశాలు

రవీంద్ర భారతి

సాయంత్రం 6గం. ముస్లిం ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన మహిళా విభాగం ముషాయిరా.

రాజీవ్‌కేకాదు, ఆదేవుడికికూడా..!

(1వ పేజీ తరువాయి)

మనకు మంచీ తెలియదు, చెడ్డాతెలియదు. అంటే అర్థం ఆయన ఏ మీదే యడనేది . అంటే అక్కడ 'ఇంటరాక్షన్' వుంటుంది.కనుక ఆయన్ని ఎట్లా మార్చుతాం? దీన్నే ఇంకోవిధంగా చెప్పాలంటే చెన్నారెడ్డి ప్రవృత్తినీ, పనితీరునీ, ఆయన లోని కొన్ని వాసనలు (వ్యసనాలు) గాని రాజీవ్‌గాంధీకి కాదు గదా, మార్చటం అదేవుడితరం కూడకాదు. ఇంకా లోపలికి వెళ్తే వ్యక్తిగతవి

సినిమా సినిమా సినిమా

ఈనెలలోనే "ఇంద్రజిత్"

యంగ్‌స్టార్ బోసుబాబు హీరోగా గిరిబాబు దర్శకత్వంలో జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్ అందిస్తున్న భారీ సినిమా స్కోప్ చిత్రం "ఇంద్రజిత్" షూటింగ్, డబ్బింగ్, రీరికార్డింగ్ అన్నీ పూర్తయ్యాయి. జూలై 16వ తేదీతో మిక్సింగ్ కార్యక్రమంగూడా పూర్తిచేసుకుంది.

జూలై నెలాఖరున ఈ చిత్రాన్ని

'ఇంద్రజిత్'లో బోసుబాబు

విడుదలచేసే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్ర నిర్వాహకులు వై.రఘుబాబు చెప్పారు.

ఈ చిత్రంలో మొత్తం ఐదు పాటలు, నాలుగు ఫైట్లు వున్నాయి. పాటల్లో ఎంత రఫ్‌గా హుషారుగా, ఫైట్స్ లో ఎక్కడా డూప్ లేకుండా ఎంతో రిస్క్ చేసి శభాష్ అనిపించుకున్నాడు యంగ్‌స్టార్ బోసుబాబు. కాబాయ్ శకంలో గిరిబాబు స్థాయిలో తయారైన ఈ చిత్రంలో బోసుబాబు ఊహించిన స్థాయికన్నా బాగా కనిపించాడు, నటించాడు. ఈచిత్రంతో మరో యంగ్‌హీరో పరిశ్రమకు దొరికినట్లే.

జయలత నాయిక కాగా, నారాయణరావు, రాజేష్, హరిబాబు, చలపతిరావు, గెరిల్లా, డిస్కోశాంతి, ప్రదీప్‌శక్తి, కోట, జీవా, బ్రహ్మానందం, షూడ్జా, తులసీరాం, వెంకటేశ్వర్లు, జయభాస్కర్, మాజిక్ ఇరాజీ, లోహిత, చంద్రిక, ఒక అతిథి పాత్రలో తులసీ నటించారు.

కొంపెల్ల విశ్వం, మయూరి, జొన్నవిత్తుల, వెన్నలకంటి, రాజ్‌కోటి, కదీర్‌లాల్, కొండా రాంమోహనరావు, రంగారావు, రాజు, శీను, వేణు, టి. జనార్దనరెడ్డి, సత్యం, ప్రభాకర్, సాంకేతిక శాఖలు నిర్వహించే ఈ చిత్రానికి నిర్వహణ: వై. రఘుబాబు, నిర్మాత : వై. శ్రీదేవి, స్క్రిప్ట్ సే, దర్శకత్వం: గిరిబాబు.

శ్రావణమాసం కానుక "శ్రావణ పౌర్ణమి"

శ్రీ చైతన్య ఆర్ట్స్ ప్రొడక్షన్స్ అందిస్తున్న భక్తిపూర్వక తొలి సమర్పణకు "స్వామి గురువాయూరప్ప" అన్న పేరు ప్రకటించబడింది. ఈచిత్రంలోని కథాంశాన్నిబట్టి మహిళా ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెలుగు ప్రేక్షకులకు వస్తున్న శ్రావణమాస కానుకగా ఈ చిత్రానికి "శ్రావణ పౌర్ణమి" అని పేరు మార్చినట్లు ఈ చిత్ర నిర్మాతల్లో ఒకరైన పాలడుగు వెంకట్రావు తెలియజేశారు.

దాదాపు రెండు దశాబ్దాల క్రితం గురువాయూర్‌లోని కేశవన్ అనే పేరుగల ఏనుగు చూపిన నిబద్ధతకు, మహిమలకు అనురూప చిత్ర కల్పన ఈ చిత్రం. నైశాలి దర్శకుడు భరతన్ సృష్టించిన మరో భక్తి కావ్యం ఈ చిత్రం.

ఈ చిత్రం తెలుగీకరణ కార్యక్రమం జూలై 14 వ తేదీ ఉదయం మద్రాసులో ప్రారంభం కానుంది. ఆగస్టు రెండు వారంలో ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులకోసానికి కనువిందు చేస్తుంది.

కేశవన్ అనే ఏనుగు, సోమన్, జయభారతి, చెన్నారాజై నిర్మల, సుకుమారి, ఆదూరి బాసి ఈ చిత్ర తారాగణం.

మాటలు : సత్యవాది, పాటలు: డి. నారాయణవర్మ, ఎం. జగదీష్‌బాబు, కె. అమరేశ్వరరావు, సంగీతం: దేవరాజ్, కెమెరా : అశోక్‌కుమార్, కూర్పు : కట్టా శ్రీకృష్ణప్రసాద్, ఆఫీస్ ఇన్‌చార్జి : సి. కుప్పస్వామి, ప్రొడక్షన్: ఎం. కె. విజయ్.

అనువాద పర్యవేక్షణ : కె. అమరేశ్వరరావు, నిర్వహణ : పి. వేణుగోపాల్, నిర్మాణ సౌకర్యం : కె. ఉమామహేశ్వరరావు, నిర్మాతలు : పాలడుగు వెంకట్రావు, ఇ. వి. సుబ్బారావు, దర్శకత్వం : భరతన్.

"వేదాగ్ని" రికార్డింగ్ ప్రారంభం

హైదరాబాదుకు చెందిన ప్రసిద్ధి న్యాయవాది పి. బద్రి ప్రేమనాథ్ సమర్పణలో దర్శకులు యు. వి. బాబు సారథ్యంలో తయారవుతున్న సంచలన చిత్రం "వేదాగ్ని." సాయిబాబు మూవీ మేకర్స్ పతాకంతో తయారవుతున్న ఈ చిత్రంలోతొలాలుకు పాటలు రికార్డింగ్ ముద్రాసులోని అరవింద్ థియేటర్‌లో మొన్న 17 వ తేదీ ఉదయం ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగా స్పెషల్ ఐ. జి. శ్రీ వి. పి. టి. నాయర్ పాల్గొనగా ఆరోజు చిత్రంలో ఉన్న మూడు పాటలను విజయరత్నం రాయగా రికార్డు చేశారు.

"పూపల్లె విరిసే, తేనెల్లు కురిసే" అన్న పాటను నూతన గాయకుడు ఎం. చంద్ర (కేరళలో ఇంజనీరింగ్ స్టూడెంట్) పాడారు. "ముత్యాల ఏటిలో పగడాలపడవుంది" అన్న పాటను, "నమ్మితిని నిను కన్నతల్లిని" అన్న పాటను చిత్ర పాడినా రికార్డుచేసారు.

అంతిమ తీర్పు రచయిత దర్శకులు డెన్నిస్‌జోసెఫ్ దర్శకత్వంలో ముమ్మూట్టి హీరోగా ఇళయరాజా సంగీతంతో మలయాళంలో తయారైన "అద్వైతం" ఆధారంగా తయారైన ఈచిత్రం ఆగస్టు రెండవ వారంలో విడుదలవుతుంది.

సంగీతం : ఇళయరాజా, కెమెరా : ఆనందకుట్టన్, రచన : విజయరత్నం, ప్రొడక్షన్ : నాగసారథి, నిర్మాత : యు. రాజ్యలక్ష్మిబాబు, సారథ్యం : యు. వి. బాబు, సమర్పణ :పి. బద్రిప్రేమనాథ్, ఎం.ఎల్.ఎల్.బి., దర్శకత్వం: డెన్నిస్ జోసెఫ్.

-కె. ఉమామహేశ్వరరావు

సినిమా సినిమా సినిమా

జంపాల గ్రామంలో తుఫానుబాధితుల కష్టనష్టాలను విచారిస్తున్న ఎ.ఐ.సి.సి.అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ. మంత్రి శ్రీ హనుమంతరావు కూడా చిత్రంలో వున్నారు.

డి.డి.సి.కార్మికులవేతనాలపై ఒప్పందం: ఛైర్మన్ సంతృప్తి

లాలాపేట, జూలై 18: సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు సుఖసంతోషాలతో క్షేమంగా ఉంటే వారు బాగా పనిచేయగలుగుతారనీ, తద్వారా సంస్థ పురోభివృద్ధి సాధించగలుగుతుందనీ, కార్మికుల శ్రేయస్సే యాజమాన్యానికి శ్రేయస్సుగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ ఛైర్మన్ శ్రీ కొండవల్లి చంద్రమౌళిరెడ్డి అన్నారు.

పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థలో కార్మిక వేతనాల ఒప్పందం జరిగిన అనంతరం ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు.

రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ ఎస్.వెంకటరెడ్డి నేతృత్వంలో పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ తరుపున సంస్థ అధ్యక్షులు శ్రీ కె.చంద్రమౌళిరెడ్డి, ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్.వి.ప్రసాద్‌లు, కార్మికుల తరుపున ప్రముఖ ఐ.ఎన్.టి.యు.సి నాయకులు, రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ పి.జనార్దనరెడ్డి, లేబర్ డిపార్ట్‌మెంట్ జాయింట్ కమీషనర్ శ్రీ మధుసూదనరెడ్డి ఈ చర్చలలో పాల్గొన్నట్లు తెలిపారు.

గత కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్న కార్మిక సమస్యలు, వేతనాల సవరణ, సౌకర్యాల పెంపుదల మొదలైన ప్రధానాంశాలు చర్చలలో చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

కార్మిక ఒప్పందంలో ప్రధానంగా, సంస్థలో పనిచేసి మరణించిన ఉద్యోగులు కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వటం, వేతనాలలో ఉన్న వ్యత్యాసాన్ని తొలగించటం, వైద్య సౌకర్యాలను కల్పించడం, రవాణా సౌకర్యాలను కల్పించటం, రాత్రిపేళల్లో డ్యూటీలు చేసినందుకు వేతనాలు చెల్లించటంవంటి విషయాలలో కార్మికులకు, యాజమాన్యానికి ఒప్పందం కుదిరినట్లు అధికారులు తెలిపారు.

ఒప్పందం జరిగిన అనంతరం సంస్థ అధ్యక్షులు శ్రీ చంద్రమౌళిరెడ్డిని సంప్రదించటం జరిగింది.

రాష్ట్ర మంత్రి శ్రీ ఎస్.వెంకటరెడ్డి సమక్షంలో కార్మిక ఒప్పందం జరగటం తనకు ఆనందదాయకంగా వుందన్నారు. సంస్థ అభివృద్ధిపట్ల ఆసక్తితో కృషి చేస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్.వి.ప్రసాద్ సేవలపట్ల తనకు సంతృప్తి కలిగిందన్నారు.

సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయబద్ధంగా చెల్లించవలసిన వేతనాలను, అందించవలసిన సౌకర్యాలను వారికి అందించటమే న్యాయమని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్మికుల కోర్కెలను, వారివేత నాలుగు సార్లు అడిగించుకోవటం, సమ్మెలు చేయటానికి, నినాదాలకు వారు దిగటానికి ముందే వాటికి అవకాశం ఇవ్వకుండా యాజమాన్యం చొరవ తీసుకుని వారి కోర్కెలు తీర్చటం సంస్థకు మంచిదని శ్రీ చంద్రమౌళిరెడ్డి అన్నారు.

కార్మిక నాయకులు ఇటీవల చేసిన విమర్శలను ఆయన దృష్టికి తేగా, అనవసరమైన విషయాలపైన తన కాలాన్ని వృధా పర్చటం, ప్రతివిమర్శలకు దిగటం తనకు ఇష్టంకాదన్నారు. అనవసరమైన అసందర్భమైన విమర్శలను తాను పట్టించుకోబోనన్నారు.

తన దృష్టినంతా సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల శ్రేయస్సుకూ సంబంధించిన అంశాలపైన కేంద్రీకరించి, తన పదవికి న్యాయం చేకూర్చుటమే తన ప్రధాన ధ్యేయమని శ్రీ చంద్రమౌళిరెడ్డి స్పష్టం చేశారు. (కం)

హల్దివాగు భూములు రైతులకివ్వాలి

హల్దివాగు ఆయకట్టు భూముల పంపిణీపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయించి రైతులకు పట్టాలు ఇప్పించేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తున్నామని శ్రీ ఎ.విఠల్ రెడ్డి తెలిపారు. ఈ భూములు రైతుల స్వాధీనంలోనే ఉన్నప్పటికి పట్టాలు ఇవ్వకపోవడంవల్ల వారికి రుణాలు లభించడంలేదని ఆయన చెప్పారు. 2900 ఎకరాల సాగుకు నీటి కల్పించే హల్దివాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ఏడాది గడిచిందని, అయితే కాల్వల నిర్మాణం జరగకపోవడంవల్ల రైతులు నీటిని ఉపయోగించుకోలేక పోతున్నారని ఆయన అన్నారు. ఈ కాల్వల నిర్మాణానికి 60 లక్షల రూపాయల అవసరంతాగా నిధుల కొరత అని ప్రభుత్వం సక్రమంగా కేటాయించడంలేదని చెప్పారు. ఈ విషయమై పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశామని ఆయన అన్నారు.

నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి కూడా అధ్వాన్నంగా ఉందని తారు రోడ్ల సంగతి



అలా ఉంచితే, కంకర్‌రోడ్లు కూడా సరిగా లేవని చెప్పారు. ఇందువల్ల నియోజకవర్గంలోని సుమారు 80 గ్రామాలకు బస్ సౌకర్యం లేకుండాపోయిందని పేర్కొన్నారు. ఇసుక బారులు, క్వార్టర్లపై ప్రజలు ప్రజాగాయకులు ఖర్చుల తీరను ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

పోతవరశెట్టిపల్లి నుంచి ఎల్లుర్తి మండల కేంద్రానికి తారురోడ్డు వేయాలని తాను ప్రతిపాదించినట్లు చెప్పారు. మండలానికో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉన్నప్పటికి మందులు వుంటే డాక్టర్లులేరని, డాక్టర్లు ఉంటే మందులు లేవని తెలిపారు. కుటుంబ నియంత్రణ కేంద్రాలలో ఎ.ఎన్.ఎం.లు, మిడ్‌వైఫ్‌లు లేరని చెప్పారు. రామాయంపేటలో ఫైర్ స్టేషన్ నెలకొల్పాలని, అగ్నిప్రమాదాలు జరిగితే అటు సిద్దిపేట నుంచిగాని ఇటు మెదక్ నుంచిగాని అగ్నిమాపక వాహనాలు సకాలంలో చేరుకోవడం లేదని తెలిపారు.

రాజీవ్ ప్రకటనకు రాంగోపాల్ హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18: రాష్ట్రంలో శ్రీ చెన్నారెడ్డి నాయకత్వాన్ని మార్చే ప్రసక్తేలేదని ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ చేసిన ప్రకటన పట్ల మాజీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ రాంగోపాల్‌రెడ్డి హర్షాన్ని వ్యక్తం చేశారు.

నాయకత్వాన్ని మార్చాలంటూ అసమ్మతి, అసంతృప్తిని వ్యక్తంచేసే వారి పట్ల చర్యలు తీసికోవాలని శ్రీ రెడ్డి వార్టీ అధిష్ఠానవర్గాన్ని కోరారు.

నాగోర్‌లో దహనకాండ

నాగపట్టణం, జూలై 18: ఇక్కడికి సమీపంలోని నాగోర్‌లో మెయిన్ బజారులోని దుకాణాలను గుంపులుతగులబెట్టాయి.

గత రాత్రి పొద్దుపోయాక రెండుమతాల వారి మధ్య జరిగిన దహనకాండే ఈ దహన కాండకు కారణమని తెలుస్తోంది. దుర్గామండపం దహనకాండలో దెబ్బతిని పోయింది.

కుతుబుల్లాపూర్ రోడ్డు వెడల్పుపనికి ప్రారంభం

కుతుబుల్లాపూర్, జూలై 18: రాష్ట్రంలో ఏడేళ్ళ తె.దే.పాలన గతించి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి శ్రద్ధ తీసుకుని బాలానగర్-సర్వాపూర్ రోడ్డుకు ప్రాధాన్యం కల్పిస్తూ, రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారనీ, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి ఉమాదేవి చెప్పారు.

బాలానగర్ నుండి సర్వాపూర్‌కు వెళ్ళే రోడ్డులోకుతుబుల్లాపూర్ వరగలనుమారు 4 కి.మీ రోడ్డును మొదటిదశగా వెడల్పు చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆమె పైవిధంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పార్లమెంటు సభ్యులు శ్రీ నంది ఎల్లయ్య కూడా పాల్గొన్నారు.

రాష్ట్రంలోనున్న జాతీయ రహదారులన్నిటిలోనూ బాలానగర్-సర్వాపూర్ రోడ్డు నిర్మాణం చాలా పెద్దదౌతుందని శ్రీమతి ఉమాదేవి అన్నారు.

ముఖ్యమంత్రి అధికారంలోకి రానాటి ఈ రోడ్డువల్ల శ్రద్ధ తీసుకుని నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నందుకు పార్లమెంటు సభ్యులు శ్రీ నంది ఎల్లయ్య ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు వెడల్పువల్ల అత్యంత రద్దీకలిగిన ఈ రహదారిలో జరిగే ప్రమాదాలు తగ్గిపోగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన కుతుబుల్లాపూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీ కె.ఎం.పాండు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోడ్డుకు ఆదనంగా 15 అడుగుల వెడల్పు చేయటం జరుగుతుందని చెప్పారు. రోడ్ మధ్యభాగంలో 'డివైడర్స్'తోపాటు గ్రిల్స్‌ను ఏర్పాటు చేసి, వాటిలో చెట్లు, పూలమొక్కలు నాటటం జరుగుతుందని శ్రీ పాండు తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి రు.55 లక్షల ఖర్చుతోపాటు ఆర్నెల్లు కాలం పడుతుందని ప్రజాపనులశాఖ ఇంజనీరు తెలిపారు. బాలానగర్ నుండి 20 కి.మీ. దూరం రోడ్డు వేయటానికి రు.27 లక్షల 30 వేలు, అక్కడినుండి కుతుబుల్లాపూర్ చౌరాస్తావరకుగల 2 కి.మీ దూరాన్ని రు.27 లక్షల 50 వేల ఖర్చుతోను పనులు చేపడుతున్నట్లుగా ఆయన చెప్పారు. అక్కడినుండి మారారం గ్రామం వరకు [illegible] బాగు చేయటం కోస్యం చేసుకునే [illegible] ముఖ్యమంత్రే అధ్యక్షత [illegible] నిబంధనలు [illegible] మానవీ రాష్ట్ర [illegible] కార్యదర్శి శ్రీ శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీమతి శకుంతల తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రముఖులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనారు. (కం)

రత్నగిరిపై సత్యదేవుని శతజయంత్యుత్సవాలు

అన్నవరం, జూలై 18:: అన్నవరంలో వేంచేసిఉన్న శ్రీ సత్యనారాయణస్వామివారి శతజయంతి ఉత్సవాలు నేడు మనంగా ప్రారంభమయ్యాయి

తూర్పు గోదావరి జిల్లాలో తాతీయ రహదారిపై ఉన్న అన్నవరం పూర్వం ఒక జమీందారీ కుగ్రామంగా

ధర్మకర్త రాజా రామారావు

వుండేది. ఇనుగంటి వంశీయులు ఈ ప్రాంతం జమీందారులు.

ప్రస్తుతం దేవాలయం ఉన్న రత్నగిరికొండ జమీందారుకు వేటస్థలంగా ఉండేదని, ఆ కొండపైన ఉన్న అంకురు చెట్టు క్రింద లభ్యమైన విగ్రహాలను ఖరదామ సంవత్సర శ్రావణ శుద్ధ విదియ శనివారం మఖ నక్షత్రంలో ఒక పందిరి క్రింద ప్రతిష్ఠించారని స్థానికులు



ధర్మకర్త రాజా ప్రకాశరాయణింగారు.

చెబుతున్నారు. ఆ తరువాత జమీందారు రాజా ఇనుగంటి రామారాయణిం బహద్దూర్ వారు నిత్య ఆరాధనకు రోజుకు ఒక రూపాయి మంజూరు చేసారు. అమ్మవారిని కూడా ప్రతిష్ఠించారని తెలుస్తోంది.

పిఠాపురం మహారాజావారు కాశీ నుండి తెచ్చిన నారాయణయంత్రం ఇక్కడే ప్రతిష్ఠించారని పలువురు చెబుతున్నారు. జమీందారుల పరిపాలనలో ఆర్థిక ఇబ్బందులవల్ల దేవాలయం నిర్వహణ సక్రమంగా సాగకపోవడంతో 1947లో మద్రాసు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ దేవాలయ బాధ్యతను స్వీకరించి జమీందారులను ధర్మకర్తలుగా నియమించింది. ప్రస్తుతం ఇ.వి. రాంకుమార్ బహద్దూర్ వారు వంశ పారంపర్య ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు.

ప్రస్తుతం ఈ సత్యదేవుని ఆలయం రంగరంగ వైభోగంగా పూజలు అందుకొంటోంది. ఎక్కడెక్కడినుంచో ప్రజలు వస్తున్నారు. ధర్మకర్త శ్రీ రాంకుమార్, కార్యనిర్వహణాధికారి శ్రీ కృష్ణమూర్తి భక్తుల సౌకర్యాల కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు.

ప్రస్తుతం ఈ దేవాలయంలో 18 నుండి 24 వరకు శతజయంతి ఉత్సవాలు జరుగనున్నాయి. భారత ఉపరాష్ట్రపతి శ్రీ శంకర్‌దయాల్ శర్మ ఇక్కడికి రానున్నారు. 18న ధార్మికోపన్యాసాలు 'సత్యదేవుని మహాత్మ్యం' నాటకం, 19న శ్రీ మల్లంపల్లి శరభయ్య గారిచే ఉపన్యాసం, 20 శ్రీ భాష్యం అప్పలాచార్యుల వారిచే ధార్మికోపన్యాసం, నటరాజ్ కీర్తన కళాశాల వారిచే నృత్య ప్రదర్శన, 21న మానాప్రగడ శేషశాయిగారిచే ఉపన్యాసం 'చిత్ర నళీయం' నాటకం

22న లక్ష్మణయతీంద్రులచే ఉపన్యాసం 'శ్రీరామ వనవాసం' నాటకం 23న విశ్వయోగి విశ్వంజీచే ఉపన్యాసం, అనంతరం వేదశాస్త్రులచే, రాత్రికి కళ్యాణ శ్రీనివాస్ నృత్యనాటిక తదితర కార్యక్రమాలు ఉంటాయని కార్యనిర్వహణాధికారి తెలియజేసారు.

రాజా ఇనుగంటి రామరాయణిం బహద్దూర్ వారు.

24 ఆఖరిరోజున స్వామివారి సంప్రోక్షణ కార్యక్రమం, పూర్ణాహుతి, అవబృథస్నానం, మహాసంప్రోక్షణ, రథప్రదక్షిణ, ఊరేగింపు, ఉప రాష్ట్రపతి శ్రీ శంకర్ దయాల్ శర్మ గారిచే శతజయంతి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ జరుగుతుందని ధర్మకర్తలు తెలిపారు.

ధర్మకర్త రాజా గోపాలరావు

బ్రాహ్మణవాడిలో ఉత్సవాలు ప్రశాంతం

హైదరాబాదు, జూలై 18: నగరంలోని యాకుత్‌పురా, బ్రాహ్మణవీధిలో నేడు పోచమ్మ మాతేశ్వరి 80వ ఉత్సవం ప్రశాంతంగా జరిగిందనీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు పూర్తిగా సహకరించారనీ మహాంకాళి ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. నాగేశ్వరరావు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యుడు శ్రీ సుధీర్‌కుమార్, పోలీసు అధికారి శ్రీ లోకేంద్రశర్మ, భారతీయజనతాయువమోర్చా నగరాధ్యక్షుడు శ్రీ నందకిషోర్ జోగాడ్ ముఖ్యఅతిథులుగా వచ్చారు.

గురుమూర్తి నగరు నివాసుల ఇక్కట్లు

హైదరాబాదు, జూలై 18 కుతుబుల్లాపూరు పురపాలక సంఘ పరిధిలో వున్న గురుమూర్తి నగరు నివాసులు కనీస అవసరాలు కూడా కరువై అగచాట్లకు గురియవుతున్నారు. వారు మున్సిపల్ వైస్‌చైర్మన్‌కు ఒక వినతి పత్రం అందజేశారు. కరెంట్ కార్యాలయంలో గురుమూర్తినగరు పేరేదనీ, బోరింగునల్లలవద్ద నీరు సరిగారాకరద్ది ఏర్పడుతోందనీ, సరయిన రోడ్లు కూడా లేవనీ అందులో వారు తెలిపారు.

వెండి, బంగారు ధరలు

హైదరాబాద్

బంగారు(24క్యారెట్లు) 10గ్రాములు	
కొనుగోలుధర:	3250.00
అమ్మకంధర:	3280.00
శుద్ధమైన వెండి(కి.జి)	
కొనుగోలుధర:	6750.00
అమ్మకంధర:	6800.00
విల్లరధర:	69.00

మద్రాసు

బంగారు(24క్యారెట్లు) 10గ్రాములు	
కొనుగోలుధర:	3380.00
అమ్మకంధర:	319.00
శుద్ధమైన వెండి(కి.జి)	
కొనుగోలుధర:	7000.00
విల్లరధర:	71.00

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, జూలై 18: నేడిక్కడ వ్యవసాయోత్పత్తులు, పప్పుదినుసులు, నూనె విత్తుల క్వింటాల్ లోకుధరలు యిలా వున్నాయి.

బియ్యం:	
మసూరి (కొత్తవి)	రు. 455.00
హంసలు (కొత్తవి)	రు. 320.00
జొన్నలుతెల్లవి	రు. 300.00
పచ్చవి	రు. 220.00
రాగులు	రు. 160.00
గోధుమ:	
షర్బతి	రు. 425.00
బన్సీ	రు. రు.390.00
కందిబేడలు	రు. 1240.00
ఉద్దిపప్పు	రు. 1025.00
పెసరపప్పు	రు. 1010.00
శనగపప్పు	రు. 1042.00
మసూర్ గ్రామ్‌దాల్	రు. 950.00
నూనెవిత్తులు:	
వేరుసెనగవిత్తులు (80కి.జి.లు)	రు. 1020.00
నువ్వులు	రు. 1150.00
ఆముదాలు	రు. 650.00
కరడ్ విత్తులు	రు. 600.00
నూనెలు	
వేరుశనగనూనె	రు. 2840.00
ఆముదం	రు. 1480.00
నువ్వులనూనె	రు. 3500.00
వేరుశనగపిట్టు 70కి.జి.లు	రు. 265.00
ఆముదం పిట్టు	రు. 105.00
ఎండుమిర్చి	
మెదటిరకం(పన్నవి)	రు. 800.00
ఎల్లిపాయలు	రు. 180.00
చింతపండు	రు. 850.00
పసుపు	రు. 700.00
వెల్లుల్లి	రు. 800.00
అల్లం	రు. 800.00
బెల్లం	
అనకాపల్లిరకం	రు. 675.00
ఉప్పు	రు 60.00
పత్తి(కి-డి-30	రు 775.00
కోడిగ్రుడ్లు(డజన్)	రు 7.20
తమలపాకులు:	రు. 25.00
చెన్నూరు(కిష్ట)	రు. 20.00
,, (కనీస)	రు. 20.00
ఓరంపాడు(కిష్ట)	రు. 10.00
కూరగాయలు:	
ఉర్లగడ్డలు:	
సికిందరాబాదు	రు 25.00
నల్గొండ	రు 24.00
మీరాలంపండి	రు 26.00
టమేటోలు:	
మలక్‌పేట	రు 45.00
సికిందరాబాదు	రు 35.00
నల్గొండ	రు 45.00
మీరాలంపండి	రు 40.00
వంకాయలు:	
మలక్‌పేట	రు. 15.00
సికిందరాబాదు	రు. 20.00
నల్గొండ	రు. 19.00
మీరాలంపండి	రు. 20.00
బెండకాయలు:	
మలక్‌పేట	రు 15.00
సికిందరాబాదు	రు 18.00
నల్గొండ	రు 20.00
మీరాలంపండి	రు 20.00

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా సచివాలయంవద్ద జనతాదళ్ నిర్వహించిన ధర్నా. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న 'దళ్' నాయకుడు శ్రీ నాయనినర్సింహారెడ్డి.

26న చెన్నాకు పౌరసన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 18: ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి న్యూయార్క్‌లో జయప్రదంగా శస్త్రచికిత్స చేయించుకొని తిరిగి వస్తున్న సందర్భంగా ఆయనకు ఈ నెల 26వ తేదీన ఉదయం విమానాశ్రయంలో ఘనస్వాగతం ఇవ్వడానికి, సాయంత్రం 4 గంటలకు నిజాంకళాశాల మైదానంలో ఘనసన్మానం చేయడానికి ఒక అభ్యర్థన సంఘం ఏర్పాటు అయింది. పార్లమెంటు సభ్యుడు శ్రీ జి.వెంకటస్వామి సన్మానసంఘం అధ్యక్షుడుగాను, శ్రీ సయ్యద్ ముఖిర్‌షా కన్వీనర్‌గాను వ్యవహరిస్తారు.

శ్రీ వెంకటస్వామి మంగళవారం మధ్యాహ్నం ఇక్కడ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ సన్మానసభను జయప్రదం చేయవలసిందిగా అన్ని వర్గాలవారికి విజ్ఞప్తి చేశారు. సన్మానసభలో ప్రసంగించవలసిందిగా వివిధ రాజకీయపార్టీల నాయకులను కోరనున్నట్లు ఆయన తెలిపారు.

అభ్యర్థనసంఘంలో ప్రస్తుతం 60 మంది సభ్యులు వున్నారనీ, మరికొందరిని కూడా కోఆప్ట్ చేసుకోనున్నట్లు ఆయన చెప్పారు.

డాక్టర్ చెన్నారెడ్డిని చూడాలని రాష్ట్ర ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారనీ, సన్మాన సభ ఏర్పాటు చేస్తే అందరూ ఆయన్ను చూచే అవకాశం ఏర్పడగలదని శ్రీ వెంకటస్వామి అన్నారు. డాక్టర్ చెన్నారెడ్డి జయప్రదంగా శస్త్రచికిత్స చేయించుకోవడంతోపాటు అమెరికా వర్యటన దిగ్విజయం అయినందుకు సన్మానసభ ఏర్పాటు చేస్తున్నామనీ, సభకు రాష్ట్రం నలుమూలల నుండి పెద్దఎత్తున ప్రజలు పాల్గొనగలరని శ్రీ వెంకటస్వామి చెప్పారు.

Printed and Published for Nageswararao Estates Ltd; by Vamaraju Chakrapani; at the Andhra Patrika Press, 1-2-365/5, Gagan mahal, Domalguda, Hyderabad-500029 Editor: C. V. Rajagopalarao (Hyderabad) Phones: Business: 6[illegible]2; Editorial: 6803